
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
ఆదివారం 6 ఆగస్టు 2017





భూమి దక్కేదెవరికి!

- క్రమబద్ధీకరణలో పెద్ద తలకాయల చొరబాటు
- పేదల మాటున వీరికి చోటు ఇవ్వడానికి రెడీ
- నియోజకవర్గాల్లో ముందస్తు మేల్కొలుపులు
- ఇంతకుముందే 10 వేల దరఖాస్తులు
- ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తేనే పేదలకు మేలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకునే పక్షంలో అలాంటి భూములను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం పేద వర్గాలకు కాస్తంత భరోసా ఇచ్చింది. మరో కోణంలో 500 గజాల్లోపు వరకు క్రమబద్ధీకరణకు వీలు ఉండడంతో పెద్ద తలకాయలు కూడా ఉన్నంతలోనే తమ భూముల పరిరక్షణకు సిద్ధమవుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఇంతకుముందే పేదలు ఆక్రమించుకుని గృహాలు నిర్మించుకున్న ప్రాంతాలను గుర్తించి కేవలం ఈ భూమిని మాత్రమే క్రమబద్ధీకరిస్తామని ప్రకటించింది. దీనికి లోబడి జిల్లా అంతటా పది వేల మందికిపైగా తాము ఆక్రమించుకున్న భూమిని క్రమబద్ధీకరించాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం దయదలిస్తే అంతా గట్టెక్కినట్టేనని భావించారు. కాని ఈ ప్రక్రియలో జాప్యం చోటు చేసుకుంది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మాత్రం పేదలతో పాటు 500 గజాలులోపు ఆక్రమణలో ఉన్న భూములకు కొంత చెల్లింపు చేస్తే దీనికి తోడుగా క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి పశ్చిమగోదావరి

▪ మిగతా 15వ పేజీలో..



నేనూ.. మీ అభిమానినే...

అభిమానం ఉంటే ప్రాంతీయ భేదాలు.. పార్టీలు..గుర్తులు కనిపించవు.. గుర్తుకురావు.. ఈ చిత్రమే అందుకు ఉదాహరణ.. ఈ చిత్రంలో సెల్ఫీ తీస్తున్నదెవరో గుర్తుపట్టారా.. ఇంకెవరు కేసీఆర్ కుమార్తె.. తెలంగాణ ఎంపీ కవిత.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భాగంగా ఓటు వేయడానికి శనివారం ఎంపీలంతా పార్లమెంట్ భవన్‌కు తరలివచ్చారు.. దీనికి చిరంజీవి హాజరయ్యారు.. తన అభిమాన నటుడు కనిపించడంతో వెంటనే ఫోన్ తీసి ఇలా సెల్ఫీలో బంధించారు..



స్నేహబంధం.. ఎంత మధురం

కష్టం వస్తే ముందు నిలిచేవాడు.. ఆనందంలో వెనుక ఉండేవాడు.. ఆపద వస్తే ఆదుకునేవాడు.. అన్నింటా మన కోసం ఆలోచించే హితుడు.. వాడే మంచి స్నేహితుడు.. అటువంటి వాడు ఒక్కడున్నా చాలు.. వందమందితో సమానమే.. ఎందుకంటే వాడి స్నేహంలో స్వార్థం ఉండదు.. అటువంటి స్నేహబంధం ఎంతో మధురం.. ఆ స్నేహానికి హ్యాట్సాప్ చెబుదాం.. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

అమ్మాయే.. ఆనందం...

అమ్మాయి బెటరా.. అబ్బాయి బెటరా.. అంటే అమ్మాయిలే బెటర్ అనే వారి సంఖ్య పెరిగింది.. ఎందుకంటే ఆడపిల్ల అంటే ఆడపిల్ల కాదు.. ఈడ పిల్లే అనే భావన పెరిగింది.. అందుకే అమ్మాయిలు చదువులోనూ రాణిస్తున్నారు. ఉద్యోగాల్లోనూ దూసుకుపోతున్నారు. అందుకే చాలా మంది తల్లిదండ్రులు అమ్మాయిలకే ఓటేస్తున్నారు.. నేడు సిస్టర్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

- మధ్య పేజీల్లో..





ప్రమాదంలో నుజ్జయిన వాహనం

చావులోనూ కలిసే..

- రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి
- యాక్టివాను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం
- భీమవరం సమీపంలో ప్రమాదం

▪ 7లో

ఈ..ఇళ్లు మాకొద్దు!

- లబ్ధిదారుల నుంచి ఆదరణ అంతంత మాత్రమే
- డిడిలు చెల్లింపులో ఆచితూచి స్పందన
- అధిక ధరలతో ఆలోచనలో పడ్డ లబ్ధిదారులు
- ధరలు తగ్గుతాయంటూనే గోప్యత పాటిస్తున్న అధికారులు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్‌టీఆర్‌నగర్‌లకు డిడిలు చెల్లించే గడువు దగ్గరపడుతుంది. మరో పదిరోజుల్లోనే ఎంపికైన లబ్ధిదారులు నిర్ణీత రుసుముతో డీడీలు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఈవిషయమ్మై స్పష్టత ఇచ్చారు. ఆగస్టు 15లోగా డీడీలు చెల్లిస్తే ఎన్‌టిఆర్‌నగర్‌లో ఇళ్ళకు అర్హత సాధిస్తారని స్పష్టం చేశారు. అయితే డిడిలు చెల్లించే విషయంలో

▪ మిగతా 15వ పేజీలో..

తాడేపల్లిగూడెంలో నిర్మిస్తున్న ఇళ్లు



లోపల పేజీల్లో

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పథకాల అమలు

విజయమోహన్, జేడీ, పశు సంవర్థక శాఖ



దేశానికి రైతులే వెన్నెముక. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతీ రైతన్న వద్దకు చేరాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష. పాడి పశువుల రైతులు బలోపేతం కావడానికి వ్యవసాయ అనుబంధ శాఖల్లో ఒకటైన పశు సంవర్థక శాఖను ప్రభుత్వం ప్రైమరీ సెక్టార్ మిషన్‌లో చేర్చింది. జిల్లాలో సుమారు ఆరు లక్షల గేదెలు, 1.94 లక్షల ఆవులు, 6.56 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయి. పాడి పశువుల రైతులు బలోపేతానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఆ శాఖ జేడీ విజయ మోహన్ ద్వారా తెలుసుకుందాం...

ఆవులు, గేదెల కోసం పథకాలు అమలు చేస్తున్నారా?

ఆవులు, గేదెల కోసం సునందిని, క్షీర సాగర పథకాలు అమలు చేస్తున్నాం. సునందినిలో నాలుగు నుంచి ఎనిమిది నెలలలోపు పెయ్య దూడలకు రూ.6 వేల 330 విలువ చేసే 240 కేజీల దాణ, 500 రూపాయలు విలువైన మందులు అందిస్తున్నాం. యూనిట్ విలువ లో ప్రభుత్వం 4 వేల 655 రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. రైతు 1675 రూపాయలు కడితే సరిపోతుంది. 36 నెలలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేస్తుంది. అనుకోని విధంగా పెయ్య దూడ చనిపోతే 30 వేల రూపాయలు బీమా కంపెనీ చెల్లిస్తుంది. క్షీరసాగర పథకంలో ఏడు నెలల చూడి పశువుకు ఈనక ముందు మూడు నెలలు, ఈనిన తరువాత మూడు నెలలపాటు 360 కేజీలు సమీకృత దాణా అందిస్తాం. నెలకు 60 కేజీలు ఆరు నెలలపాటు అందిస్తాం. దీని యూనిట్ ఖరీదు రూ.9 వేల 391.. దీనిలో 6 వేల 927 రూపాయలు సబ్సిడీ లబ్ధిదారుని వాటా 2 వేల 464 రూపాయలు చెల్లించాలి. ఏడాది పాటు బీమా ప్రీమియం చెల్లిస్తాం. ఈలోగా పశువు మరణిస్తే 50 వేల రూపాయలు రైతుకు అందిస్తాం. ఈ రెండు పథకాలకు ఒక రైతుకు రెండు యూనిట్లు మాత్రమే మంజూరు చేస్తారు.

రైతులకు ఎలాంటి యంత్రాలు అందిస్తున్నారు ?

రైతులకు గడ్డి కోత యంత్రాలు అందిస్తున్నాం. 2హెచ్‌పీ మోటారు కెపాసిటీ ఉన్న యంత్రం ఖరీదు 29 వేల 211 రూపాయలు. దీనిని 17 వేల 186 రూపాయలకు రైతుకు అందిస్తున్నాం. 3హెచ్‌పి కెపాసిటి గల యంత్రం 42 వేల 131 రూపాయలు. దీనిని 25 వేల 681 రూపాయలకు, 5హెచ్‌పి కెపాసిటి గలది లక్షా 1115 రూపాయలు. దీనిని 33 వేల 615 రూపాయలకు రైతుకు అందిస్తున్నాం. పాలు పితికే యంత్రాలు సింగిల్ బకెట్ మిషన్ యూనిట్ ఖరీదు 53 వేల 25 రూపాయల విలువ గలది 34 వేల 632 రూపాయలకు అందిస్తున్నాం. దీనికన్నా పెద్దది 68 వేల 250 రూపాయలు విలువగలది రూ.42 వేలకు అందిస్తున్నాం.

పచ్చగడ్డి కొరత తీర్చడానికి చేపట్టిన చర్యలేమిటి?

పచ్చగడ్డి కొరత తీర్చడానికి, రైతు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం దీనిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీనిలో పచ్చగడిని పెంచడానికి రైతుకు ఎకరానికి 25 వేల రూపాయలు ఉచితంగా లీజు ఇస్తోంది. పెంచిన తరువాత ఆ గడ్డిని తాను ఉపయోగించుకుని మిగిలినది ఆ గ్రామ రైతులకు అమ్మాలి. ఎకరాకు 80 టన్నులు గడ్డి వస్తుంది. కేజీ ఒక రూపాయి చొప్పున అమ్ముకుంటే రైతుకు 80 వేల రూపాయల ఆదాయం వస్తుంది. ఈ పథకాన్ని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో ఐదు వేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1430 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేశాం.

గొర్రెలు, మేకలు, కోళ్లకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు ?

గొర్రెలు, మేకలకు సంవత్సరానికి రెండుసార్లు 12 లక్షల రూపాయలు విలువ చేసే డీవార్మింగ్ మందులు వేస్తున్నాం. సబ్సిడీ 3 వేల 50 రూపాయలు, లబ్ధిదారుడు 810 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. పిల్లలను పెంచడానికి 1500 రూపాయలు విలువైన ప్లాస్టిక్ ట్రేలు, వాటర్ బాటిల్స్ ఉచితంగా ఇస్తాం.

ఎస్సీలకు ప్రత్యేకంగా ఏమైనా పథకాలు అమలు చేస్తున్నారా ?

ఎస్సీలకు 60 వేలు విలువ చేసే చూడి పశువులను అందిస్తున్నాం. మూడు నుంచి ఐదు నెలలు చూలు కట్టిన ముర్రా జాతి పడ్డలను హర్యానా నుండి కొనుగోలు చేస్తున్నాం. యూనిట్ ఖరీదు 60 వేలు, సబ్సిడీ 45 వేలు, రైతు 15 వేలు చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పటివరకు జిల్లాలో 378 చూడి పశువులను రైతులకు అందించాం.

- ఏలూరు టూటౌన్

ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోనే దర్శనమిస్తోంది.. స్మార్ట్ ఫోన్ లేకపోతే రోజేగడవదు అన్నట్టు తయారయ్యారు యువత.. అంతగా స్మార్ట్‌ఫోన్ క్రేజ్‌ను సంపాదించింది.. మార్కెట్‌లో మంచి డిమాండును సొంతం చేసుకుంది.. ఈ సమయంలో జీఎస్టీని ప్రకటించడంతో వ్యాపారులు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు.. స్మార్ట్ ఫోన్లపై పన్ను పోటుతో ధరలు పెరిగితే అమ్మకాలు తగ్గే అవకాశం ఉందని అంచనాలు వేశారు.. స్మార్ట్ ఫోన్ల కొనుగోళ్లపై జీఎస్టీ ప్రభావం చూపకపోవడంతో వ్యాపారులు కొంత ఊపిరి పీల్చుకున్నారు.. జియో రాకతో స్మార్ట్ ఫోన్ల వినియోగం సైతం తారాస్థాయికి చేరింది..



మార్కెట్ ప్రత్యేకం



అంతా.. స్మార్టే..

సెల్ ఫోన్.. ఒకప్పుడు విలాస వస్తువు.. ఇప్పుడది నిత్యావసరం గా మారింది. సెల్ ఫోన్ల అమ్మకాల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో దూసుకుపోతోంది.ఆ తరువాత స్థానంలో బంగ్లాదేశ్ ఉంది. ఈ ఏడాది మన దేశంలో 234 మిలియన్ల స్మార్ట్ ఫోన్లు అమ్ముడయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా. ఈ స్మార్ట్ ఫోన్ల అమ్మకాలపై జీఎస్టీ ప్రభావం పెద్దగా ఏమీ లేదనే చెప్పాలి. మోటో, సామ్ సంగ్, నోకియా, మైక్రోమాక్స్ వంటి బ్రాండెడ్ కంపెనీఫోన్లపై జీఎస్టీ అంతగా ప్రభావం చూపలేకపోయింది. జీఎస్టీ సెల్ ఫోన్ల రంగాన్ని కుదిపేస్తుందని వ్యాపారులు ఆందోళన చెందారు. కానీ అంతగా ప్రభావం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సెల్ ఫోన్ వచ్చిన తొలినాళ్లలో అసాధ్యంగా ఉన్న సమాచార (కమ్యూనికేషన్) అంశాలు ప్రస్తుత ఫోన్ల ద్వారా సుసాధ్యమయ్యాయి.

- నరసాపురం అర్బన్

స్మార్ట్ ఫోన్లపై అంతగా ప్రభావం చూపని జీఎస్టీ
భారీ స్థాయిలో అమ్మకాలు
అదే స్థాయిలో పెరిగిన నెట్ వినియోగం..

విడిభాగాలపై జీఎస్టీ ప్రభావం..

జీఎస్టీ వచ్చాక ఐఫోన్ ధరలు మాత్రమే పెరిగాయి. గతంలో రూ.26 వేలు ఉండే యాపిల్ -6 ఫోన్ ప్రస్తుతం రూ.28వేలు, గతంలో రూ.36 వేలు ఉండే యాపిల్-6(ఎస్)ఫోన్ రూ. 40 వేలకు చేరింది. అంతర్జాతీయంగా విధించే పన్నుల నేపథ్యంలో యాపిల్ ధరలు పెరిగాయని వ్యాపారులు భావిస్తున్నారు. సెల్ ఫోన్ల విడిభాగాలపై గతంలో 6 శాతం ఉండే పన్ను జీఎస్టీతో 12 శాతానికి పెరిగింది. దీంతో సెల్ రిపేర్ల రంగం సంక్షోభంలో పడింది. చిన్నచిన్న దుకాణాలు పెట్టుకుని రిపేర్లు చేసుకునే వారికి ఆదాయం తగ్గింది. చాలా చోట్ల పెద్దపెద్ద సెల్ షాపింగ్ మాల్స్ రాకతో చిన్న దుకాణాలు మూతపడ్డాయి. ఇంత వరకూ నిరుద్యోగ యువతకు మంచి ఉపాధి అవకాశంగా ఉన్న సెల్ ఫోన్ల రిపేర్ ఇప్పుడు జీఎస్టీ రాకకతో దెబ్బతింది. దీంతో గ్రామాలు, చిన్నచిన్న పట్టణాల్లో సెల్ బడ్డీలు, రీచార్జి సెంటర్లు మాయమవుతున్నాయి.



జియో రాకతో అతలాకుతలం...

4జీ బోర్డుతో వచ్చిన జియో ఫోన్ రాకతో మొబైల్ కంపెనీలు అతలాకుతలమయ్యాయి. అతి తక్కువ ధరకే 4జి టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత జియోకే దక్కింది. వర్కునే కాకుండా సెల్ ఫోన్ల అమ్మకాలను కూడా జియో ఆక్రమించడంతో ఆయా కంపెనీల్లో ఆందోళన రేకెత్తింది.. ఎక్కువ ఫీచర్లు ఉన్న ఫోన్లు విడుదల చేసి మార్కెట్లో నిలదొక్కుకునేందుకు పాట్లు తప్పడం లేదు.. ఆగస్టు 24 నుంచి రూ.1500 ఫోన్‌ను బుక్ చేసుకుంటే సెప్టెంబర్ నుంచి అందజేస్తామని ఆర్‌జియో ప్రకటించింది. జియో ఇస్తానన్న ఫోన్ల నాణ్యత విషయమై ఇప్పుడు విద్యార్థుల్లో చర్చ నీయాంశమైంది. ఏది ఏమైనా బుక్ చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారు.. ఈ విషయంలో జియో విజయం సాధిస్తే ఇక ప్రపంచ సెల్ ఫోన్ల రంగంలో అగ్రభాగాన్ని జియో ఆక్రమించుకున్నట్టేనని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

కష్టమైనా జీఎస్టీ అమలుతో మేలు

యు.ప్రవీణ్, నైన్‌టునైన్ అధినేత, నరసాపురం



కొంచెం కష్టంగా ఉన్నా జీఎస్టీ అమలుతో దేశ వ్యాపార రంగానికి శాశ్వత మేలు జరుగుతుంది. సెల్ ఫోన్ల వ్యాపారానికి, వినియోగదారుడికీ జీఎస్టీతో నష్టం ఏమీ లేదు. ఒకే పన్ను విధానం వల్ల చాలా మేలు జరుగుతుంది. సెల్ ఫోన్ రంగంలో జియో తీసుకొస్తున్న ప్రయోగాత్మక విధానాల వల్ల వినియోగదారుడు బాగా లాభపడుతున్నాడన్నది వాస్తవం.

అంతా రెండు ఫోన్లు వాడుతున్నారు



గీతమ్స్ రవి

జియో రాకతో సామాన్యులు కూడా సెల్ ఫోన్ వాడగల్గుతున్నారు. గతంలో నెలకు రూ.300 రీచార్జి చేసుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు రూ.130తో సరిపోతోంది. రూ.1500 సెల్ ఫోన్లకు క్యూ కడుతున్నారు. అవి రావడం వల్ల ఇతర ఉత్పత్తులకు ఏమీ నష్టం లేదు. ప్రతి వారూ రెండు ఫోన్లు వాడుతున్నారు. అది కూడా ఒకటి తీసుకుంటారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం మామూలే..

విడిభాగాల ధరలు పెరగడం ఇబ్బందే..

సన్నీ, మొబైల్ టెక్నీషియన్



కేవలం విడిభాగాలపై పన్ను 12 శాతం విధించడం ద్వారా చిన్న చిన్న రిపేర్లు చేసుకునే నాలాంటి వారికి ఇబ్బందిగా ఉంది. కష్టమర్లకు ఎక్కువ చెప్పలేం. గతంలో తీసుకున్న రేటుతోనే సరిపెట్టాలి. అలాంటప్పుడు మేం నష్టపోతాం. కాబట్టి విడిభాగాల ధరలు తగ్గించాలి. సెల్ ఫోన్ల రంగంలో స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వాలి.

మాంసం ప్రియులకు పండగే..

శ్రావణమాసంతో దిగిన ధరలు
వ్యాపారుల్లో ఆందోళన
వినియోగదారుల్లో ఆనందం..

తాడేపల్లిగూడెం రూరల్ : మాంసం ధరలు దిగిరావడంతో మాంసం ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. నిన్నటి వరకు ఆకాశాన్నంటిన ధరలు శ్రావణ మాసం పుణ్యమా అని కిందకు దిగొచ్చాయి. మాంసాహారంలో ఎక్కువగా డిమాండ్ ఉన్న చికెన్, ప్రాన్స్, చేపల ధరలు రికార్డు స్థాయిలో కిందకు దిగొచ్చాయి. కానీ ఈ పరిస్థితి ఆక్వా, బ్రాయిలర్ రైతులకు గడ్డుకాలంగా మారింది. కనీసం వారు పెట్టే పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులంతా గగ్గోలు పెడుతున్నారు.

మరింత దిగొస్తున్న చికెన్ ధర..


చికెన్ ధరలు రోజు రోజుకు దిగజారుతున్నాయి. గత వారం బ్రాయిలర్ చికెన్ రూ.120 పలకగా ప్రస్తుతం రూ.100కు పడిపోయింది. ఫారం అయితే రూ.70లోపే విక్రయిస్తున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను నష్టాలకు విక్రయించాల్సి వస్తోందని బ్రాయిలర్ రైతులు వాపోతున్నారు.

డీలా పడిన రొయ్య, చేప..

అన్నింటికంటే మాంస ప్రియులు ఎక్కువగా ఇష్టపడే రొయ్య అందుబాటులోకి వచ్చింది. కిలో రొయ్యలు సైజును బట్టి రూ.100 నుంచి 150 లోపు పలుకుతున్నాయి. రైతు అయినకాడికి అమ్ముకునే పరిస్థితి నెలకొంది. ఇదంతా శ్రావణమాసం ఎఫెక్టు అని వ్యాపారులు సరిపెట్టుకోక తప్పడం లేదు. లక్షలు పోసి సాగుచేసే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. నాన్‌వెజ్‌లో అందరూ ఆమోదయోగ్యంగా భావించే చేపల పరిస్థితి కూడా ఇదే దారిన నడుస్తోంది. కిలో చేపలు రూ.80లోపు పడిపోయాయి. ఎప్పుడూ రూ.150కి దిగినాపి శీలావతి కూడా ప్రస్తుతం రూ.105 పలుకుతుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మాంసం ప్రియులు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోళ్ల మేత ధరలు పెరిగాయి..

వట్టూరి రాంబాబు, రైతు, ఆరుగొలను



కోళ్ల మేత ధరలు పెరిగాయి. ఈ ధరల్లో బ్రాయిలర్ లైవ్‌గా రూ.60కి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇలా అమ్మితే కోడి ఫారం దగ్గరే రూ.15 నుంచి 20 వరకూ నష్ట పోవాల్సి వస్తుంది.

అయినకాడికి అమ్మేస్తున్నాం..

ఎన్.అప్పాయమ్మ, చేపల వ్యాపారి



ధరలు పడిపోవడంతో అయినకాడికి అమ్మేస్తున్నాం.. సరుకు మార్కెట్‌కు రావడంలేదు. వ్యాపారాలు మొత్తం పడిపోయాయి.



ఢిల్లీలో వెంకయ్యనాయుడిని కలిసిన జిల్లా ఎంపీలు

వెంకయ్యతో ఎంపీలు భేటీ

ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి

భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డీఏ తరపున బరిలో ఉన్న వెంకయ్యనాయుడితో శనివారం ఉదయం జిల్లాకు చెందిన ఎంపీలు భేటీ అయ్యారు. ఆయన విజయాన్ని ఆకాంక్షించారు. భారత ఉప రాష్ట్రపతి కాబోతున్న వెంకయ్యను అభినందనలతో ముంచెత్తారు. వెంకయ్యను కలిసినవారిలో ఎంపీలు మాగంటి బాబు, సీతారామలక్ష్మి, మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

మా కుమార్తె పెళ్లికి రండి సార్..

ఈ నెల 12న తన కుమార్తె వివాహం సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి శనివారం ఢిల్లీలో వెంకయ్యనాయుడిని కలిశారు. వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. మీ దీవెనలు మా అమ్మాయికి కూడా ఇవ్వండని బుజ్జి కోరారు. వీలుంటే తప్పనిసరిహా హాజరవుతానని వెంకయ్య చెప్పారు.



జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పనుల ప్రగతిపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ భాస్కర్, పాల్గొన్న అధికారులు

రహదారి పనులు ఎప్పటికి చేస్తారు : కలెక్టర్

ఏలూరు టూటౌన్: జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు ఎప్పటికి పూర్తి చేస్తారని సంబంధిత అధికారులను కలెక్టర్ భాస్కర్ ప్రశ్నించారు. కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే, జాతీయరహదారుల అభివృద్ధి పనులపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్‌హెచ్-216 గుండుగొలను నుంచి కొవ్వూరు రోడ్డు పనులు ఏడాది కాలంగా సక్రమంగా జరగకపోవడంపై ప్రశ్నించారు. ప్రతీ వారం సమీక్ష నిర్వహిస్తున్న పనులు ముందుకు సాగలేదని, కాంట్రాక్టర్ ఏడాదిగా పనిచేయకుండా గాలికి తిరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. పనిచేయించలేదు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోలేదు.. ఇలాగైతే పనులు ఎప్పటికీ పూర్తికావని కలెక్టర్ చెప్పారు. తక్షణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నిర్మలను ఆదేశించారు. ఏజేసీ ఎంహెచ్.షరీఫ్, డీఆర్వో కట్టా హైమావతి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ భానుప్రసాద్, ఐటీడీఏ పీవో షణ్మోహన్, నరసాపురం సబ్‌కలెక్టర్ దినేష్‌కుమార్ గాంధీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చీటీ లేకుండా మందులు ఇవ్వొద్దు

డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఫార్మాసిస్టులేకుండా నిర్వహించే మెడికల్ షాపు లైసెన్సు రద్దు చేస్తామని కలెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ భాస్కర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 2,133 మెడికల్ షాపులు ఉన్నాయన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెడికల్ షాపులపై తనిఖీలు సరిగ్గా నిర్వహించక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటా సర్వే నిర్వహించి రోగుల వివరాలు సేకరించి మందులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా గ్రూపుల నుంచి రుణ మొత్తం వసూలు చేయని జంగారెడ్డిగూడెం, చింతలపూడి కో-ఆర్డినేటర్లను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 26 వేల మంది వయోజనులకు ఈనెల 20న నిర్వహించే జీరో లెవెల్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని డీఈవో గంగాభవానిని ఆదేశించారు. చంద్రన్న బీమా సొమ్ములు ప్రజాప్రతినిధుల ద్వారా వారసులకు అందించాలన్నారు. సమావేశంలో మెప్మా పీడీ ప్రకాశరావు, వయోజన విద్య డీడీ రత్నకుమార్, డీఈవో గంగాభవాని పాల్గొన్నారు.

పర్యాటకం అభివృద్ధి

ఏలూరు రూరల్: పర్యాటకులను ఆకర్షించే విధంగా పాపికొండలను ఎకో టూరిజం ద్వారా రూ.5 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు కలెక్టర్ భాస్కర్ చెప్పారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన జిల్లా పర్యాటక మండలి అభివృద్ధి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పనులకు సింగిల్ టెండర్‌ను వచ్చే వారం నాటికి పిలవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 80 లక్షలకు టెండర్లు పిలిచామని అటవీశాఖాధికారులు చెప్పడంపై కలెక్టర్ స్పందిస్తూ అంచెలంచెలుగా టెండ్లను పిలిచి కాలయాపన చేయవద్దని, ఒకే టెండర్‌ను పిలవాలని సూచించారు. లోకల్ టూరిజం ప్రాజెక్టులో భాగంగా సిద్ధాంతం, కొవ్వూరుటౌన్‌లలో రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేపట్టాలని కలెక్టర్ భాస్కర్ అధికారులకు సూచించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ భీమాశంకర్, ఈఈ శ్రీనివాస్, డీఎఫ్‌వో శ్రీనివాసరావు, వైల్డ్ లైఫ్ డీఎఫ్‌వో సాయిబాబా పాల్గొన్నారు.

రేపు నిరుద్యోగుల చలో కలెక్టరేట్

ఏలూరు అర్బన్: నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఛలో కలెక్టరేట్‌కు డీవైఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఏలూరులో శనివారం జరిగిన సంఘ సమావేశంలో నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బి.శివకుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ.2 వేలు నిరుద్యోగభృతి ఇస్తామని వాగ్దానం చేసిన టీడీపీ హామీ అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన బీజేపీ సైతం ముఖం చాటేసిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, తక్షణమే అర్హతలు కలిగిన నిరుద్యోగులందరికీ నిరుద్యోగభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎ.అరుణ్, నాగరాజు, సిహెచ్ భరత్, సుధీర్ పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు విజయంపై హర్షం

ఏలూరు టూటౌన్: రాష్ట్రానికి చెందిన వెంకయ్యనాయుడు భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించడంపై బీజేపీ రాష్ట్ర సమితి సభ్యులు చలమల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఊహించినదానికంటే భారీ మెజార్టీతో ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడం మంచి పరిణామం అన్నారు. వెంకయ్యనాయుడిపై అన్ని వర్గాలకు ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళడానికి ఉప రాష్ట్రపతికి వెసులుబాటు కలుగుతుందన్నారు.

ఎంసెట్ ఫైనల్ కౌన్సెలింగ్

నేటి నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

ఏలూరు అర్బన్: ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు ఎంసెట్-2017 తుది విడత కౌన్సెలింగ్ శనివారం ప్రారంభమైంది. ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ సెంటర్‌కు కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే హాజరై సర్టిఫికెట్లు పరిశీలింపచేయించుకున్నారు. ఆదివారంతో సర్టిఫికెట్ల పరిశీలన ముగుస్తుంది. ఇదిలావుండగా ఎంబీఏ, ఎంసీఏలలో ప్రవేశాలకు ఐసెట్-2017 తుది కౌన్సెలింగ్ ఆది, సోమవారాల్లో ఇక్కడి హెల్ప్‌లైన్ సెంటర్‌లో జరుగుతుంది. కాగా బి-ఫార్మసి, ఫార్మా-డి, బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంసెట్ కౌన్సెలింగ్ ఈ నెల 8, 9 తేదీల్లో జరుగుతుందని హెల్ప్‌లైన్ సెంటర్ కోఆర్డినేటర్ సిస్టర్ శౌరీలు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ టోమి తెలిపారు.

'ఇన్‌స్పైర్' నమోదుకు గడువు పొడిగింపు

ఏలూరు అర్బన్: ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలల విద్యార్థుల్లో సైన్స్ నూతన ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇన్‌స్పైర్-మనక్ 2017 ప్రోగ్రామ్‌లో పాఠశాలలు నమోదుకు గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు డీఈవో ఆర్ఎస్ గంగాభవాని, జిల్లా సైన్సు ఆఫీసర్ సీహెచ్‌ఆర్ఎం.చౌదరి తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో ఇప్పటి వరకు నమోదు ప్రక్రియ పూర్తిచేయని అన్ని మేనేజ్‌మెంట్‌లలోని పాఠశాలలు వెంటనే ఆన్‌లైన్ విధానం పూర్తిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా సైన్సు ఆఫీసర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీలను పునర్నియమించాలి

ఏలూరు రూరల్: జిల్లాలో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీలను 2017-18 మే 3 నుంచి పునర్నియామకం చేపట్టి బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆర్ట్, వర్క్, హెల్త్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పార్ట్‌టైం కాంట్రాక్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ఎన్ దేవేంద్రరావు శనివారం సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.బ్రహ్మానందరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏలో 13 జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీలను రీఎంగేజ్ చేసుకోమని ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ అన్ని జిల్లాల పీవోలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. మన జిల్లాలో మాత్రమే జూలై 1 నుంచి రీఎంగేజ్ చేస్తూ ఆర్డర్ ఇచ్చారని, దీనివల్ల రెండునెలల వేతనాలు, సర్వీసు నష్టపోతామన్నారు. మే 3 నుంచి రీఎంగేజ్ ఆర్డర్, బకాయి వేతనాలు ఇప్పించాలని వారు కోరారు. ఈ మేరకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు.

ఈపీడీసీఎల్ కాంట్రాక్టు కార్మికులను
క్రమబద్ధీకరించాలి

ఏలూరు రూరల్: రాష్ట్రంలో 22 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణం రెగ్యులర్ చేయాలని ఐదు జిల్లాల కార్యదర్శి కె.మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఈపీడీసీఎల్-327 యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశం జిల్లా కార్యదర్శి వై.భాస్కర్ అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశానికి ఐదు జిల్లాల కంపెనీ కార్యదర్శి మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం విజయవాడలో సంస్థలో గుర్తింపు పొందిన 3 సంఘాలు కలిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జేఏసీగా ఏర్పడడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లా అధ్యక్షుడు భూక్యా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థలో షిఫ్టు కార్మికులు, రీడింగు, కంప్యూటర్ ఆపరేటర్స్, పీక్ లోడ్ కార్మికులను లేబర్ యాక్టు ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వి.రాము మాట్లాడుతూ సబ్ స్టేషన్‌లో ఎల్‌సి సమయంలో ప్రమాదాల నివారణకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఓసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు టి.రామకృష్ణ, బీసీ సంఘ నాయకులు ఎస్.శ్రీనివాస్, దళిత బహుజన నాయకులు సాల్మన్‌రాజు, 327 ఏలూరు డివిజన్ అధ్యక్షుడు వి.దుర్గాప్రసాద్‌దొర, రామకృష్ణ, మునేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఆంధ్రజ్యోతి
ఏలూరు
4
ఆదివారం 6 ఆగస్టు 2017

దత్తనాథ క్షేత్రంలో శనీశ్వరుడికి తైలాభిషేకం

ఏలూరు రూరల్: దొండపాడు దత్తనాథ క్షేత్రంలోని శనీశ్వర ఆలయంలో శనివారం ఉదయం భక్తులు స్వయంగా తైలాభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ప్రతీ ఏడాది శ్రావణ మాసంలో వచ్చే శనిత్రయోదశిని పురస్కరించుకుని స్వయంగా భక్తులు స్వామిని అభిషేకించే అవకాశం కల్పిస్తున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న కార్యసిద్ధి ఆంజనేయునికి మహిళలు హనుమత్‌వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తున్న భక్తులు

ముస్లింల సంక్షేమానికి కృషి

పింఛన్లు పంపిణీ చేసిన మేయర్ నూర్జహాన్



ముస్లింలకు పింఛన్లు అందజేస్తున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు రూరల్: ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ముస్లింలకు కొత్తగా మంజూరైన 108 పింఛన్లను శనివారం మేయర్ పంపిణీ చేశారు. నగరంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు ఇస్తున్న ఘనత తమ పాలక వర్గానికే దక్కుతుందన్నారు. దుల్హన్ పథకంలో పేద ముస్లిం వివాహానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలు ఇస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా మసీదులు, దర్గాలు, మదర్సాల అభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. అంజుమన్ అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి సాదిక్ మాట్లాడుతూ పేద ముస్లింలకు నెలవారీ పింఛన్లు ఇస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందన్నారు. పెదబాబు, విప్ గూడవల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్ర కిషోర్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

34వ డివిజన్‌లో కొత్తగా మంజూరైన పింఛన్లు 21 మంది దివ్యాంగులకు మేయర్ నూర్జహాన్ శనివారం పంపిణీ చేశారు. వితంతువులు పింఛన్‌కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, నెల రోజుల్లో మంజూరు చేస్తామన్నారు. కార్పొరేటర్ ఈడ్పుగంటి స్వరూపరాణి, నరసింహారావు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సత్కారం

ఏలూరు నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న 11 మందికి ఎస్ఎంఆర్ గ్రూపు సంస్థల అధినేత, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు ఘనంగా సత్కరించారు. అంజుమన్ హాలులో శనివారం 11 మంది హజ్ యాత్రికులను సత్కరించారు. హజ్ యాత్రకు వెళ్ళే భక్తులకు అంజుమన్ సంస్థ ఆర్థిక సహాయం అందించడంపై సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షుడు అక్బర్, షౌకత్ ఇస్మాయిల్, ఉన్నత్ షరీఫ్, అమీర్ జానీ ఖురేషి, వహిదుల్లాషరీఫ్, మహబూబ్‌పాషా, కాశిం, అక్బర్ మస్తాన్, షాదిక్ పాల్గొన్నారు.



హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లింలను సత్కరిస్తున్న పెదబాబు

నేరము-శిక్ష



మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే

జి.మధుబాబు, సిఐ, టూటౌన్

"మద్యం మత్తులో వాహనం నడిపి ఒకరి మరణానికి కారణమైతే ఆ వ్యక్తి పై ఐపీసీ 304(2) సెక్షన్ కింద కేసునమోదు చేస్తాం. పదేళ్ళ వరకు జైలు శిక్ష, జరిమానా పడుతుంది. నిర్లక్ష్యంగా, అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ఒకరి మరణానికి కారణమైతే 304(ఎ) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తాం. రెండేళ్ల వరకు జైలుశిక్ష, జరిమానా. ఒక వ్యక్తి తీవ్రగాయాలు కావడానికి కారకులైన వారిపై 338 సెక్షన్ కింద నమోదు చేస్తాం. ఏడాది వరకు జైలు, జరిమానా. వాహనాన్ని నిర్లక్ష్యంగా, ఒక వ్యక్తి స్వల్పగాయాలకు గురైతే వాహనం నడిపిన వ్యక్తి పై 337 సెక్షన్ కేసు నమోదు చేస్తాం. మూడు నెలలు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది."

● ఏలూరు క్రైం

రాహుల్‌గాంధీపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ చర్య దుర్మార్గం



విలేకరులతో మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి థామస్

ఏలూరు రూరల్: గుజరాత్‌లో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్ళిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ కారును బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ నాయకులు అడ్డగించి, రాళ్లు రువ్వి కారు అద్దాలు పగులకొట్టడం దుర్మార్గమైన చర్య అని పీసీసీ ప్రధాన కార్యదర్శి మారుమూడి థామస్ అన్నారు. డీసీసీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశంలో ఎవరికీ రక్షణ లేకుండా పోతుందన్నారు. మోదీ అవినీతికి పాల్పడుతూ డబ్బుతో ఎమ్మెల్యేలను కొంటూ రాష్ట్రాలను కాషాయం చేయాలని ప్రయత్నిస్తున్నారని, నిరంకుశ ధోరణితో రాష్ట్రాల్లో చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుందని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదన్నారు. 2019 నాటికి కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం దిశగా పయనించి కేంద్రం, రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తుందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడితే పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నెరుసు రాంబాబు, సేవాదళ్ చైర్మన్ సందిపాం సుందరం, డీసీవో సుబ్బారావు, యర్రంశెట్టి హేమ, ప్రసాద్ పాల్గొన్నారు.

అధికారులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

ఏలూరు రూరల్: నగరపాలక సంస్థ కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది అభివృద్ధికి అడ్డుపుల్ల వేస్తున్నారని ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ మారం హనుమంతరావు ఆరోపించారు. మూడేళ్ల కాలంలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, మౌలిక వసతులు కల్పించామన్నారు. తర్వాత సుమారు రూ.50 లక్షల పనులకు అంచనాలు రూపొందించామని, అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లో అధ్వాన పరిస్థితులను శనివారం విలేకరులకు వివరించారు. రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు అంగీకారం, అంచనాలు తయారు చేయడం జరిగిందన్నారు. నాలుగు నెలలుగా కమిషనర్, ఇంజనీర్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించాలని కోరారు.

14న కృష్ణాష్టమి వేడుకలు

ఏలూరు రూరల్: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని యాదవ మహాసభ ఆధ్వర్యంలో పేరయ్య కోనేరు రామకోటి ప్రాంగణంలో ఈనెల 14న వేడుకలు నిర్వహించనున్నట్టు సంఘం ప్రధాన కార్యదర్శి నెరుసు రాంబాబు, గౌరవ అధ్యక్షుడు పిలగల ప్రకాశరావు, కార్యదర్శి ఉక్కుసూరి గోపాలకృష్ణ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ 14న కోలాటం, భజనలు, సంకీర్తనలు అనంతరం శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. రాత్రి 7 గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

అనధికార మద్యం విక్రయాలపై సమాచారం ఇవ్వండి



మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న వన్‌టౌన్ ఎస్ఐ

ఏలూరు క్రైం: అనధికారికంగా మద్యం ఎక్కడ విక్రయించినా సమాచారం అందించాలని ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు కోరారు. ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు తన సిబ్బందితో ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలోని బాపిస్టుపేటలో ఆ ప్రాంత వాసులకు శనివారం ఉదయం వీధి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ ఎవరైనా బెల్టు షాపులు ఏర్పాటు చేసినా, అనధికారికంగా మద్యంను విక్రయించినా సహించేది లేదని చెప్పారు. రోడ్లపైనే మద్యం బహిరంగంగా తాగినా కేసు నమోదు చేస్తామని చెప్పారు. మద్యంతాడం వలన ఎన్నో అనర్థాలు ఉన్నాయని, తమ కుటుంబంలో మద్యం తాగే వారిలో మార్పు తీసుకువచ్చే బాధ్యత మహిళలపై ఉందని సూచించారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కల్పిస్తే సహించేదిలేదన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ కె.వెంకన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నీరు లేక చేలు ఎండిపోతున్నాయి

ఏలూరు రూరల్: కృష్ణకాల్వ శివారు ప్రాంతం పోణంగి ఆయకట్టులో వరి నారుమడులు, నాట్లు వేసిన చేలు ఎండిపోతున్నాయని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పోణంగిలో కౌలు రైతుల సంఘం నాయకులు శనివారం పర్యటించి ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. రైతుల నుంచి సాగునీటి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 1400 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరందించి పంటలను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మరడాని వెంకటేశ్వరరావు, కురెళ్ల వెంకటేశ్వరరావు, గొల్ల డేవిడ్, ఎస్.త్రిమూర్తులు, కట్టా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల తీరుపై నిరసన

ఏలూరు రూరల్: గుజరాత్‌లో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్ళిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీపై బీజేపీ కార్యకర్తలు రాహుల్ కారుపై రాళ్లు రువ్వడం దారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ ఏవీఎస్ పద్మరాజు అన్నారు. బీజేపీ నిరంకుశంగా పాలన చేస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందన్నారు. పరామర్శకు వచ్చిన రాహుల్‌పై బీజేపీ కార్యకర్తలు రాళ్ళు రువ్వడం సరికాదన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన తెలిపారు.

దాతల సాయం అభినందనీయం



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్

ఏలూరు రూరల్: దాతలు ముందుకు వచ్చి సాయం అందించడం గొప్ప విషయమని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. వంగాయగూడెం స్పెషల్ మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాల విద్యార్థులకు శనివారం కాపు, తెలగ, బలిజ, ఒంటరి, అఫీషియల్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆర్ఎస్ఆర్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఉమామహేశ్వరరావు, సభ్యులు కనక శంకరరావు, పి.నాగభూషణరావు, కేవీ.రామాంజనేయులు, ఎస్ఎస్.సత్యనారాయణ, ఎస్.అచ్యుతరామయ్య, సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిషోర్, డీఐ పి.సాంబశివరావు, ఆర్.అప్పన్న, పెరుమాళ్ళ నగేష్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల చెరువుల పరిశీలన

ఏలూరు రూరల్: గుడివాకలంకలో యుకె బృందం ఇక్కడ సాగయ్యే చేపలు, రొయ్యలచెరువులను పరిశీలించారు. శనివారం యుకె సభ్యులు గుడివాకలంక గ్రామంలో ఆక్వా సాగుపై పరిశీలన చేపట్టారు. బృందం సభ్యులు పంచాయతీ కార్యాలయానికి చేరుకోగానే గుర్తించిన గ్రామస్తులు చేపలు, రొయ్యల రైతులతో సమావేశం నిర్వహించారు. బృందం నాయకుడు డాక్టర్ స్టీఫెన్‌తోపాటు సభ్యులు రొయ్యలసాగుపై వివరాలు, వ్యాధులు, పెట్టుబడి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎగుమతి అవకాశాలు, సౌకర్యాలపై తమ అనుభవాలను వివరించారు. గంటపాటు జరిగిన సమావేశంలో రైతులు చెప్పిన వివరాలను నోట్ చేసుకుని బృందం సభ్యులు తిరిగి అక్కడి నుంచి భీమవరం పయనమయ్యారు.

బిడ్డకు తల్లి పాలే శ్రేష్ఠం

ఏలూరు రూరల్: తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని కార్పొరేటర్ జిజ్జు నిర్మలకుమారి అన్నారు. ఐసీడీఎస్ ఏలూరు అర్బన్ ప్రాజెక్టు సెక్టార్-1లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. సూపర్‌వైజర్ బి.మంగ, కార్యకర్తలు కె.కరుణమ్మ, సీహెచ్.విజయ, వి.రాణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. సెక్టార్-2లో 35, 36 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్వి.లక్ష్మి, కె.పద్మజ్యోతి, కె.జయలక్ష్మి పాల్గొన్నారు.

వెంకటాపురం పంచాయతీలో..

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వెంకటాపురం పంచాయతీ కార్యాలయంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ దీప్తి ఉష మాట్లాడుతూ పుట్టిన శిశువుకు గంటలోపే ముర్రిపాలు ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్.బేబీసరోజిని, తదితరులు పాల్గొన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
శనివారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	44-00
వంగ	20-00
బెండ	16-00
మిర్చి	34-00
కాకర	24-00
బీర	12-00
క్యాబేజి	16-00
క్యారెట్	28-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	26-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
గోరుచిక్కుడు	20-00
చామదుంపలు	28-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	28-00
బీట్‌రూట్	32-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	60-00
రైస్	30-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	దర్శకుడు
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	గౌతమ్ నంద
అంబికా స్క్రీన్ 2	దండుపాళ్యం-2
అంబికా స్క్రీన్ 3	డిజె దువ్వాడ జగన్నాథం
మినీ సత్యనారాయణ	గౌతమ్ నంద
సత్యనారాయణ	శమంతకమణి
సాయి బాలాజీ	నక్షత్రం
బాలాజీ	గౌతమ్ నంద
క్రాంతి	నక్షత్రం

రక్షా బంధన్..



రక్షాబంధన్ వేడుకలో పాల్గొన్న చిన్నారులు

ఏలూరు అర్బన్: నెల్లూరు రవీంద్రభారతి స్కూలులో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్‌డీన్ సిహెచ్ సౌజన్య, ప్రిన్సిపాల్ ఏవిజిఎస్ శాస్త్రిలు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తనకు రక్షణ కావాలని కోరుకుంటాడని, చెల్లికి అన్న, భార్యకు భర్త, పిల్లలకు పెద్దలు రక్షగా ఉంటారని వివరించారు. బాలబాలికలు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని రక్షణగా ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్‌షిప్ డే



రాజకీయ నాయకుల మాస్కలతో విద్యార్థుల స్నేహితుల దినోత్సవం

ఏలూరు అర్బన్: స్నేహితుల దినోత్సవాన్ని శ్రీశ్రీ విద్యాసంస్థల్లో శనివారం వినూత్నంగా నిర్వహించారు. రాజకీయ ప్రత్యర్థులు నిష్కల్మష స్నేహితులుగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు ధరిస్తే.. విద్యార్థులు నరేంద్రమోదీ-సోనియాగాంధీ, చంద్రబాబు-జగన్, కేసీఆర్-రేవంత్‌రెడ్డి, వెంకయ్యనాయుడు-గోపాలకృష్ణగాంధీ, అమిత్‌షా-రాహుల్‌గాంధీ, బీహార్ సిఎం నితీష్‌కుమార్-లాలూప్రసాద్‌యాదవ్ ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ డే బ్యాండ్లు కట్టుకుని ఆలింగనం చేసుకున్న అనుభూతి కలిగించారు.

మద్యం వాడకం నియంత్రించాలి



సమావేశంలో మద్యం వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

ఏలూరు టూటౌన్: మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకుండా నియంత్రించే దిశగా ఆలోచించాలని మద్యం వ్యతిరేక పోరాట కమిటీ ప్రభుత్వానికి సూచించింది. శనివారం ఐద్వా కార్యాలయంలో మద్య వ్యతిరేక జేఏసీ సర్వసభ్య మణిసింగ్ అధ్యక్షతన సమావేశం శనివారం జరిగింది. ఐద్వా జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఆలోచన లేకుండా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుందని విమర్శించారు. కొత్త పాలసీ పేరుతో మరిన్ని బ్రాందీ షాపులు నివాసాల మధ్య పెట్టడం సిగ్గుచేటన్నారు. మద్యాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు మద్యం షాపులను తగ్గించాలన్నారు. వైసీపీ నాయకురాలు పార్వతి మాట్లాడుతూ మద్యం వలన మహిళలపై అత్యాచారాలు, హింస పెరగడానికి కారణమవుతుందన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జి.శారద, జగదాంబ మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బెల్టు షాపులను తీసివేయాలన్నారు. పి.హరీష దుర్గ మాట్లాడుతూ మద్యాన్ని నియంత్రిచకపోతే మహిళలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పి.దుర్గ, కె.గౌతమి, కె.దుర్గ, కె.శాంతి, వి.గీత, ఎం.లోకేశ్వరి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఏలూరు టూటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు వారి డిపాజిట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 16 నుంచి శ్రీకాకుళం నుండి అనంతపురం జిల్లా వరకు బస్సు చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక స్ఫూర్తిభవన్‌లో శనివారం యర్రా వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలు దేశ వ్యాప్తంగా 30 లక్షల కుటుంబాల నుండి 7,600 కోట్లు అగ్రిగోల్డ్ డిపాజిట్లు సేకరించి అనంతరం బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ నిర్వాహకులు ఎ.వి.రామారావు, ఆయన కుటుంబాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రామారావు కుటుంబ సభ్యులు అగ్రిగోల్డ్ ఆస్తుల వేలంను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. డిపాజిట్ చేసి నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఐదు లక్షల పరిష్కారం ఇస్తామని, బాధితుల డిపాజిట్లు 120 రోజుల్లో చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, వి.ఏసయ్య పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ డిమాండ్ చేసింది. సీఐటీయూ కార్యాలయంలో కె.దుర్గ అధ్యక్షతన సమావేశం జరిగింది. 12 ఏళ్లుగా ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్నామని, ఇంతవరకు కనీస వేతనంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటూ తమకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆసుపత్రికి గర్భిణులను తీసుకువెళ్తే అక్కడ సిబ్బంది చులకనగా చూస్తున్నారన్నారు. తమను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సీఐటీయు నగర ప్రధాన కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కా రం కోరుతూ ఈనెల 19న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామన్నా రు. సమావేశంలో కె.శాంతి, బి.గీత, ఎం.లోకేశ్వరి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు ఫైర్‌స్టేషన్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వాసుపత్రి, కోర్టు సెంటర్, కలెక్టర్ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డీఈ కె.నాగేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మాజీ సైనికులకు ఆధునిక మందులు

ఏలూరు ఫైర్‌స్టేషన్: మాజీ సైనికుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఆధునిక మందులను అందుబాటులో ఉంచుతామని కల్నల్ మనుశెట్టి తెలిపారు. ఆశ్రం ఆసుపత్రిలో మాజీ సైనికుల ఆరోగ్య సేవా కేంద్రం సలహా సంఘ సమావేశం శనివారం జరిగింది. మనుశెట్టి మాట్లాడుతూ మాజీ సైనికుల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ప్రతీ జిల్లాలో ఆరోగ్య సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెండేళ్ల క్రితం ఆశ్రం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సేవా కేంద్రం నాణ్యమైన వైద్యసేవలందిస్తుందన్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డీవీ.సుబ్బారావు మాట్లాడుతూ 24 గంటలు ఆధునిక వైద్య సేవలు అందించాలని, లైఫ్ సేవింగ్ మందులు పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, టీఎస్.రావు, విన్నయ్య, మోహన్‌రావు, మిలటరీ మాధవరం సంక్షేమ సంఘ నాయకులు నాగేశ్వరరావు, డి.వి.రాఘవరావు పాల్గొన్నారు.

గణిత శాస్త్రవేత్త ఎబెల్ జయంతి

ఏలూరు అర్బన్: ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త నీల్స్‌హెన్రిక్ ఎబెల్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ గణిత దినోత్సవాన్ని శనివారం ఏపి గురుకుల విద్యాలయంలో నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ నర్రా రాంబాబు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన ఎబెల్ 21 సంవత్సరాల ప్రాయంలోనే సమూహం సంవృత ధర్మాలు, ఎబిలియన్ సమూహం వంటి విషయాలను ప్రపంచానికి అందించి ప్రపంచ గణిత మేధావులను సైతం ఆశ్చర్యచకితులను చేశారని వివరించారు. ఎబెల్ గణితాశక్తిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కేవలం 27 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ తన ఆవిష్కరణలతో ప్రపంచగతిని మార్చివేసిన ఎబెల్ జన్మదినాన్ని ప్రపంచ గణిత దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఫ్రెంచి అకాడమికి బీజగణిత ప్రమేయ సిద్ధాంతం అనే విషయంలో సుదీర్ఘపత్రాన్ని సమర్పించి ప్రపంచగణిత మేధావుల సరసన ఎబెల్ చేరాడని నివాళులర్పించారు. ఎబెల్ చిత్రపటం వద్ద ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, రామ్‌ప్రసాద్, పివి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాంబాబు

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	31	25
భీమవరం	32	26
తణుకు	33	26
తాడేపల్లిగూడెం	33	26
నరసాపురం	32	27
పాలకొల్లు	32	26
నిడదవోలు	33	26
కొవ్వూరు	33	26
జంగారెడ్డిగూడెం	34	26

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	10
రాణి చిన్నయమ్మారావు సదనం	22
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	2
ధర్మ అప్పరాయ సదనం	102
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	75.00
లైవ్ రిటైల్	89.00
విత్ స్కిన్	125.00
స్కిన్ లెస్	147.00
గుడ్డు ధర ఒక్కింటికి	రూ. 3.16

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,420
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,075
వెండి (కేజీ)	: 39,016

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

సహకార సంఘాల ద్వారా కౌలు రైతులకు రుణాలు

డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు

కొవ్వూరు : సహకార సంఘాలు ద్వారా కౌలు రైతులకు 20 శాతం పంట రుణాలు అందజేయాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం) అన్నారు. లిటరరీ క్లబ్ ఆడిటోరియంలో శనివారం కొవ్వూరు డివిజన్ సహకార రిజిస్ట్రార్ పరిధిలోని 129 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కౌలు రైతులకు పీఏసీఎస్ నుంచి రుణాలు జారీ చేసే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సహకార సం ఘాల కమిషనర్ మరియు కో-ఆపరేటివ్ సొసైటీస్ రిజిస్ట్రార్ ఆదేశాలు మేరకు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులకు శిక్షణను ఇస్తున్నామని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో కౌలు రైతులకు అందడం లేదని, వారికి పంట రుణాలు అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతో సొసైటీ సభ్యుల నమోదులో 20 శాతం కౌలు రైతులను సభ్యులుగా చేర్చి రబీలో 10, దాళ్వాలో 10 శాతం మందికి పంట రుణాలు అందించాలన్నారు. అర్హత గల కౌలు రైతులను తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు సహాయంతో బీఎల్‌సీ గ్రూపులుగా ఏర్పాటు చేసి దీర్ఘకాలిక, మధ్యకాలిక పార్టు టైమ్ రుణాలు అందజేయాలన్నారు. యాంత్రీకరణ పరికరాలను సబ్సిడీపై అందజేస్తున్నామని, జిల్లాలో 1997కు ముందు సహకార సంఘాలు ద్వారా రుణాలు పొంది చెల్లించని బకాయిలు సుమారు 10 కోట్లు వరకు ఉన్నాయన్నారు. వాటిని ఒన్ టైమ్ సెటిల్‌మెంట్లు ద్వారా రికవరీ చేయాలన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి 2 వేల కోట్లు రూపాయలు రుణాలు అందించామని, వాటిలో 1100 కోట్లు స్వల్పకాలిక, 460 కోట్లు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చామన్నారు. ఈ ఖరీఫ్‌కు సంబంధించి 300 కోట్లు లక్ష్యం కాగా ఇంత వరకు 90 కోట్లు రుణాలు అందించామన్నారు. జిల్లా సహకార కేంద్రబ్యాంక్ ఓఎస్టీ వి.ఫణికుమార్ మాట్లాడుతూ సహకార సంఘాల సభ్యులు రుణాలు పొందిన రైతులకు సంబంధించి జనతా బీమాను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కొవ్వూరు డివిజనల్ సహకార అధికారి ఎస్. మురళీకృష్ణ, జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ పోడియం శ్రీనివాసరావు, డి.సుబ్బారావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు, 129 సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఏపీ నిట్ అడ్మిషన్స్ క్లోజ్

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆంధ్రప్రదేశ్)లో అడ్మిషన్స్ ప్రక్రియ ముగిసింది. ఈ ఏడాది ఏపీ నిట్‌లో 438 మంది విద్యార్థులు అడ్మిషన్స్ పొందారు. రెగ్యులర్, స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌లో ఏపీ నిట్‌కు 480 సీట్లు కేటాయించారు. అయితే 42 మంది విద్యార్థులు రిపోర్టు చేయలేదు. శుక్రవారం రిపోర్టింగ్ ప్రక్రియ ముగిసింది. చివరిరోజు ఏడుగురు విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. గడిచిన రెండేళ్లతో పోల్చుకుంటే ఏపీ నిట్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. నిట్ ప్రారంభమైన తొలి ఏడాది 400 మంది విద్యార్థులు చేరారు. గత ఏడాది 398 మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది సంఖ్య కాస్త పెరిగింది. స్పెషల్ రౌండ్ కౌన్సె లింగ్ నిర్వహించడంతో దేశవ్యాప్తంగా నిట్ సంస్థల్లో విద్యార్థులు అధికంగా చేరేందుకు అవకాశం ఏర్పడింది. లేదంటే కౌన్సెలింగ్ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానం వలన తమకు నచ్చిన కోర్సులు, విద్యా సంస్థల్లో చేరేందుకు అవకాశం వస్తుందంటూ తాత్సరం చేసే విద్యార్థులు నిట్‌లో అడ్మిషన్ పొందే అవకాశం కోల్పోతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఈ ఏడాది స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. దేశవ్యాప్తంగా అన్ని నిట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈసారి తక్కువ మంది విద్యార్థులు ఏపీ నిట్‌లో చేరారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రకు చెందిన విద్యార్థులు అధికంగా చేరారు. విద్యార్థినులకు తాత్కాలిక క్యాంపస్‌లో వసతి సౌక ర్యం కల్పిస్తున్నారు. ఈ యేడాది కొత్తగా చేరిన విద్యార్థులకు వాసవీ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలోని బీఈడీ కాలేజీలో వసతి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

రైతులకు ఇష్టం లేకుండా ఒక్క ఎకరం తీసుకోం

భూసేకరణాధికారి ఎస్.షణ్మోహన్

జంగారెడ్డిగూడెం : ముంపు మండలాల నిర్వాసితుల ఇళ్ళ కోసం తాడువాయిలో నిర్వహించే భూసేకరణకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. ముంపు మండలాల గిరిజనేతరులకు ఇళ్ళను నిర్మించేందుకు తాడువాయి రెవెన్యూ పరిధిలో భూములు సేకరిస్తున్న దృష్ట్యా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. శనివారం భూసేకరణాధికారి షాణ్మోహన్ తాడువాయి పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో సమావేశమయ్యారు. రైతులంతా తమ భూములను ఇచ్చేందుకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రిజిస్ట్రేషన్ ధరల పెంపు వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారు. మెరుగైన పరిహారం ఇస్తేనే కానీ భూములను ఇచ్చేది లేదని చెప్పారు. భూసేకరణాధికారి షాణ్మోహన్ మాట్లాడుతూ రైతులకు ఇష్టం లేకుండా ఒక్క ఎకరం భూమి కూడా తీసుకోవడం జరగదని, భూసేకరణలో సుమారు 700 ఎకరాలు అవసరం అన్నారు. ఇప్పటికే చల్లావారిగూడెం, కొయ్యలగూడెం, బైనగూ డెం, ఆరిపాటిదిబ్బలు తదితర గ్రామాల్లో భూములను పరిశీలించామన్నారు. రైతులకు ఇష్టం లేకుండా ఒక్క ఎకరం కూడా తీసుకోమని షాణ్మోహన్ స్పష్టం చేశారు. తాడువాయి గ్రామంలో ప్రస్తుతం రిజిస్ట్రేషన్ విలువ రూ.9 లక్షలు ఉండగా భూసేకరణలో ఒక్కో ఎకరాకు సుమారు రూ.23 లక్షల వరకు వస్తుందని భావించారు. అయితే రాష్ట్రంలో అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలోని భూములకు 20 శాతం రిజిస్ట్రేషన్ ధరలు పెరిగాయి. జంగారెడ్డిగూడెం రిజిస్ట్రేషన్ పరిధిలో ధరలు పెరగలేదు. ఈ క్రమంలో తమ భూము లకు మరింత మెరుగైన పరిహారం వస్తాయని, ముందుగా అనుకున్నట్లు భూములు ఇచ్చేది లేదని రైతులు తేల్చి చెబుతున్నారు. రైతులు భూములను ఇచ్చేందుకు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో భూసేకరణ అధికారులకు సవాల్‌గా మారింది. గతంలో 300 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత చూపిన రైతులు కూడా నోటిఫికేషన్ విడుదల చేసిన తరువాత మెరుగైన పరిహారం కోసం భూములు ఇచ్చేందుకు సుముఖత చూపడం లేదు.


సమావేశంలో మాట్లాడుతున్న భూసేకరణాధికారి షణ్మోహన్

నేడు మద్యం వర్తకుల సమావేశం

పాలకొల్లు : మద్యం వర్తకులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నష్టాలు, నూతన మద్యం పాలసీ తదితర సమస్యలపై చర్చించడానికి విజయవాడ ఏఎన్‌సీ కల్యాణ మండపంలో ఆదివారం భేటీ కానున్నారు. నవ్యాంధ్రలోని 13 జిల్లాలకు చెందిన మద్యం వర్తకులు పెద్ద సంఖ్యలో సమావేశమై తమ భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడానికి సన్నద్ధమవుతున్నారు. జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో మద్యం వర్తకులు సమావేశానికి హాజరు కావడానికి సమాయత్తమవుతున్నారు. షాపులు తెరచి ఉంచే సమయాలలో మార్పులు కోరడానికి మద్యం వర్తకులు ఆలోచన చేస్తున్నారు. అసోసియేషన్ నాయకుడు రాయల సుబ్బారావు అధ్యక్షతన జరిగే సమావేశంలో మద్యం వర్తకులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తేనున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నీచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలలో జాగ్రత్త అవసరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

● లారీ బోల్తా - డ్రైవర్ మృతి

ఏలూరుక్రైం : ముందు వెళుతున్న ఒక లారీ అకస్మికంగా బ్రేక్ వేయడంతో దాని వెనుక ఉన్న లారీ దానిని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో లారీడ్రైవర్ మృతి చెందగా క్లీనర్ గాయాల పాలయ్యాడు. తమిళనాడుకు చెందిన మురుగన్ (31) లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనితోపాటు రాజీవ్‌గాంధీ గోకుల్ (31) క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి తమిళనాడు నుంచి ఉండికి చేపలమేత లోడుతో వస్తున్నాడు. ఏలూరు సమీపంలో 16వ నెంబరు జాతీయరహదారిపై దెందులూరు చెక్‌పోస్టు వద్ద శనివారం తెల్లవారుజామున ముందు వెళుతున్న ఒక లారీ డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్ వేశాడు. దానిని తప్పించడానికి మురుగన్ ప్రయత్నం చేయగా లారీ డివైడర్ ఎక్కి బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో మురుగన్ మృతి చెందాడు. క్లీనర్ గాయాలపాలవ్వగా అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏలూరురూరల్ ఎస్‌ఐ ఏవీ సుభాష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. బంధువులు తమిళనాడు నుంచి రావాల్సి ఉంది.

● రైలు నుంచి జారిపడి మృతి

తాడేపల్లిగూడెం రూరల్ : రైలు నుంచి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన తాడేపల్లిగూడెం కొత్త ఓవర్‌బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్టణం నుంచి వెళ్తున్న రైలులో గుర్తుతెలియని ప్రయాణికుడు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుడు గులాబీరంగు షర్టుపై నల్లని చారలు గల ఫుల్‌హ్యాండ్‌షర్టు, నల్లని ప్యాంట్ ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే హెచ్‌సీ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారిలో 94943 98937కు సంప్రదించాలన్నారు.

జీలుగుమిల్లిలో విజిలెన్స్ తనిఖీలు

● రూ.3.26 లక్షలు అపరాధ రుసుం వసూలు

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి అటవీశాఖ తనిఖీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన విజిలెన్స్ తనిఖీల్లో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి అన్ని పత్రాలను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహన చోదకులకు అపరాధ రుసుం విధించారు. మొత్తం రూ.3.26 లక్షలు ఆపరాధ రుసుంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు. తనిఖీల్లో ఏసీటీవో రాజేంద్రప్రసాద్, ఏజీ జి.జయప్రసాద్, ఎఫ్ఎస్‌వో వి.ధర్మారావు, ఏఎంసీ కార్యదర్శి నారాయణ, సిబ్బంది రహ్మాద్, శ్రీను, నాగేంద్ర, బాబావల్లీ ఉన్నారు.

మద్యం మత్తులో...

● పంట కాల్వలో పడి వృద్ధుడి మృతి

పోడూరు : మద్యం తాగిన మత్తులో ఒక వృద్ధుడు పంట కాల్వలో పడి మృతి చెందిన సంఘటన పోడూరు మండలం జిన్నూరులో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్‌ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిన్నూరు తూర్పుపేటకు చెందిన తడపల నరసింహమూర్తి (65) కూలీ పనుల నిమిత్తం బయట గ్రామాలకు వెళ్లి 10-15 రోజులుకు ఇంటికి వస్తూ ఉంటాడు. మూడు రోజులు క్రితం గ్రామస్తులకు కనిపించాడు. నిత్యం మద్యం తాగుతూ ఎక్కడిపడితే అక్కడ నిద్రపోతూ ఉంటాడు. ఈక్రమంలోనే రెండు రోజులు నుంచి నరసింహమూర్తి కనబడకపోవడంతో పొరుగూరు పనికి వెళ్లి ఉంటాడని బంధువులు భావించారు. అయితే శనివారం ఉదయం జిన్నూరు రామసీత కాల్వలో అతని మృతదేహం కనిపించడంతో స్థానికులు బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తమ్ముడు శ్రీనివాసు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని కాల్వలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిన్నూరు వీఆర్వో ఎం.నరసింహారావు శవపంచనామా చేశారు. పోడూరు ఎస్‌ఐ కె.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహానికి శవ పంచనామా

తాడేపల్లిగూడెం రూరల్ : నందమూరు వద్ద శుక్రవారం రాత్రి లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన పిప్పరకు చెందిన విప్పర్తి కిషోర్ మృతదేహానికి ఎస్‌ఐ బి.శ్రీనివాస్ శనివారం శవ పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో మృతి చెందిన కిషోర్ మృతదేహాన్ని బంధువులు పిప్పర తీసుకెళ్లి ఖననం చేయడంతో శవపంచనామా చేయాల్సి వచ్చిందని ఎస్‌ఐ తెలిపారు.



రామకృష్ణ మృతదేహం

ఏలూరు కారు ప్రమాదంలో మృతుడి గుర్తింపు

ఏలూరుక్రైం : ఏలూరు పాతబస్టాండ్ సమీపంలో శుక్రవారం రాత్రి కారు బీభత్సంలో మృతి చెందిన యువకుడిని శనివారం ఉదయం బంధువులు గుర్తించారు. ఏలూరు వన్‌టౌన్ పెరుగుచెట్టు ప్రాంతానికి చెందిన పద్మావతి రైస్‌మిల్లు నిర్వాహకుడు పైలా భాస్కర్ సత్యప్రకాష్ (27) తన స్నేహితులతో కలిసి శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో అతిగా మద్యం తాగి తన కారులో వెళ్తుండగా తాగిన మైకంలో పాతబస్టాండ్ సమీపంలోని ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జిపై రెండు ఆటోలు, రెండు మోటారు సైకిళ్ళను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురు గాయాలపాలయ్యారు. ఆ యువకుడిని శనివారం ఉదయం బంధువులు గుర్తించారు. ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతం శివగోపాలపురానికి చెందిన బంకురు రామకృష్ణ అనే రాము (30) చేపల ప్యాకింగ్ పనులు చేస్తుంటాడు. శుక్రవారం రాత్రి ఏలూరు చేపల మార్కెట్‌లో పని ముగించుకుని తన పల్సర్ మోటారు సైకిల్‌పై వెళ్తుండగా గన్‌బజార్ ఫ్లయ్‌ఓవర్‌పై ప్రమాదం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. టూటౌన్ సీఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ ఎస్.ఎస్.ఆర్.గంగాధర్, వారి సిబ్బంది శవపంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించారు.

సాధారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఐపీసీ 304 (ఎ) కింద కేసు నమోదు చేస్తారు. శుక్రవారం రాత్రి అతిగా మద్యం తాగి నిర్లక్ష్యంగా కారు నడిపి ఒక ప్రాణం పోవడానికి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడానికి కారణమైన పైలా భాస్కర్ సత్యప్రకాష్‌పై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకున్నారు. తాను మద్యం తాగి కారు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా కారు నడిపినట్టుగా గుర్తించారు. దీంతో అతనిపై ఐపీసీ 304(2), 337, 338 కింద కేసు నమోదు చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఈ విధమైన కేసు ఎక్కడా నమోదు చేయలేదు. మద్యం తాగి వాహనాలు నడిపేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు ఇప్పటికే హెచ్చరించారు. సాధారణంగా రోడ్డు ప్రమాదాల కేసుల్లో ఐపీసీ 304 (ఎ)లో రెండేళ్ళ జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం భాస్కర్

కారు డ్రైవర్‌పై 304(2), 337, 338 కింద కేసు

సత్యప్రకాష్‌పై నమోదు చేసిన ఐపీసీ 304(2) ప్రకారం పదేళ్ళ వరకు జైలుశిక్ష, జరిమానా పడే అవకాశాలు ఉన్నాయి. అతను మద్యం తాగినట్టుగా బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయించడమే కాకుండా ఏలూరు ప్రభుత్వాసుపత్రి వైద్యుల చేత కూడా పరీక్షలు చేయించారు. అతను మద్యం తాగినట్టుగా వైద్యులు నిర్ధారించారు.




ప్రమాదంలో మృతి చెందిన కాళి మణికుమార్,కాళి నవీన్

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

● యాక్టివాను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం
● భీమవరం సమీపంలో ప్రమాదం

భీమవరంక్రైం : ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురు యువకులను గుర్తు తెలియని వాహనం ఎదురుగా ఢీకొనడంతో వరుసకు అన్నదమ్ముళ్లు అక్కడికక్కడే మృతి చెందగా వారి స్నేహితుడు తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. ఈ సంఘటన శనివారం రాత్రి భీమవరం- యనమదుర్రు రహదారిలోని అశ్విని రొయ్యల ఫ్యాక్టరీ సమీపంలో చోటు చేసుకుంది. భీమవరం వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమవరం మండలం యనమదుర్రు దళితపేటకు చెందిన కాళి మణికుమార్ (19), కాళి నవీన్ (18) ఇద్దరు సోదరులు. మణికుమార్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. నవీన్ ఇంటర్ చదువుతున్నాడు. వీరికి స్నేహితుడైన పాలూరి సంపత్ అనే యువకుడు రోజువారీ పనికి వెళ్తుంటాడు. వీరు ముగ్గురు శనివారం రాత్రి వ్యక్తిగత పని నిమిత్తం వారి యాక్టివా వాహనంపై యనమదుర్రు నుంచి భీమవరం వచ్చినట్టు బంధువులు చెబుతున్నారు. అశ్విని ఫ్యాక్టరీ సమీపానికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టి మణికుమార్, సంపత్‌ల మీద నుంచి వెళ్ళిపోయింది. నవీన్ ఎగిరి కొంత దూరంలో పడటంతో అతని తలకు తీవ్రగాయాలు అయ్యాయి. మణికుమార్, నవీన్ అక్కడికక్కడే మృతి చెందగా సంపత్ కాలు నుజ్జునుజ్జు అవ్వడంతో అతనిని హుటాహుటీన స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఢీకొన్న వాహనం ఏమిటనేది సమీపంలో ఉన్న ఫ్యాక్టరీలోని సీసీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు

కడిమికుంట (పెదపాడు) : కులం పేరుతో దూషించి కొట్టి గాయపర్చినట్టు కడిమికుంటకు చెందిన నాలాది పెదకోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు పెదపాడు ఎస్‌ఐ కె.రామకృష్ణ తెలిపారు. పెదకోటేశ్వరరావు కడిమికుంటలో విజయవాడకు చెందిన నాలాది విజయరత్నానికి చెందిన 10 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ పొలానికి పైభాగంలో సకలకొత్తపల్లి గ్రామానికి చెందిన లంకా శివయ్యకు చెందిన పొలం ఉంది. శివయ్య కాల్వలో అడ్డు వేయడంతో నీరు వచ్చేందుకు అడ్డు తొలగించమని పెదకోటేశ్వరరావు కోరగా, రెండు గంటలు ఆగి తీస్తానని చెప్పాడు, కొంత సమయం తర్వాత అడ్డు తీయని అడిగేందుకు పొలం వద్దకు రాగా అక్కడ శివయ్య లేకపోవడంతో, పెదకోటేశ్వరరావు అడ్డు తొలగించడంతో విషయం తెలుసుకుని అదేరోజు రాత్రి 2 గంటల సమయంలో ఇంటికి వచ్చి కులం పేరుతో దూషించి కర్రతో కొట్టి గాయపర్చి చంపుతానని బెదిరించినట్టు పెదకోటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కోటేశ్వరరావు ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

సనత్‌నగర్‌లో వివాహిత ఆత్మహత్య

మృతురాలు తాడేపల్లిగూడెంవాసి

సనత్‌నగర్: తాడేపల్లిగూడెంనకు చెందిన ఒక వివాహిత హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాడేపల్లిగూడెంనకు చెందిన సూర్యకుమారి (29) తెలుగు సినీ పరిశ్రమలో లైటింగ్ విభాగంలో పనిచేస్తున్న బీవీవీ చౌదరిని మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. సనత్‌నగర్ ఎస్సార్టీ 928 ఇంట్లో నివసిస్తున్నారు. కొద్దిరోజుల నుంచి ఆమె మానసిక పరిస్థితి సరిగా ఉండడం లేదు. మూడు రోజులుగా ఇంట్లో నుంచి ఆమె బయటకు రాలేదు. వారు నివసిస్తున్న ఇంటి నుంచి శనివారం దుర్వాసన రావడంతో స్థానికులు సనత్‌నగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె భర్త పని నిమిత్తం రాజమండ్రిలో ఉన్నట్టు సమాచారం. అతడు వస్తే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పాలకోడేరు శివారులో ప్రమాద దృశ్యం

మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న కారు

యువకుడికి గాయాలు..పాలకోడేరులో ప్రమాదం

పాలకోడేరు : పాలకోడేరు శివారు గరువు వద్ద ఉన్న మలుపులో శనివారం సాయంత్రం కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో పాలకోడేరుకు చెందిన ఓ యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం సాయంత్రం పాలకోడేరు నుంచి వేండ్ర వైపు బైక్ పై వెళుతున్న యువకుడిని వేండ్ర వైపు నుంచి పాలకోడేరు వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడి బైక్ నుజ్జునుజ్జు అయింది. యువకుడికి గాయాలు కావడంతో 108లో భీమవరంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో కొద్దిసేపు రెండు వైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది.

వివాహిత అనుమానాస్పద మృతి

పాలకోడేరు : శృంగవృక్షం పంచాయతీ పరిధిలోని బంటుమిల్లిలో శీలవలస మహాలక్ష్మి(19) అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. గణపవరం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మికి బంటుమిల్లికి చెందిన క్రాంతికుమార్‌తో ఆరు నెలల క్రితం వివాహమైందని స్థానికులు తెలిపారు. అయితే కొద్దినెలల క్రితం క్రాంతికుమార్‌కు ప్రమాదంలో కాలు విరిగింది. దీంతో క్రాంతికుమార్ ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో కొంతకాలంగా మహాలక్ష్మిని మానసికంగా వేధిస్తుండడంతో ఆమె శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరంక్రైం : తన భర్త, భర్త తరుపు బంధువులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన కణితి తేజశ్విరి టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. తేజశ్విరికి నెగ్గిపూడికి చెందిన కణితి నరేష్‌కుమార్‌తో 2014లో వివాహమైంది. వీరికి ఒక పాప జన్మించింది. అయితే ఆమె కాన్పుకు వచ్చి పాప పుట్టిన తర్వాత మళ్ళీ తీసుకెళ్లడానికి రూ.2లక్షలు కట్నం ఇస్తే తప్ప తీసుకువెళ్ళమంటూ నరేష్‌కుమార్, అతని తరపు బంధువులు వేధించారు. దీంతో తేజశ్విరి తల్లి దండ్రులు రూ.లక్ష అదనపు కట్నం ఇచ్చి ఆమెను కాపురానికి పంపించారు. కొంతకాలం తరువాత మళ్ళీ కట్నం తీసుకురమ్మని వేధించడమే కాకుండా ఈ ఏడాది మార్చి నెలలో తేజశ్విరిని పుట్టింటికి పంపించేశారు. దీనిపై ఆమె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

కష్టంలో ఉంటే నీ నీడ నిన్ను వీడిపోవచ్చు.. కానీ నీ స్నేహితుడు నిన్ను వీడిపోడు.. మరణం వరకూ నీ వెంటే ఉంటాడు.. నీ ఆనందంలో స్నేహితుడవుతాడు.. బాధలో బంధువు అవుతాడు.. ఎందుకంటే సృష్టిలో స్వార్థం లేనిది స్నేహం.. అవసరమైతే సాయం చేస్తాడు.. ఆపద వస్తే ఆదుకుంటాడు.. నేనున్నాననే ధైర్యంగా నిలుస్తాడు.. ఒక్కో మెట్టూ ఎక్కేందుకు తనకు చేతనైనా సాయం చేస్తాడు.. తనంత ఎత్తుకు ఎదిగేలా చేయందిస్తాడు.. అందుకే నిజమైన స్నేహితులను వదులుకోవొద్దు.. నిజమైన స్నేహితులను మర్చిపోవొద్దు.. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక కథనం మీ కోసం..

ఒకరికొకరు తోడుగా...



సినిమా రంగంలో మన జిల్లాకే చెందిన ఇద్దరు స్నేహితులున్నారు.. వారే త్రివిక్రమ్ శ్రీనివాస్, హాస్యనటుడు, హీరో సునీల్.. వీరిద్దరి గురించి ప్రత్యేకంగా చెప్పుకోక తప్పదు. వీరిరువురు భీమవరం ప్రాంతానికి చెందినవారే. తొలుత త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమా రంగానికి వెళ్లి నిలదొక్కుకునే సమయంలోనే సునీల్ కూడా వెళ్లారు. ఇరువురు హైదరాబాద్‌లో చిన్న గది తీసుకుని ట్యూషన్‌లు చెప్పుకుంటూ సినిమా ప్రయత్నాలు చేసి విజయం సాధించారు. మాటల మాంత్రికుడిగా శ్రీనివాస్, వెండి తెరపై పరిచయం చెయ్యనక్కర్లేని హాస్యనటుడు, హీరో సునీల్ స్నేహానికి మారుపేరుగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు.



నేడు ఫ్రెండ్‌షిప్ డే

స్నేహ బంధం.. ఎంత మధురం..

ఇద్దరు మిత్రుల కథ...

పోడూరు : ఆగస్టు నెలలో తొలి ఆదివారం వచ్చిందంటే ఒకటే సందడి. ఆ రోజు కోసం ఏడాదంతా ఎదురుచూస్తారు. నేడు ఆ రోజు రానే వచ్చింది.. ఇంతకీ ఈ రోజు విశిష్టత ఏంటో తెలుసా.. నేడు స్నేహితుల దినోత్సవం. ఇంతకీ ఆ రోజు ఎలా వచ్చిందో తెలుసా. 1935వ సంవత్సరం ఆగస్టు తొలి ఆదివారం అమెరికా ప్రభుత్వం ఒక వ్యక్తికి మరణశిక్ష విధించింది. అయితే ఆ సంఘటనను జీర్ణించుకోలేని అతని స్నేహితుడు మరుసటి రోజునే ఆత్మహత్య చేసుకున్నాడు. అది తెలుసుకున్న అమెరికా ప్రభుత్వం ఆ ఇద్దరి వ్యక్తుల మధ్య గల స్నేహబంధానికి గుర్తుగా ఆగస్టులో వచ్చే మొదటి ఆదివారం రోజున స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. నాటి నుంచి ప్రపంచమంతా స్నేహితుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు. స్నేహితులు ఆ రోజు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని మిఠాయిలు కానుకలు ఇచ్చిపుచ్చు కుంటూ తీపి కబుర్లతో పండుగ చేసుకుంటారు.

ఏనాటికి విడిపోం..



ఈ చిత్రం తీక్షణగా చూడండి.. మనకు బాగా తెలిసిన ఒకరు కనిపిస్తారు..ఎవరో గుర్తుపట్టారా.. ఇంకెవరు మనచ దేవా దాయ శాఖా మంత్రి మాణిక్యాలరావు.. ఇప్పుడు ఈయన గురించి ఎందు కంటారా.. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆయన మిత్రుల గురించి పలకరించగా ఇలా చెప్పకొచ్చారు.. నా ప్రాణ స్నేహితులు ఇద్దరు ఉన్నారు. ప్రాథమిక విద్య నుంచి మేం కలిసి చదువుకున్నాం. ఇప్పటికే కలిసే ఉన్నాం.. నా ఇద్దరు మిత్రులు బండ్రెడ్డి రమణరావు, పెదప్రోలు రామలింగాచార్యులు. ఏడాదికి ఒక సారైనా మేం కలుస్తాం. ప్రధానంగా స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకోవడం అలవాటు. లేకపోతే ఆ రోజు ఫోన్‌లోనైనా ముచ్చటించుకుంటాం. ప్రతి రోజు ఫోన్‌లో యోగ క్షేమాలు తెలుసు కుంటాం. కుటుంబాల్లో జరిగే వేడుకల్లో విధిగా పాల్గొంటాం. మేము జీవితాంతం కలిసి ఉంటాం. వీరిలో బండ్రెడ్డి రమణారావు కొవ్వూరు, పెదప్రోలు రామలింగాచార్యులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

- తాడేపల్లిగూడెం అర్బన్

9 నుంచి డాక్టర్లు అయ్యే వరకూ..



తణుకు : తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు తాతిన రామ బ్రహ్మం, గుడవర్తి సత్యవరప్రసాద్ మంచి స్నేహితులు.. వీరిరువురూ వైద్య వృత్తిలో కొనసాగు తున్నారు. పాఠశాల స్థాయిలో ఏర్పడిన వీరి స్నేహ బంధం నేటికీ ఎక్కడా అరమరికలు లేకుండా కొనసాగుతోంది. మోర్త గ్రామానికి చెందిన తాతిన రామబ్రహ్మం, పెంటపాడు మండలం బి.కొండే పాడుకు చెందిన గుడవర్తి సత్యనారాయణవరప్రసాద్ 9వ తరగతి చదివేందుకు తణుకు జిల్లా పరిషత్ పాఠశాలలో చేరారు. నాడు ప్రారంభమైన స్నేహం నేటికీ కొనసాగుతోంది. వైద్య వృత్తికి ఇద్దరూ ఒకే కళాశాలలో చేరారు.చదువు పూర్తి కాగానే రామబ్రహ్మం జూన్ 1973లో తణుకులో ప్రాక్టీస్ ప్రారంభించారు.. ఆయన స్నేహితుడు ప్రసాద్ కూడా డిసెంబరు 1973లో ప్రాక్టీసులో చేరారు. అప్పటి నుంచి ఒకే చోట వైద్య వృతిలో కొనసాగుతూ ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. వీరు సజ్జాపురం ప్రాంతంలో కూడా ఒకే చోట స్థిరపడ్డారు. 1993లో ఒకే వేదికపై, ఒకే ముహూర్తానికి ఇరువురి కుమార్తెల వివాహం కూడా జరిపించడం వీరి స్నేహ బంధంలో మరో విశేషంగా చెప్పవచ్చు.



స్నేహితులే.. సైనికులయ్యారు


తాడేపల్లిగూడెం రూరల్ : వారంతా ఒకే ఊరిలో పుట్టారు. ఒకే చోట పెరిగారు. కలిసి చదువుకున్నారు. తమ గ్రామానికి స్ఫూర్తినిచ్చే అమర వీరుల స్మారక స్థూపాన్ని చూస్తూ ఒకే కలకన్నారు. చివరికి ఒకే బ్యాచ్‌లో 25 మంది దేశ సేవకు అంకితమయ్యారు. వారే తాడేపల్లిగూడెం మండలం మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-96 పూర్వ విద్యార్థులు. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా మిలటరి మాధవరం నుంచి ప్రత్యేక కథనం.

నేనే ముందు వెళ్లా : నార్పిరెడ్డి వీరన్న, మాజీ సైనికోద్యోగి




స్నేహితులమంతా కలిసి ఆర్మీలో చేరాలనుకున్నాం.మా బ్యాచ్‌లో ముందు నేనే చేరా. ఆ తరువాత స్నేహితులను తీసుకెళ్లా. ప్రస్తుతం గెయిల్‌లో ఉద్యోగం చేస్తున్నా.

అంతా అనుకున్నాం : నరసింహారావు, హవల్దార్




మా నాన్న సుబేదార్‌గా పనిచేశారు.మా స్నేహితులంతా కలిసి ఒకే చోట ఉద్యోగం చేయాలని అనుకున్నాం. ఆర్మీ అయితే ఒకే చోట చేయొచ్చని అక్కడ చేరాం..

మాది ఆర్మీ గ్యాంగ్ : రామాంజనేయులు, హవల్దార్



మా స్నేహితులకు మొదటి నుంచి ఆర్మీ గ్యాంగ్ అని పేరు ఉంది. మేం ఎక్కడకెళ్లినా ఆర్మీలో చేరతామని ఒకే మాటపై ఉండేవాళ్లం. దీంతో మాకు ఆ పేరు పెట్టారు.

చాలా తృప్తిగా ఉంది : ఆలం ఆదినారాయణ, హవల్దార్



స్నేహం కోసం చాలా మంది చాలా చేస్తుంటారు. కానీ మేం దేశ రక్షణకు వెళ్లాలని మొదటి నుంచి భావించాం. అందులో సఫలమయ్యాం. ఈ పనిలో చాలా తృప్తి ఉంది.

మా గ్యాంగ్ అంత ఆర్మీలోనే : హరిబాబు, మాధవరం



నాకు మొదటి నుంచి గ్యాంగ్ నిర్వహించడం అలవాటు. దాంతో మా స్నేహితులను ఆర్మీ ఎంపికలకు తీసుకెళ్లే వాడిని.. వీరన్న సమాచారం ఇవ్వడం నేను తీసుకెళ్లడం.

ప్రతీ ఏడాది కలుస్తాం : శ్రీనివాస్, మాధవరం



మా స్నేహితులమంతా కలిసి ఏదోక రోజు కలవాలని కోరుకునే వాళ్లం. గతేడాది మే నెలలో కలిసి అంతా హాయిగా గడిపాం. ఆ అనుభూతి మాకు ఎంతో ప్రత్యేకం.

అమ్మాయి.. అబ్బాయి.. స్నేహం మంచిదే!

భీమవరం : ఈ రోజుల్లో స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బహుశా స్నేహితుడు లేని మనిషి ఉండడేమో. ప్రతీ ఒక్కరి జీవితంలో స్నేహబంధం అంతగా పెనవేసుకుపోయింది. స్నేహానికి వయసు లేదు.. లింగబేధం లేదు. అందుకే ఈ స్నేహం అజరామరంగా చెబుతారు. అయితే మారుతున్న కాలమాన పరిస్థితుల్లో స్నేహం గురించి అర్థాలు మారుతున్నాయి. ఒక భిన్నమైన వ్యక్తుల మధ్య స్నేహం కొంతకాలం నడవచ్చు.. తరువాత అపోహలకు దారి తీయొచ్చు. భిన్నమైన వయసు కలవారి మధ్య కూడా స్నేహాలు దీర్ఘకాలం నడవవచ్చు. అయితే ఇటీవల ఓ అబ్బాయి, అమ్మాయి స్నేహంగా ఉంటే వేరే అర్థాలు తీస్తున్నారు. అయితే దీనిపై అమ్మాయి, అబ్బాయిని అడిగితే మాత్రం.. స్నేహం చేయడం తప్పు కాదు..అది నిజాయితీగా, స్వచ్ఛంగా ఉండాలని అంటున్నారు నేటి తరం విద్యార్థులు.విద్యార్థిని.. విద్యార్థులు స్నేహంపై భీమవరంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

విలువైనది : భార్గవి, భీమవరం



స్నేహబంధం విలువైనది. కష్టం వస్తే స్నేహితులే చెంత ఉంటారు. ఆదుకుంటారు. అదే స్నేహం గొప్పతనం.మగ ఆడ స్నేహం అని వేరుగా చూడకూడదు.

నేటి స్నేహం మంచిదే : షణ్ముఖ



స్నేహబంధం చాలా గొప్పది. యువతీయువకులు అన్న తేడా లేకుండా స్నేహం ముందుకు సాగుతోంది. కష్టంలో ఆదుకున్న వాడే నిజమైన స్నేహితుడు

స్వచ్ఛంగా ఉండాలి : గాయత్రి




అబ్బాయి, అమ్మాయి స్నేహం చేయవచ్చు. అయితే ఇది స్వచ్ఛంగా ఉండాలి. స్నేహబంధం అనేది అపోహలకు ఉండకూడదు. అది జీవితాంతం కొనసాగాలి.

చిరకాలం ఉండాలి : కె.ముఖేష్



స్నేహం ఎవరితోనైనా చేయొచ్చు. అయితే అది ఇద్దరి భవిష్యత్‌కు మంచి జరిగేలా ఉండాలి. స్నేహానికి విలువ ఎంతో ఉంది. ఆ స్నేహం చిరకాలం కొనసాగాలి.

స్నేహం విలువ పెంచాలి : సాత్విక్



అబ్బాయి, అమ్మాయి స్నేహం తప్పు కాదు. ఈ స్నేహం వేరే అర్థాలకు మారకూడదు. నిజాయితీగా ఉండాలి. అప్పుడే స్నేహం విలువ మరింత పెరుగుతుంది.

పెడత్రోవ పట్టకూడదు : సౌజన్య




విద్యార్థులకు ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడానికి స్నేహితులు అవసరం.చదువులో లక్ష్యాలు సాధించడానికి ఉపయోగించుకోవాలి.పెడత్రోవ పట్టకూడదు.

హద్దులు దాటకూడదు : గాయత్రి



స్నేహం చాలా విలువైనది. అమ్మాయి, అబ్బాయి స్నేహంగా ఉన్నంత మాత్రాన వేరేగా తీసుకోకూడదు. హద్దులు దాటకుండా ఇటువంటి స్నేహాలు కొనసాగాలి.

స్నేహం తప్పుకాదు : లిఖిత్



అబ్బాయి, అమ్మాయిల స్నేహం తప్పు కాదు. ఈ రోజుల్లో అమ్మాయిలు చదువులో చాలా ముందున్నారు. ఈ స్నేహం చదువులో ఎంతో ఉపయోగపడుతుంది.

స్నేహాన్ని గౌరవించాలి : కుమార్



అబ్బాయి, అమ్మాయి స్నేహం చేయడంలో తప్పు లేదు. ఈ స్నేహాన్ని చాలా గౌరవంగా చూసుకుంటాం. తల్లిదండ్రుల మాట వింటాం.

స్నేహంగా ఉండాలి : భవానీ



నిజమైన స్నేహం అపోహలకు దారి తీయకూడదు. ఈ రోజుల్లో అబ్బాయి, అమ్మాయి మాట్లాడుకోవడంలో తప్పు లేదు. అయితే అది స్నేహపూర్వకమైనదిగా ఉండాలి.

హద్దులు మీరితే తప్పు : శిరీష



అబ్బాయిలు, అమ్మాయిలు స్నేహం చేయొచ్చు. ఆ స్నేహానికి కొన్ని హద్దులు ఉన్నాయి. ఆ హద్దులు మీరకుండా స్నేహం చేయడం మంచిది.

పరిధులు ఉండాలి : సుందరి



అబ్బాయి, అమ్మాయిల స్నేహం మంచిదే. దీనికి పరిధులు ఉండాలి. అపర్థాలు చేసుకోకూడ దు. స్నేహంపై లోకువగా మాట్లాడే పరిస్థితి తెచ్చుకోకూడదు.

నేడు సిస్టర్స్ డే

అబ్బాయిలెందుకు.. అమ్మాయిలే బెటర్.. ఇది తల్లిదండ్రుల మాట.. ఎందుకంటే అబ్బాయిలకంటే అమ్మాయిలేం తీసిపోతున్నారు.. ఎందులోనైనా దూసుకుపోతున్నారు.. మాకు తిరుగులేదని నిరూపిస్తున్నారు.. భవిష్యత్ ప్రణాళికలతో ముందడుగు వేసి విజయలక్ష్ములుగా వెలిగిపోతున్నారు. తల్లిదండ్రులను కడవరకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.. అందుకు ప్రస్తుత సమాజం ఓటు.. అమ్మాయిలకే.. నాకు ఇద్దరూ అమ్మాయిలే అని బాధపడుతున్నారా.. అసలు ఆ మాటే వద్దు.. ఎందుకంటే ఈ సిస్టర్స్‌నే చూడండి.. విజయపథాన ఎలా దూసుకుపోతున్నారో.. మీరూ అలా పెంచండి.. "కంటే కూతుర్నే కనాలిరా.. మనసుంటే మగోనిలా పెంచాలిరా" అనే మాటను నిజం చేయండి.. నేడు సిస్టర్స్ డే సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..



అమ్మాయే.. ఆనందం..

పెనుగొండ : ఇద్దరూ అమ్మాయిలే ఎలా పెళ్లిళ్ళు చేస్తాడో ఏమో.. ఆ దేవుడు ఎంత పనిచేశాడు.. ఇది ఒకనాటి మాట.మరి నేడు ఇద్దరు అమ్మాయిలే.. అయినా అబ్బాయిలు పుడితే ఏం చేస్తున్నారులే.. అమ్మా నాన్నలని వృద్ధాశ్రమాల బాట పట్టించడం తప్ప.. అమ్మాయిలే బెటర్.. ఎందుకంటే చెప్పినట్టు వింటారు.. ఇంట్లో సాయం చేస్తారు.. కష్టపడి చదువుకుంటారు.. మంచి ఉద్యోగం సాధిస్తారు. అందుకే సమాజం కూడా అమ్మాయిలకే ఓటేస్తోంది. ప్రస్తుతం అబ్బాయి కావాలనుకుంటున్నారు కానీ.. అమ్మాయిలను వద్దనుకోవడంలేదు.. ఎవరు పుట్టినా ఒకటే అంటున్నారు..ఎందుకంటే అమ్మాయిలు ఎందులోనూ తీసిపోవడంలేదు.. అబ్బాయిలు ఎందులోనూ చించేయడంలేదు.. అమ్మాయిలు చదువులోనూ పోటీపడుతున్నారు.. ఉద్యోగాల్లోనూ పోటీపడుతున్నారు.. తమకంటూ ఒక ప్రత్యేకత తెచ్చుకుని జీవితంలో స్థిరపడుతున్నారు. అందుకే ప్రస్తుతం బ్యాంక్‌లో అయినా.. ఏ సంస్థలో అయినా మొత్తం ఆరుగురు పనిచేస్తుంటే అందులో నలుగురు అమ్మాయిలే. ఎందుకంటే వారికి ఒక లక్ష్యం ఉంటుంది.. తల్లిదండ్రులను ఇబ్బందిపెట్టకూడదనే ఒక తపన ఉంటుంది.. ఏదో ఒకటి సాధించాలనే పట్టుదల ఉంటుంది.. ఇవన్నీ కలిసి ఉన్నత స్థాయిలో నిలబెడుతోంది.. అందుకే అమ్మాయిలన్న తల్లిదండ్రులు మన భవిష్యత్‌కు ఢోకాలేదని గుండెలపై చేయి వేసుకుని పడుకోండి.. ఎందుకంటే వారే రాణిస్తారు.. ఈ సూపర్ సిస్టర్సే అందుకు నిదర్శనం.

అక్కాచెల్లెళ్ళు.. అదరగొట్టేస్తారు..



పెంటపాడు : పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చునని చాటిచెపుతున్నారు పెంటపాడు గ్రామానికి చెందిన గాయిత్రి సిస్టర్స్... వీరిద్దరు చదువులోనే కాదు నాట్యప్రదర్శనలో పోటీపడుతున్నారు. పెంటపాడుకు చెందిన గాయత్రి, యశశ్విని ఇద్దరూ సిస్టర్స్.. ఇద్దరూ ఆడపిల్లలే పుట్టడంతో తల్లిదండ్రుల ఆరంభంలో కాస్త బాధపడ్డారు. అయితే ఆ తరువాత ఎదిగే కొద్దీ డ్యాన్స్‌పై ఇష్టం పెరగడంతో కూచిపూడి నాట్యంపై శిక్షణ ఇప్పించారు.. ప్రస్తుతం చూస్తూ పెంటపాడులో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ఈ చిన్నారులిద్దరూ ప్రదర్శన ఇవ్వాల్సిందే.. అందుకే రెండు పదుల వయసు దాటకుండానే ఇప్పటి వరకూ సుమారు 1000కి పైగా ప్రదర్శనలు ఇచ్చి పలు అవార్డులను పొందారు. అంతర్జాతీయ నాట్యసమ్మేళనంలోనూ ఇప్పటి వరకూ మూడు సార్లు ప్రదర్శన ఇచ్చారు. తల్లిదండ్రులిద్దరికీ ధైర్యంగా నిలిచారు..

చిన్నారులు.. నాట్యమయూరాలు..



భీమవరంఅర్బన్ : భరత నాట్యంలో తమ దైన శైలితో ఆకట్టుకుంటున్నారు అక్కాచెల్లెళ్ళు. భీమవరంలోని గుబ్బల సత్యనారాయణ మూర్తి , మహాలక్ష్మి దంపతులకు శ్రీజ, శ్రావ్య ఇద్దరు కుమార్తెలు జన్మించారు. అయితే ఆడపిల్లలు పుట్టారని ఆ తల్లిదండ్రులు ఏనాడు బాధపడలేదు.. ఎంతో ఇష్టంగా పెంచారు. తమకు ఎంతో ఇష్టమైన భరతనాట్యంలో శిక్షణ ఇప్పించారు. దీంతో నేడు జాతీయ స్థాయిలో తల్లిదండ్రుల పేరు మారుమ్రోగిపోయేలా ఆ సిస్టర్స్ చేస్తున్నారు. ఇప్పటికే వీరు జాతీయ సమాఖ్య నృత్యోత్సవంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించారు, అలాగే అన్నమయ్య పదనృత్యంలో వరల్డ్ రికార్డును సాధించారు. ఆక్వా వరల్డ్ కాన్ఫరెన్స్‌లో భరతనాట్యం ప్రదర్శన చేసి విదేశీయులతో ఆహా అనిపించుకున్నారు. అంతే కాదు చదువులోనూ ముందుంటున్నారు.



సిస్టర్స్.. డాక్టర్స్..

అక్క వైద్య వృత్తికి అవపరమైన కోర్సు చదువు తుండడంతో చెల్లెలు కూడా అదే కోర్సుపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆ అక్కాచెల్లెలిద్దరూ వైద్యులుగా స్థిరపడ్డారు. వీరిలో ఒకరు తణుకు ప్రాంతీయ ఆసుపత్రి ప్రసూతి వైద్యురాలు వి.టి.అరుణ, మరొకరు విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వి.టి.సాయిలక్ష్మి. తణుకు పట్టణానికి చెందిన వెంకటరెడ్డి, బాపాయమ్మ దం పతులకు నలుగురు సంతానం వీరిలో ముగ్గురు వైద్య వృత్తిలో స్థిరపడ్డారు. ఒకరు మాత్రం విద్యాశాఖలో ఎంఈవోగా పనిచేస్తున్నారు.

అక్క ఆటను చూసి...



తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా జూనియర్ కళాశాలలో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.మార్త, కంప్యూటర్ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.పావని ఇరువురూ అక్కచెల్లెలు. అయితే అక్క పావని బాస్కెట్ బాల్ క్రీడలో రాణిస్తుండటంతో ఆమె చెల్లెలు మార్త కూడా ఇదే క్రీడపై ఆసక్తి కనబరుస్తుంది. ప్రస్తుతం క్రీడపై శిక్షణ పొందుతుంది.

కిరణ్‌బేడీ మాకు స్ఫూర్తి



తణుకు పట్టణానికి చెందిన ఎం.రవళి, ఎం.లహరీ ఇరువురూ కవలలు. వీరు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. వీర్దిరూ ఒకే కోర్సును ఎంచుకోవడంతో పాటు ఎన్‌సీసీలో కూడా కొనసాగుతున్నారు. 1978లో దేశంలో మొదటి ఐపీఎస్ అధికారిణిగా ఎంపికైన కిరణ్ బేడీ స్ఫూర్తి మేరకు తాము ఎన్‌సీసీలో చేరామని చెబుతున్నారు. ఆమె చదువుకునే రోజుల్లో ఎన్‌సీసీలో కొనసాగడమే ఐపీఎస్ కావడానికి కారణంగా ఒక ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకున్నామన్నారు.

- తణుకు

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్వె కౌంటీని పుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం



2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.


తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.

● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు

పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465

2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894


3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45

4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785

5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these

7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these

8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these

9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these

10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220

12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324

13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these

14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these

15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these

16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these

17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
$\Rightarrow 175 - 320 + ? = 60$
$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
$= 127.25 + 618 = 745.25 \approx 744$

3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
$= 50 \times 27 \div 30 = 45$

4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
$= \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
$= \frac{1}{7}(6785 + 996.44)$
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$

5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time = $\frac{90}{18}$ = 5 hrs.

7. (1) Required time = $\frac{160}{10}$ = 16 hrs.

8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.

9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km

10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 = \mathbf{344}$

13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 = \mathbf{87}$

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17 : 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak$ = 2 litre & bk = 2 litre
$\Rightarrow a : b = 1 : 1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount = $\frac{61}{25} \times 15000$ = ₹ 36600
Share of Deepak in profit = $\frac{6}{61} \times 36600$
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a - b) = 60$
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\,b \geq 2\,a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12} = 15$ litres/min
Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్‌ఏఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజీఎన్‌ఆర్‌ఇజీఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజీఎన్‌ఆర్‌ఇజీఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జీనాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జీనాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

దళితులపై దాడులు ఆపాలి

చింతలపూడి : దేశంలో పలుచోట్ల దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు ఎస్‌.సుందర్‌రావు విజ్ఞప్తి చేశారు. శనివారం చింతలపూడిలో మండలశాఖ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారని, దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. రామవాపురం గ్రామంలో మూడు రోజుల నుంచి మంచినీరు లేదని, మూడు నెలలుగా వీధిలైట్లు వెలగడం లేదని, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని తీర్మానించారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు బి.కిరణ్‌కుమార్‌, కె.రామ్‌కుమార్‌, బాలు, కుమార్‌స్వామి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరము శిక్ష



బెల్టు షాపులు నిర్వహిస్తే
మూడేళ్లు జైలు

ఆఫ్రొపున్నీసా బేగం
ఎక్సైజ్ ఎస్ఐ

బెల్టు షాపులు నిర్వహిస్తే మూడేళ్లపాటు జైలు శిక్ష తప్పదు. కేసులు నమోదు చేస్తాం. అంతేకాకుండా ఆ పరిధిలోని మద్యం దుకాణ యజమానిని కూడా బాధ్యులను చేస్తాం. గ్రామాలలో రెవెన్యూ అధికారులతో కలిసి బెల్ట్‌షాపు విక్రయాలపై దాడులు నిర్వహించి ఏపీ ఎక్సైజ్ యాక్ట్ 34 (ఎ) ప్రకారం కేసులు నమోదు చేస్తున్నాం. చింతలపూడి ఎక్సైజ్ పరిధిలోని బెల్ట్ షాపుల్లో విక్రయాలపై నిఘా పెంచుతున్నాం.

● కామవరపుకోట

నేత్ర దానం



బేబి సరోజిని (ఫైల్)

చింతలపూడి : స్థానిక ఘంటావారివీధికి చెందిన ముత్యాల బేబి సరోజిని (70) అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులను ప్రోత్సహించి మదర్ థెరిస్సా ఫౌండేషన్ నేత్రదానికి నడుంకట్టారు. శనివారం ఏలూరు రెడ్‌క్రాస్‌కు చెందిన టెక్నీషియన్ సురేష్ ఆమె కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు టీఎన్‌వీ కుమార్ మాట్లాడుతూ నేత్రదానం వల్ల సమాజంలో మరికొందరికి చూపు తెప్పించే అవకాశం ఉంటుందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 33 మంది నుంచి 66 కార్నియాలను సేకరించినట్టు చెప్పారు. కార్యక్రమంలో బొడ్డ వెంకటేశ్వరరావు, ముత్యాల గణేష్‌రావు, పెరుగు వెంకటేశ్వరరావు, మద్రి రామారావు, తోట రమ్ము, తదితరులు పాల్గొన్నారు.

రహదారులు ధ్వంసం

◆ దమ్ముచక్రాలతో రోడ్లపై తిరుగుతోన్న ట్రాక్టర్లు ◆ పట్టించుకోని అధికారులు

లింగపాలెం : లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారిపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతూ ధ్వంసం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని ధర్మాజీగూడెం, యడవల్లి, యర్రావారిగూడెం, నరసన్నపాలెం, రంగాపురం, కె. గోకవరం, ఆసన్నగూడెం, కొత్తపల్లి, భోగోలు, లింగపాలెం, తోచిలకరాయుడుపాలెం, మఠంగూడెం, వేములపల్లి, అన్నప్పనేనివారిగూడెం, శింగగూడెం తదితర గ్రామాలోని రహదార్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతూ రోడ్లు ధ్వంసం చేస్తున్నాయని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. పొలాలను దమ్ము చేసుకోవాలంటే ట్రాక్టర్లపై దమ్ము చక్రాలను పొలం వరకు తీసుకువెళ్లి అక్కడ ట్రాక్టరుకు బిగించుకోవాలి. కాని ట్రాక్టర్ల యజమానులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా దర్జాగా దమ్ముచక్రాలతో రహదార్లపై నిత్యం తిరుగుతూనే ఉన్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దమ్ము చక్రాల ట్రాక్టర్లు రహదారిపై తిరగకుండా చర్యలు తీసుకుని, రహదారులు ధ్వంసం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



ధర్మాజీగూడెంలో రహదారిపై వెళుతున్న దమ్ముచక్రాల ట్రాక్టర్

అధికారులు చర్యలు తీసుకోవాలి..



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రత్యేక నిధులతో గ్రామాల్లో అన్ని రోడ్లను సిమెంట్, సీసీ రోడ్లుగా మారుస్తున్నారు. అయితే దమ్ముచక్రాల ట్రాక్టర్లతో విచ్చలవిడిగా తిరగడంతో రహదార్లు ధ్వంసం అవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుని మరింతకాలం రోడ్లు ఉండేలా చూడాలి. - పాకనాటి శ్రీను, లింగపాలెం

విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

అటవీశాఖ అధికారి గోపీకుమార్

చింతలపూడి : విద్యార్థి దశలోనే మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా అలవాటు చేసుకోవాలని అటవీశాఖ అధికారి గోపీకుమార్ అన్నారు. శనివారం పొనుకుమాడు ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన ఉండాలన్నారు. మొక్కలు పెంచడం వల్ల పరిసరాలు బాగుంటాయని, వాతావరణం చల్లబడుతుందని, కాలుష్యనివారణ జరుగుతుందని తెలిపారు. ప్రతీ పాఠశాలలోనూ ప్రతీ శనివారం మొక్కలునాటే కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పొనుకుమాడు పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు శేఖర్

లింగపాలెం : వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తనగాల శేఖర్ మాదిగ అన్నారు. శనివారం అయ్యప్పరాజుగూడెంలో ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టే కార్యాచరణ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం తనగాల శేఖర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కేంద్రప్రభుత్వం మౌనం వీడి రానున్న వర్షాకాలం పార్లమెంట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగపాలెం మండలాధ్యక్షుడు తాళ్లూరి ఆశోక్ మాదిగ, ముళ్ళపూడి సుమన్‌మాదిగ, తొమ్మండ్రు శ్రీనుమాదిగ, కాట్ర తేజమాదిగ, చంటిమాదిగ, తంబిమాదిగ, విద్యార్థులు ముళ్ళపూడి రాజేష్‌మాదిగ, కిరణ్‌మాదిగ, సురేష్‌మాదిగ, మనోజ్, పండు, సందీప్, విక్టర్, సందీప్, సురేష్, రాజేష్, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తరహాలో విద్యార్థి సంఘ ఎన్నికలు

చింతలపూడి : స్థానిక శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలను ఎన్నికల తరహాలో నిర్వహించారు. బ్యాలెట్ పేపర్, వాటి గుర్తులు, ఏ విధంగా ఓటు వేయాలో వివరిస్తూ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ మనకు జరిగే ఎన్నికలు ఏ విధంగా ఉంటుందో అదేవిధంగా విద్యార్థి సంఘ ఎన్నికలుగా నిర్వహించే వారిలో అవగాహన పెరుగుతుందనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఓటు విలువ, ఓటుహక్కు వినియోగం వంటి విషయాలను వివరించారు. కార్యక్రమంలో డీన్ రామ్మోహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

యువతకు ఉచిత శిక్షణ తరగతులు

చింతలపూడి : స్థానిక సాయి ఆర్కె స్టడీ సర్కిల్‌లో ఉచిత ఉద్యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఓ ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు ఉద్యోగాల కోసం శిక్షణ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈనెల 10వ తేదీ దరఖాస్తులు చేయాలని తెలిపారు.

వెంకయ్యనాయుడు ఎన్నికపై హర్షం

చింతలపూడి : భారత ఉపరాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు ఎన్నికపై చింతలపూడి సొసైటీ అధ్యక్షుడు నలమాటి రామకృష్ణ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలుగువాడైన ఆయనకు దేశంలోనే అత్యున్నతమైన పదవిలో ఉండడం అభినందనీయమన్నారు. బోడా నాగభూషణం, కె.శేషగిరి కూడా అభినందనలు తెలిపారు.

సీఎంపై జగన్ వ్యాఖ్యలు దారుణం

చింతలపూడి : సీఎం చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు దారుణమని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మిద్దె సత్యనారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికల బహిరంగసభలో జగన్ మాట్లాడిన తీరు ఆయన ఫ్యాక్షనిజం బయటపడిందన్నారు. ఇకపై తమ నాయకుడిపై ఇటువంటి విమర్శలు చేస్తే సహించబోమన్నారు.

భర్తపై వేధింపుల కేసు నమోదు

కామవరపుకోట : చెడు వ్యసనాలకు బానిసైన భర్త మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడంటూ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తడికలపూడి ఎస్ఐ జీజే విష్ణువర్ధన్ తెలిపారు. కామవరపుకోట పంచాయతీ జోగిడిగూడెంకు చెందిన నల్లమిల్లి నారాయణరావుతో నాగలక్ష్మికి పదేళ్ల కిందట వివాహం అయింది. చెడు వ్యసనాలకు బానిసైన భర్త ఈనెల 2వ తేదీ ఉదయం భార్య నాగలక్ష్మిని తలపై గాయపరిచి మానసికంగా హింసించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఈ నేపథ్యంలో తన భర్త హింసిస్తున్నాడంటూ చేసిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ తెలిపారు.

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఏజెంట్ భైరవ
శ్రీరత్న	గౌతమ్‌నంద
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	నక్షత్రం

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు 'శ్రీసాయి' విద్యార్థులు

లింగపాలెం : స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ధర్మాజీగూడెం శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల పీఈటీ టి. నాగరాజు తెలిపారు. గత నెలలో పెదవేగి మండలం ఎస్ఎంసీ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లోనూ, అనంతరం మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అండర్-22 బాలికల విభాగంలో కళాశాల నుంచి 11 మంది విద్యార్థినులు పాల్గొని 11 మంది ప్రతిభ కనబరిచారన్నారు. వారిలో లక్ష్మీతిరుపతమ్మ, సీహెచ్ స్వాతిరత్నం, ఎ. లక్ష్మీ, డి. ప్రియాంక, ఎం. శిరీష, టి. సుబ్బలక్ష్మి, జి. సాయిప్రసన్న, డి. కృషవేణి, పి. సుమలత, ఎం. సంధ్యశ్రీ, జి. కళ్యాణి, ఆర్‌.నీలిమ, అండర్-19 బాలుర విభాగంలో 25 మంది విద్యార్థులు పాల్గొనగా కిషోర్‌బాబు, ప్రతాప్‌రెడ్డి, రామ్, నాగమణికంఠ, ప్రదీప్, పణి కబడ్డీ పోటీలలో సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 25 నుంచి 28 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జి. సాంబశివరావు, పీఈటీ నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.





జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బాలికలు, బాలుర క్రీడాకారులు

తల్లిపాల వారోత్సవాలు

పెదవేగి : సమాజంలో అందుబాటులో ఉండే దేనికైనా విలువ కట్టవచ్చు కానీ, తల్లిపాలు విలువ కట్టలేనివని విజయరాయి సెక్టారు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్. పార్వతి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పెదవేగి మండలం విజయరాయిలో గర్భవతులు, బాలింతలకు శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, వాటి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ ప్రసవం జరిగిన అరగంటలోపే తల్లిపాలు బిడ్డకు అందివ్వాలన్నారు. తల్లిపాలు శిశువు దీర్ఘకాలిక ఆరోగ్యానికి దోహదపడతాయని, ప్రతితల్లి తనబిడ్డ ఆరోగ్య సంరక్షణను విధిగా పట్టించుకోవాలని చెప్పారు.

నేరము శిక్ష



వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడమే మేలు

చల్లపల్లి వెంకటేశ్వరరావు, న్యాయసేవా కేంద్రం సభ్యుడు, చల్లచింతలపూడి

ఏదైనా తగవులు, సమస్యలు వస్తే సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. అలా కాకుండా దౌర్జన్యానికి దిగితే చట్టప్రకారం శిక్షార్హులవుతారని గుర్తించాలి. ఎవరినైనా గాయపరిస్తే 323/1 సెక్షన్ ప్రకారం కేసు నమోదవుతుంది. బాధ్యులపై 324 సెక్షన్, బెదిరింపులకు పాల్పడితే 506 సెక్షన్ ప్రకారం రెండు సంవత్సరాలపాటు జైలుశిక్ష విధించవచ్చు. దొంగసొత్తును కొనుగోలు చేసినా, దాచినా నేరం రుజువైతే 411 సెక్షన్ కింద మూడు సంవత్సరాలపాటు జైలుశిక్ష పడుతుంది. ఇదేకాక ఎవరైనా బిల్లు లేకుండా మొబైల్ ఫోన్‌లు, బంగారు ఆభరణాలు తీసుకుంటే ఇబ్బందులు పడతారు. ఏ వస్తువు తీసుకున్నా తప్పనిసరిగా రశీదు దగ్గర ఉంచుకోవాలి.

● దెందులూరు



దెందులూరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



పెదపాడులో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

జగన్ వ్యాఖ్యలపై నిరసన సెగలు...

దెందులూరు : దేశంలోనే అత్యంత అవినీతిపరుడు, బెయిల్‌పై తిరుగుతున్న వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి, సుదీర్ఘ అనుభవం ఉన్న, ఎలాంటి మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే నైతిక హక్కులేదని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విమర్శించారు. శనివారం దెందులూరు, పెదపాడు, పెదవేగి, ఏలూరురూరల్ మండలాలకు చెందిన మండలపార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని రోడ్డుపై కాల్చిచంపండి అని జగన్మోహన్‌రెడ్డి విమర్శించడం దుర్మార్గమని, రౌడీయిజమని, అతడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత జగన్.. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడికి వెంటనే క్షమాపణ చెప్పాలని, అతడి వ్యవహారం మతిస్థిమితం లేనివాడిలా ఉందని ఆయన విమర్శించారు. అనంతరం ఎంపీపీ సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి, ఏఎంసీ చైర్మన్ సురేంద్రనాథ్‌చౌదరి, పార్టీ నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఎస్ఐ కిషోర్‌బాబుకు జగన్‌ను అరెస్టు చేయాలని వినతిపత్రం అందజేశారు.

ప్రతిపక్ష నేతకు ప్రజలే బుద్ధి చెబుతారు

అప్పనవీడు (పెదపాడు) : వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి తన నీచ రాజకీయాలను మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పెదపాడు మండలం అప్పనవీడు గ్రామానికి చెందిన టీడీపీ నేతలు వేమూరి శ్రీనివాసరావు, వీరపనేని రాజా హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అప్పనవీడులో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనలేక, రాష్ట్రానికి ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తానే ముఖ్యమంత్రినవుతానంటూ చెప్పుకుంటూ ప్రజలను రెచ్చగొట్టేలా చేస్తున్న వ్యాఖ్యలు జగన్ నిస్పృహను తెలియజేస్తున్నాయన్నారు. తనకున్న అపారమైన అనుభవంతో నవ్యాంధ్రను అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, దీనిని అడ్డుకునేందుకు ఎవరూ ఎన్ని కుట్రలు చేసినా అవి ఫలించవన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయపాటి పెద్దబ్బాయి, గ్రామ సర్పంచ్ కొత్తూరి రంగమ్మ, వల్లే బసవయ్య, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



దెందులూరు సొసైటీలో
బీసీ కార్పొరేషన్ రుణాలు అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

ఉపాధి రుణాలు పంపిణీ

దెందులూరు : రైతులకు పాడిగేదెలు, యువతకు చిన్న వ్యాపారాలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా వృత్తి, వ్యాపారాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సక్కుకుమారి అన్నారు. శనివారం దెందులూరు సహకార సంఘం బ్యాంకు కార్యాలయంలో సహకార సంఘం అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 130 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.1.2 లక్షల చొప్పున రూ.1.62 కోట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సురేంద్రనాథ్‌చౌదరి, సర్పంచ్ అజయ్, ఎంపీటీసీలు గొరిపర్తి శ్రీనివాస యాదవ్, కొరకల కిషోర్, తోట విజయశాంతి, పోకల రాంబాబు, తదితరులు ఉన్నారు.



దెందులూరు బీఈడీ కళాశాలలో స్నేహితుల దినోత్సవం

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

దెందులూరు : ఎంత ధనవంతుడైనప్పటికీ మంచి స్నేహితుడు లేకపోతే అతను నిజంగా నిరుపేదనని దెందులూరు విజయనగేష్ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. శనివారం బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రెండ్‌షిప్‌డే గుర్తుగా విద్యార్థినీ విద్యార్థులు ఫ్రెండ్‌షిప్‌డే బ్యాండేజీలను కట్టుకున్నారు.

సందడిగా ఫ్రెషర్స్‌డే

వట్లూరు (పెదపాడు) : ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఆడి పాడారు. అదిరే డ్రస్సులతో... హోరెత్తించే పాటలకు హుషారెత్తించే డ్యాన్సులతో చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ తోటి విద్యార్థుల పట్ల గౌరవభావంతో మెలిగి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు డోలా సంజయ్ తెలిపారు. ఎంతో శక్తియుక్తులు కలిగిన యువతలో దాగిన నైపుణ్యాలను మెరుగుపర్చుటకు కళాశాలలో చక్కటి వాతావరణం ఉందని, వాటిని అందిపుచ్చుకుని లక్ష్యాలను సాధించాలని కళాశాల సెక్రటరీ కె.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఘంటా రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



పెదపాడులో జరిగిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో
మాట్లాడుతున్న సెక్టారు సూపర్‌వైజర్ సత్యవతి

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

పెదపాడు : తల్లిపాలు బిడ్డకు పట్టించడం ద్వారా ఆ బిడ్డ ఎలాంటి అనారోగ్యాల బారినపడకుండా కాపాడుకోవచ్చునని, తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష వంటివని పెదపాడు సెక్టారు సూపర్‌వైజర్ సత్యవతి తెలిపారు. పెదపాడు గ్రామంలోని కోడ్ నెంబరు 5 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పెదపాడు సెక్టారు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెదపాడు గ్రామ సర్పంచ్ ఖండవల్లి ఏసుకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సత్యవతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో చిన్నారులు, గర్భవతులు, బాలింతల సంరక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా తల్లిపాలు-వాటి ప్రాముఖ్యతను తెలియజేసి, ప్రతి తల్లి తమ పిల్లలకు పుట్టిన నాటి నుంచి పాలు అందించేలా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డ మేధస్సును, రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు.

రాట్నాలమ్మ ఆలయానికి విరాళం



ఆలయ పునర్నిర్మాణానికి
విరాళం అందిస్తున్న దాతలు

పెదవేగి : దెందులూరు మండలం గంగన్నగూడేనికి చెందిన మైనేని సీతారాములు జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు శ్రీరాట్నాలమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి రూ.25,101లు విరాళం అందించారు. సీతారాములు భార్య సుబ్బలక్ష్మి, కుమారుడు రవికుమార్, కోడలు రాధికలు శనివారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విరాళం సొమ్మును ఆలయ కమిటీచైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్‌లకు అందించారు.



దెందులూరులో బీజేపీ సమావేశంలో పాల్గొన్న పార్టీ నేతలు

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం

దెందులూరు : భారతీయజనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోడూరి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ చౌటపల్లి విక్రమ్‌కిషోర్ అన్నారు. శనివారం దెందులూరులో గారపాటి చౌదరి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇనకుర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన బీజేపీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ బీజేపీ పూర్తిస్థాయిలో బలోపేతం అయినప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని, నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ పార్టీ రోజురోజుకూ బలపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గారపాటి చౌదరి, వెలమాటి లోక్‌నాథ్, కృష్ణప్రసాద్, బుజ్జిగోపాల్, పలువురు ఉన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

పెదవేగి : ఇంటి యజమాని తన కుమార్తె ఇంటికి వెళ్ళిన సమయంలో అర్ధరాత్రి ఇంటి తాళం పగులగొట్టి, చోరీకి పాల్పడిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు పెదవేగి ఎస్సై వి.రామకోటేశ్వరరావు తెలిపారు. పెదవేగి మండలం ముండూరుకు చెందిన పంపాని రామకృష్ణారావు ఈనెల 1వ తేదీన కుమార్తె ఇంటికి హైదరాబాద్ వెళ్ళారు. కాగా 3వ తేదీ అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి, ఇంటిలో ఉన్న బంగారు, వెండి వస్తువులను ఎత్తుకుపోయారు. 4వ తేదీ ఉదయం పక్కింటి వారి సమాచారంతో ఇంటికి వచ్చిన రామకృష్ణారావు పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నిరవదిక దీక్షలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

పెదవేగి : ఎస్సీ వర్గీకరణ కోరుతూ నిరవదిక దీక్ష చేస్తున్న ఎంఆర్‌పీఎస్ ఆందోళన శనివారానికి 17వ రోజుకు చేరుకుంది. పెదవేగి తహశీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టిన ఎంఆర్‌పీఎస్ దీక్షలో నాయకులు గొట్టేటి స్టాలిన్, అబ్బదాసరి శౌరి, యర్రా నాగమల్లేశ్వరరావు, దొండపాటి జయరాజు, విజయరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

న్యాయసేవా కేంద్రాలను అందరూ వినియోగించుకోవాలి

దెందులూరు : భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకుని చిన్నచిన్న సమస్యలు ఉంటే కలిసికూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని న్యాయసేవాకేంద్రం సభ్యురాలు చల్లపల్లి గిరిజాదేవి అన్నారు. శనివారం సోమవరప్పాడులోని న్యాయవిజ్ఞాన కేంద్రంలో సీనియర్ న్యాయవాది, సభ్యుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్ట్స్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *



అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!

జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.

"కలిసిమెలసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.

2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'

"నేను మారినపుడు మారిపోతూ, నేను తలూపినపుడు తనూ తలూపుతూ ఉండే స్నేహితుడు నాకు అవసరం లేదు. నా నీడ ఆ పనిని ఇంకా మెరుగ్గా చేస్తుంది"
- ప్లుటార్క్, గ్రీకు తత్త్వవేత్త


"నా వెనక నడవకు - నేను నీకు దారి చూపించలేక పోవచ్చు. నా ముందు నడవకు - నేను నిన్ను అనుసరించకపోవచ్చు. నా జతగా నడు, నా స్నేహితుడిగా ఉండిపో"
- ఆల్బర్ట్ కేమస్, రచయిత, తత్త్వవేత్త

"నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందుంచేవాడే నిజమైన స్నేహితుడు."
- బెంజిమిన్ ఫ్రాంక్లిన్

"నీవుంటే వేరే కనులెందుకు
నీకంటే వేరే బతుకెందుకు
నీ బాటలోని అడుగులు నావి
నా పాటలోని మాటలు నీవి"
- సి. నారాయణరెడ్డి

Happy Friendship Day

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!

చెప్పగలరా?


పాతికలో ఉన్నాను, కానీ లతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి



buddy caring forever friends laughter
listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	c	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	l	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	l	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

ఈ.. ఇళ్లు మాకొద్దు!

(1వ పేజీ తరువాయి)

మాత్రం లబ్దిదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గడిచిన నెలరోజుల నుంచి లబ్దిదారుల్లో అవగాహన కల్పిస్తున్నప్పటికి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. ఎన్‌టిఆర్ నగర్‌లో నిర్మాణాల్లో నాణ్యత, వినియోగించే టెక్నాలజీ కల్పించే మౌలిక వసతుల పై ఏపీటిడ్కో నేతృత్వంలో హౌసింగ్‌బోర్డు అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించి చర్యలు తీసుకున్నారు. దాంతో లబ్దిదారులు కొద్దోగొప్పో కదలిక వచ్చింది. వాస్తవానికి ఎన్‌టిఆర్ నగర్‌లో సొంత ఇల్లు కోసం అధిక మొత్తంలో ధరలు ఉండటం కూడా లబ్దిదారులను ఆలోచలనలో పడేసింది. భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లో 22,026 ఇళ్ళను జి+3 విధానంలో నిర్మిస్తున్నారు. మూడు కేటగిరిల్లో ప్రణాళిక చేశారు. లబ్ధిదారుల ఆర్థిక స్థోమతను బట్టి 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ళను ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అయితే ధరలు అధికంగా ఉంటున్నాయి. 300 చదరపు అడుగుల ఇంటికి సుమారు రూ.6.64లక్షలు, 365 చ.అ. ఇంటికి సుమారు రూ.7.94లక్షలు అదే 430 కేటగిరి అయితే దాదాపు రూ.9లక్షలు ధరను నిర్ణయించారు. అందులో రూ.3లక్షలు రాయితీ రూపంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జమచేస్తాయి. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు భరించాల్సి ఉంటుంది. అదే ఇప్పుడు దరఖాస్తుదారులను ఆలోచనలో పడవేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

డిడిలు చెల్లింపు ఇలా..

భీమవరం పట్టణానికి 9500 ఇళ్ళను కేటాయించారు. ఇప్పటిదాక 2068 మంది లబ్ధిదారులు డిడిలు చెల్లించారు. పాలకొల్లులో కేటాయించిన 7150 ఇళ్ళలో శనివారం నాటికి 2425 మంది డిడిలు సమర్పించారు. తాడేపల్లిగూడెం విషయానికి వచ్చేసరికి 5376 ఇళ్ళు కేటాయిస్తే 1183 మంది డిడిలు సమర్పించారు. మొత్తం పైన 5676 మంది లబ్ధిదారులు డిడిలు చెల్లించిన వారు ఉన్నారు. మరో పదిరోజుల్లో మిగిలిన లబ్ధిదారులు డిడిలు సమర్పించాలి. అయితే అధిక ధరల కారణంగా కొందరు డిడి చెల్లించకుండా వెనక్కితగ్గేఅవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ధరల తగ్గుదలలో గోప్యత ఎందుకో..

వాస్తవానికి ధరలు అధికంగా ఉండడంతో ప్రభుత్వం లబ్ధిదారులకు స్వాంతన కల్గించే నిర్ణయం తీసుకుంది. ఎన్‌టిఆర్ నగర్‌లో మౌలిక వసతులను ప్రభుత్వమే ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. కేవలం నిర్మాణాలకు మాత్రమే లబ్ధిదారులపై భారం వేయనున్నారు. అధికారుల అంచనా ప్రకారం కేటగిరిని బట్టి ఒక్కో ఇంటిపై రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు భారం తగ్గే అవకాశం ఉందని చెప్పుకొస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఆ విషయమై లబ్ధిదారులకు ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ఏ మేరకు ధరలు తగ్గుతాయన్న దానిపై ఏపీటిడ్కో నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది. ధరలు తగ్గినట్లు అయితే లబ్ధిదారుల్లో కదలిక వస్తోంది. గడువు లోగా డిడిలు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.

బావ దాడి చేశాడంటూ మరదలు ఫిర్యాదు

భీమవరం క్రైం : తన బావ తనను దూషించడమే కాకుండా దాడి చేశాడంటూ భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన భూపతిరాజు శ్యామలాదేవి టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. శ్యామలాదేవి అక్క కాస్మో క్లబ్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు. అయితే శ్యామలాదేవి బావ ముదునూరి రామరాజు కుమారులను మద్యం సేవించి వచ్చి దూషించడంతో వారిద్దరూ పిన్ని అయిన శ్యామలాదేవి ఇంటికి వచ్చేశారు. అయితే శనివారం ఉదయం రామరాజు శ్యామలాదేవి ఇంటికి వెళ్ళి తన కుమారులను ఇంట్లో ఎందుకు పెట్టుకున్నావంటూ దూషించడమే కాకుండా దాడి చేయడంతో ఆమె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

17న భీమవరంలో 75 సంవత్సరాల
క్విట్ ఇండియా ఉద్యమం

భీమవరం అర్బన్ : మహాత్మగాంధీ ఆధ్వర్యంలో బొంబాయిలో 1942 ఆగస్టు 17న క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 17న భీమవరం పట్టణంలో జిల్లా సర్వోదయ మండలి భీమవరం శాఖ ఆధ్వ ర్యంలో పలు సామాజిక, సాంస్కృతిక జాతీయ సమైఖ్యత కా ర్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా స ర్వోదయ మండలి సభ్యుడు చెరుకువాడ రంగసాయి తెలిపా రు. ఈ సందర్భంగ పట్టణంలో క్విట్ ఇండియా ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల పేరిట సంఘ సేవకులకు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సత్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకలను భీమవరం పట్టణంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహిస్తామని తెలిపారు.

భూమి దక్కేదెవరికి!

(1వ పేజీ తరువాయి)

జిల్లా వంటి ప్రాంతాల్లో అత్యధిక భాగం కాల్వ ఒడ్డున ఉన్న ప్రాంతాల్లోనే పేదలు అత్యధికంగా ప్రభుత్వ భూముల్లో పాకలు వేసుకున్నారు. కొందరు పక్కా గృహాలు నిర్మించారు. మరికొందరు రెండు అంతస్తులకు తగ్గకుండా బహుళ అంతస్తులను నిర్మించారు. అలాగే మరోవైపు రోడ్డుపక్కన ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని సుదీర్ఘ కాలంగా ఇక్కడే బతుకీడ్చుకొస్తున్నారు. భూమి కొరత ఎక్కువగా ఉన్న జిల్లా కావడంతో అత్యధికులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి మరీ ఇళ్ళు నిర్మించారు. జిల్లా నలుమూలల దాదాపు ఇదే పరిస్థితి. ఇప్పుడు తాజాగా దారిద్ర్య రేఖకు దిగువన, ఎగువన ఉన్న కుటుంబాలకు లబ్ధిచేకూరేలా క్రమబద్ధీకరణను ప్రకటించారు. దీని ప్రకారం వంద చదరపు గజాలలోపు స్థలాలను ఎవరైనా ఆక్రమించి ఉంటే ఉచితంగానే క్రమబద్ధీకరిస్తామని ప్రకటించడం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకు ఒక అడుగు ముందుకు వేసింది. ఇలాంటి వారి సంఖ్య అత్యధికంగా ఉండబోతుంది. ఎందుకనంటే గడచిన 20 ఏళ్ళుగా పేదలు ఆక్రమించిన స్థలాలన్నీ కూడా దాదాపు 50 నుంచి 100 గజాలులోపు పరిధిలోనే ఉన్నాయి. కాని వంద గజాలు దాటినట్టయితే అలాంటి వారి ఆక్రమణ భూమిని క్రమబద్ధీకరిస్తారుకాని 7.5 శాతం భూమి విలువను లబ్ధిదారుడి నుంచే వసూలు చేస్తారు. అంటే 100 గజాలు స్థలం రెండు లక్షల రూపాయలు విలువ చేస్తే అది కూడా బేసిక్ వాల్యూ ప్రకారం అంచనా కట్టి దీనిలో 7.5 శాతం మేర వసూలుకు వీలుంది. అదే 250 గజాల వరకు బేసిక్ విలువలో 15 శాతం, 250 తరువాత 500 గజాలులోపు ఈ విలువను 30 శాతం వరకు లెక్కకట్టి మరీ వసూలు చేస్తారు. ఆపైబడి ఆక్రమణలు ఉంటే మాత్రం తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. కేవలం రిజిస్ట్రేషన్ విలువను దృష్టిలో పెట్టుకుని మాత్రమే బేసిక్ వాల్యూను లెక్కకడతారు. అంటే ఉదాహరణకు ఏలూరు నగరంలో ఆక్రమిత స్థలం ఉన్న ప్రాంతం రిజిస్ట్రార్ లెక్క ప్రకారం గజం ఒక్కంటికి 4 వేల 500 రూపాయలు చొప్పున ఉన్నట్టయితే దీనిని బేసిక్ వాల్యూగా తీసుకుని ఆ తరువాత లబ్ధిదారుడు చెల్లించాల్సిన రుసుము ఎంతో తేల్చి చెబుతారు.

పెద్ద తలకాయలు ఊరుకుంటాయా :

గడచిన కొన్నేళ్ళుగా భూమి ఆక్రమణలు పెరిగాయి. పనిలో పనిగా ఎక్కడ వీలైతే అక్కడ పాగా వేసేందుకు అధికారం ఎవరి చేతుల్లో ఉంటే ఆ వైపు నాయకులే ఎగబడతారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ఖాళీ ప్రభుత్వ స్థలాలు ఎక్కువగా ఆక్రమణలకు గురయ్యాయి. కొందరు ఎడాపెడా గృహాలు నిర్మించారు. స్థానిక సంస్థల అధికారాలను కూడా కాలదన్ని ఇట్టే భూఆక్రమణలకు పాల్పడ్డారు. సుదీర్ఘకాలంగా ఉన్న పేదలు ప్రభుత్వ భూమిని ఆక్రమించినా గుడిసెల్లోనే కాలం గడుపుతూ వచ్చారు. ఎందుకనంటే అధికారులు ఏక్షణాన వచ్చి తమను ఖాళీ చేయమంటారో అనే బెంగతోనే ఇప్పటిదాకా బిక్కుబిక్కుమంటూ గడుపుతూ వచ్చారు. వీరి బలహీనతను ఆసరాగా చేసుకుని ఎన్నికలు వస్తే చాలు.. చోటామోటా నాయకులు రంగంలోకి దిగి వీరంతా తమకు అనుకూలంగా వ్యవహరించేలా తమవైపే తిప్పుకునేవారు. కాదూకూడదంటే ఉన్న ఇల్లు పీకేస్తామంటూ బెదిరిస్తూ వచ్చారు. ఇదంతా పేద వర్గాల వ్యవహారం. కాని మరోవైపు రాజకీయంగా ఆరితేరిన కొందరు మాత్రం ప్రభుత్వ స్థలాలను నొక్కేశారు. సరాసరిన 500 గజాలులోపు విస్తీర్ణం కలిగినవి కొన్ని, 250 గజాలులోపు విస్తీర్ణంలో ఉన్నవి మరికొన్ని ఉన్నాయి. ఈ లెక్కన ప్రభుత్వం ప్రకటించిన క్రమబద్ధీకరణ జాబితాలోకి వీరు ఎక్కడం ఖాయం. ఇప్పటికే వీరు ఆక్రమించిన భూముల విలువ బహిరంగ మార్కెట్‌ల్లో లక్షలు విలువ చేస్తుంది. కాని బేసిక్ వాల్యూను మాత్రమే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చింది. ఇది కూడా వీరికి కలిసొచ్చేదే. అందుకనే ఇప్పుడు అధికార పక్షంలో ఉన్న చోటామోటాలంతా ఏకమవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము ఆక్రమించిన భూములు కూడా ఈ కోటాలోకి చేరేలా జాగ్రత్త పడుతున్నారు. ఈ మేరకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాయి. ముఖ్యంగా మునిసిపల్ ప్రాంతాల్లో, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఈ తరహా ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. పేద వర్గాలు ఆక్రమించుకున్న భూములను క్రమబద్ధీకరిస్తే ప్రభుత్వానికి మైలేజి వస్తుంది. కాని ఇలా అడ్డదారిన ఆక్రమించిన వారి భూముల విషయంలో కాస్తంత జాగ్రత్తపడకపోతే ప్రభుత్వానికి మంచి పేరు రాకపోగా చెడు ప్రచారం జరిగే అవకాశం ఉంది.



సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణతో నాటి డైట్ విద్యార్థులు

సివిల్స్ ర్యాంకు నా మొదటి మెట్టు

పూర్వ విద్యార్థులతో సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ

నల్లజర్ల : సివిల్స్ ర్యాంక్ తన జీవితంలో మొదటి మెట్టు మాత్రమే అని సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం దూబచర్ల డైట్ కళాశాలలో 2004-06 సంవత్సరానికి సంబంధించి డైట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ కళాశాలలో చదివిని రోజులు మర్చిపోలేనని ఆయన పేర్కొన్నారు.. ప్రతి ఏటా దూబచర్ల డైట్ కళాశాలలోనే కలుసుకుందామంటూ స్నేహితులకు భరోసా ఇచ్చారు. తాను శిక్షణ అనంతరం ఆంధ్రా కేడర్‌కే వచ్చేందుకు అవకాశాలున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత డైట్ పిన్సిపాల్ కే చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.



మృతి చెందిన గుర్తు తెలియన వ్యక్తి

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆచంట : ఇటీవల వల్లూరులో రోడ్డుపై అపస్మారక స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండటంతో స్థానిక వీఆర్వో వల్లూరు పీహెచ్‌సీలో అప్పగించడంతో వైద్యులు వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెం దినట్లు ఎస్సై ఏజీఎస్ మూర్తి తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు ఉండవచ్చునని ఆయన తెలిపారు. స్థానిక వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు తనను సంప్రదించాలన్నారు.

జగన్ ధోరణి మార్చుకోకుంటే మనుగడ ఉండదు

ప్రభుత్వ విప్ అంగర ● జగన్ దిష్టిబొమ్మ దహనం

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ మాట్లాడుతూ జగన్ వంటి వ్యక్తిని ప్రతిపక్ష నాయకుడు అని పిలవవలసి వస్తున్నందుకు సిగ్గు పడవలసి వస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి పీఠంపైనే జగన్ దృష్టి కానీ, ప్రజా సంక్షేమంపై కాదని విమర్శించారు. ఇప్పటికైనా జగన్ తన ధోరణి మార్చుకోకుంటే రానున్న కాలంలో జగన్‌కు మనుగడ ఉండదని అంగర పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు మాట్లాడుతూ సీఎం స్థానంలో ఉన్న వారిపట్ల జగన్‌కు గౌరవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు, మున్సిపల్ చైర్మన్ నారాయణ మూర్తి, వైస్ చైర్మన్ కర్నేని రోజారమణి తదిత రులు తదితరులు జగన్ సీఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి బి నాగేశ్వరరావు, బొక్కా సత్యనారాయణ, నియోజకవర్గంలోని పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు.



వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ప్రభుత్వ విప్ అంగర తదితరులు



అదరహో..

ఉత్సాహం ఉరకలు వేస్తే... ఆనందం ఆకాశనంటింది.. విద్యార్థులు తమలో దాగున్న ప్రతిభకు చూపుతూ చూపరులను కట్టి పడేశారు.. శనివారం తాడేపల్లి గూడెంలోని వాసవీ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ, ఆకాష్ జూనియర్ కాలేజీ, వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు.

- తాడేపల్లిగూడెం టౌన్ / పెదపాడు

వాసవీ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ లో విద్యార్థిని నృత్యం

మార్షల్‌ఆర్ట్స్ ప్రదర్శిస్తున్న ఆకాష్ కాలేజీ విద్యార్థులు

రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రెషర్ డే వేడుకలో విద్యార్థిని పాప్ డ్యాన్స్

రామచంద్ర ఇంజనీరింగ్ విద్యార్థుల డ్యాన్స్..

వాసవీ కాలేజీ కాటమరాయుడు

రామచంద్ర ఇంజనీరింగ్ విద్యార్థినుల ఉత్సాహం

వాసవీజూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ యువత కేరింతలు



ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాశ్, జేసీ కోటేశ్వరరావు

సీఎం పర్యటన పూర్తయ్యే వరకు
అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పోలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈనెల ఏడో తేదీ సోమవారం పోలవరం సందర్శనకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాశ్ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఆయన పర్యటించే ప్రాంతం మొత్తం కట్టుదిట్టమైన బందోబస్తు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే విధంగా కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వారి వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీవో లవన్న, పోలవరం డీఎస్పీ ఏటీవీ రవికుమార్, తహసీల్దార్ ముక్కంటి, సీఐ బాలరాజు, ఎస్ఐ కె. శ్రీహరిరావు తదితరులు ఉన్నారు.

నేడు అంబేద్కర్ వర్శిటీ
బీఎడ్, బీకాం, బీఏ ప్రవేశ పరీక్ష

ఏలూరు అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బీఎడ్, బిఎడ్ (స్పెషల్), డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీలలో ప్రవేశానికి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. బీఎడ్, డిగ్రీ ప్రవేశపరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, బీఎడ్ (స్పెషల్) ప్రవేశపరీక్ష మధ్యాహ్నాం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుందని యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ జి.రాంబాబు తెలిపారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను www. braou.ac.in వెబ్‌సైట్ నుంచి పొందాలని విజ్ఞప్తి చేశారు.

వైభవంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు

ద్వారకా తిరుమల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా యాగశాల ప్రవేశం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తు శుద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం యాగశాల శుద్ధి, పవిత్రశుద్ధి, హోమం, నీరాజన మంత్రపుష్పం మొదటి రోజు పవిత్రోత్సవాల పూజా కార్యక్రమాలు పరిసమాప్తమయ్యాయి.



పవిత్రోత్సవాలు సందర్భంగా పూజలు జరుగుతున్న దృశ్యం

రేపు శ్రీవారి ఆలయం మూసివేత

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం చంద్రగ్రహణం కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి మంగళవారం ఉదయం 10.30 గంటల వరకు ఆలయం మూసివేస్తామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. అలాగే సోమవారం శ్రావణ పౌర్ణమి రోజు రాత్రి 10.48 గంటల నుంచి రాత్రి 12.52 గంటల వరకు చంద్రగ్రహణం కారణంగా 12 గంటలు ముందుగా 7న ఉదయం 11 గంటల నుంచి ఆలయం మూసివేస్తామని తెలిపారు. మరలా మరుసటి రోజు 8న ఉదయం 10.30 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఆర్జిత కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా 8న తెల్లవారు జామున జరిగే సుప్రభాతసేవనిలిపివేస్తామని ఈవో తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



మావుళ్ళమ్మకు బంగారం అందజేస్తున్న దాతలు

మావుళ్లమ్మకు 100గ్రాముల బంగారం

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారికి బంగారు ఆభరణాలు తయారు చేయించే నిమిత్తం దాత 100 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన లంక శ్రీనివాస్, శ్రీలక్ష్మి దంపతులు శనివారం ఈ విరాళాన్ని అందించారు. దాతలు మందుగా అమ్మవారికి పూజలు చేయించుకోగా ఆలయ అర్చకులు వారి కుటుంబ సభ్యుల పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బంగారాన్ని దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావుకు అందజేశారు. దేవస్థానం తరుపున శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకర గాంధీ, అడ్డాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నేరము-శిక్ష



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైతే 304ఏ ప్రకారం కేసు

కంఠమణి వీఎస్ రామ్‌ప్రసాద్ , న్యాయవాది, కొవ్వూరు

రోడ్డు ప్రమాదాల్లో వ్యక్తి మృతికి కారణమైన వారికి 304ఏ ఐపీసీ సెక్షన్ ప్రకారం కేసు నమోదవుతుంది. ప్రమాదాల్లో తీవ్ర గాయలైతే 337 ఐపీసీ సెక్షన్ క్రింద కేసులు నమోదు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు మానవతా దృక్పధంతో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించిన వారిని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ప్రకారం పోలీసు స్టేషన్‌లో సాక్షులుగా పరిగణించరాదు. ఆస్పత్రిలో పోలీసులు వచ్చే వరకు వేచి చూడకుండా క్షత గాత్రులకు వెంటనే వైద్యం అందించాలి. ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి ఆదాయాన్ని బట్టి వారసులు నష్టపరిహారం కోసం జిల్లా కోర్టులో కేసులు దాఖలు చేసుకోవచ్చు. ప్రమాదంలో గాయాల పాలైతే క్షతగాత్రులు ప్రమాదానికి కారణమైన వాహనంపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను చేసుకునే అవకాశం ఉంది.

● కొవ్వూరు

ఆర్టీసీ సమాచారం..

- ●ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- ●రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ●ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ●ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ●ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ●ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	:94900 86600
తాళ్లపూడి	:94410 87274
చాగల్లు	:94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	నక్షత్రం
అనన్య	ఫిదా

చాగల్లు :

వెంకటకృష్ణ	నక్షత్రం
వెంకట్రామా	ఫిదా

తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

తల్లిపాల వారోత్సవాల్లో ఎంపీపీ వాడవెల్లి రాజ్యలక్ష్మి

కొవ్వూరు టౌన్ : గర్భిణులు ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎంపీపీ వాడవెల్లి రాజ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి తల్లిపాల వారోత్సవాలను సీడీపీవో వైబీటీ.సుందరి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీతోపాటు జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషకారాన్ని సద్వినియోగించుకుని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జడ్పీటీసీ మాట్లాడుతూ తల్లి, బిడ్డలకు రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని వంట పాత్రలను పరిశుభ్రంగా ఉండాలన్నారు. సీడీపీవో సుందరి మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు పోసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి...పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలింతలు

బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. అనంతరం రెండేళ్ల వరకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలన్నారు. గర్భిణులు ప్రధానంగా రక్తహీనతకు గురి కాకుండా ప్రభుత్వం అందిస్తున్న గుడ్డు, పాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, సూపర్‌వైజర్‌లు జీవీ.రమణ, ఎం.హారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



నంద్యాల నియోజకవర్గంలో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి జవహర్

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నంద్యాలలో ఎన్నికల ప్రచారంలో మంత్రి జవహర్

కొవ్వూరు : రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. శనివారం నంద్యాలలోని 1వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల అబివృద్ధి ఒక్క టీడీపీ వల్లే సాధ్యమవుతుందని ఓటర్లకు తెలిపారు. అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో ముచ్చటించారు. ప్రచారానికి వెళ్లిన మంత్రి జవహర్‌కు దళిత సంఘాల నాయకులు యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో మహిళలు, యువకులు మంత్రి వెంట ప్రచారంలో పాల్గొన్నారు. భూమా బ్రహ్మానంద రెడ్డి విజయం తథ్యమన్నారు. ఆయన వెంట నాయకులు, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గోదావరికి మహా నీరాజనం

కొవ్వూరు : గోష్పాద క్షేత్రంలోని ప్రధాన ఘట్టంలో గోష్పాద నీరాజన సమితి ఆధ్వర్యంలో గోదావరి మాతకు ఆదివారం మహా నీరాజనం అందజేస్తున్నట్టు నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు తెలిపారు. శ్రావణ పూర్ణిమను పురస్కరించుకుని క్షేత్రంలో గోదావరి మాత విగ్రహం వద్ద ఆదివారం సాయంత్రం 6గంటలకు 140వ మాసోత్సవ మహా నీరాజనం, దీపోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొనవచ్చునన్నారు.

నేడు గోష్పాదేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

కొవ్వూరు : శ్రీమావులేటి సోమరాజు సంస్కృత ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న లలితాపార్వతీ సమేత గోష్పాదేశ్వర స్వామికి ఆదివారం లక్షపత్రి పూజ నిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకుడు మానేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన, సీతారామ లక్ష్మణాంజనేయస్వామి వారికి తులసీ దళార్చన నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొని గోష్పాదేశ్వరస్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా శివరామకృష్ణ

నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నిక

కొవ్వూరు : కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా నాలుగోసారి మద్దిపట్ల శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక అర్బన్ బ్యాంక్‌లో ఎన్నికల అధికారి పీఎస్‌వీఎస్.శివనాగరాజు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థిగా మద్దిపట్ల శివరామకృష్ణను డైరెక్టర్ పాలెంపాటి చినబాబు ప్రతిపాదించగా మద్దిపట్ల మురళీకృష్ణ బలపరిచారు. ఉపాధ్యక్షుడిగా దాయన రామకృష్ణను కుప్పాల ప్రసాదరావు ప్రతిపాదించగా మురుకొండ రమేష్ బలపరిచారు. చైర్మన్, ఉపాధ్యక్ష పదవులకు ఒక్కొక్క దరఖాస్తు దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఇరువురు ఎన్నికైనట్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్ శివనాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, ఉపాధ్యక్షులను డైరెక్టర్‌లు పూలమాలలు, బొకేలతో అభినందించారు.



చైర్మన్‌గా ఎన్నికైన మద్దిపట్ల శివరామకృష్ణకు అభినందనలు తెలుపుతున్న డైరెక్టర్‌లు

లావాదేవీలు వంద కోట్లకు పెంచుతాం..

అర్బన్ బ్యాంక్ ద్వారా చిరువ్యాపారుల ఆర్థికాభివృద్ధికి పాటుపడతామని చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ తెలిపారు. వంద కోట్లు వ్యాపార లావాదేవీల స్థాయికి తీసుకెళ్లేందుకు డైరెక్టర్‌ల సహకారంతో కృషి చేస్తానన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా ఏ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందించని విధంగా 9శాతం వడ్డీకి గృహ రుణాలు అందిస్తున్నామన్నారు. కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా బ్యాంకును అభివృద్ధి చేస్తామన్నారు. కొవ్వూరు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అర్బన్ బ్యాంక్ బ్రాంచిలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో యాగంటి శ్రీనివాసరావు, గ్రంధి వీరభద్రస్వామి, మడిపల్లి రామకృష్ణ, ఎస్‌వీఎస్.సుబ్రహ్మణ్య రంగ కృష్ణశాస్త్రి, మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బర్ల శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేత హుందాగా మెలగాలి : ముత్యాల రత్నం

కొవ్వూరు టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నడిరోడ్డుపై కాల్చి చంపాలని బహిరంగ సభలో ప్రతిపక్ష నేత జగన్ వ్యాఖ్యానించడాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం) ఖండించారు. శనివారం కొవ్వూరు విచ్చేసిన వెంకటేశ్వరరావు స్థానిక లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో పాత్రికేయులతో మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్ష నేత జగన్ మాట్లాడిన తీరు అతని స్వభావాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. ఏ పార్టీ వ్యక్తి అయినా సరే వ్యక్తిగత దూషణ చేయడం తగదన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ఉద్రేకపూర్వక వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. ప్రతిపక్ష నేత హుందాగా ఉండాలని ప్రభుత్వం చేస్తున్న తప్పులను బహిర్గతం చేయాలి తప్ప వ్యక్తిగతంగా దూషణ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బ తీయడమేనన్నారు.



సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణకు సన్మానం

నల్లజర్ల : తెలుగు రాష్ట్రం నుంచి సివిల్స్ 3వ ర్యాంక్ సాధించి న గోపాలకృష్ణ నేటి యువతకు ఆదర్శమని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. శనివారం దూబచర్లలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్ల పనుల శంకుస్థాపనకు వచ్చిన ఆయన సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ సన్మాన సభకు వచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, జడ్పీటీసీ కొఠారు అనంతలక్ష్మి, వైస్ ఎంపీపీ ఈడే శ్రీను, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూచిపూడి ఉదయ భాస్కర్ ఉన్నారు.

వెంకయ్యనాయుడు విజయం పట్ల హర్షం

పెరవలి : ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల జాతీయ క్వాయర్ బోర్డు డైరెక్టర్ పెన్మెత్స సుబ్రహ్మణ్యవర్మ హర్షం వ్యక్తం చేశారు. ఆయన విజయం ముందుగా ఊహించినదే అయినప్పటికీ అన్నివర్గాల మద్దతు పలకడం అభినందనీయమన్నారు. ఉన్నత పదవి అలంకరించడం తెలుగు ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. గతంలో జిల్లాలోనూ ఆయన పలు మార్లు పర్యటించి జిల్లా నాయకులందరికీ మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

మరుగుదొడ్లకు డిజిటల్ సర్వే

ఉండ్రాజవరం : వ్యక్తిగత మరుగుదొడ్ల డిజిటల్ ఆన్‌లైన్ సర్వేను శనివారం ఎంపీడీవో బి.వీరాస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి. సూర్యనారాయణరాజు, మండల శానిటేషన్ కోఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ తెలిపారు. 15 గ్రామాల్లో 21 వేలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని వీటిని ఆన్‌లైన్‌లో డిజిటల్ సర్వేలో పొందుపర్చాలని వారు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

మరుగుదొడ్లకు దరఖాస్తులు చేసుకోండి

తాళ్ళపూడి : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వాభిమాన్ ఆంధ్రప్రదేశ్ పథకంలో స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లో ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారు మిగిలి ఉంటే నిర్మాణాలకు చివరి అవకాశం కల్పిస్తున్నామని ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి తెలిపారు. సంబంధిత గ్రామ కార్యదర్శులతో సంప్రదించి నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకుని పునాదులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

15నుంచి సోపానం ఇంటర్వ్యూలు

తాళ్ళపూడి : స్వయం ఉపాధి సోపానం రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 15 నుంచి 31వరకు సంబంధిత బ్యాంకు మేనేజర్లతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో జి.జ్యోతిర్మయి తెలిపారు. 2016-17 సంవత్సరానికి వివిధ కార్పొరేషన్‌లకు దరఖాస్తులు చేసుకుని రుణం పొందని అభ్యర్థుల జాబితాలను రెన్యువల్ చేశామన్నారు. 17-18 రుణాలకు సంబంధించి ఎస్సీలకు 180, ఎస్టీలకు 9, బీసీలకు 91, ఓసీలకు 46, క్రిష్టియన్ మైనార్టీకి-1, ముస్లిం మైనార్టీలకు 14 యూనిట్లకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈనెల 15 నుంచి 31 వరకు సంబంధిత బ్యాంకు మేనేజర్లతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

‘ఏకాగ్రతతో విద్యనభ్యసించాలి’

స్వామీజీ సన్నివాసానంద మహరాజ్

ఉండ్రాజవరం : విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రామకృష్ణ సేవా సమితి (వివేకవాహిని) స్వామీజీ సన్నివాసానంద మహరాజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సూర్యారావు పాలెం ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో విలువలతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచి పేరు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఐ.రాజగోపాల్, సేవా సమితి సభ్యులు కె.గిరీశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్.మల్లేశ్వరరావు, వి.వై.వి.సత్యనారాయణ, వి.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



నాగశ్రీమన్నారాయణ (ఫైల్ ఫోటో)

తాళ్ళపూడి : భర్త కనబడడం లేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెచ్‌సీ మోహనరావు తెలిపారు. తాళ్ళపూడి గ్రామానికి చెందిన పాబోలు నాగశ్రీమన్నారాయణ రాజమహేంద్రవరానికి చెందిన బావమరిది అప్పన సత్తిబాబుకు ఆర్థిక సాయం చేయాలని భార్య గాయత్రిని కోరాడు. కుటుంబ పోషణకు బాధపడుతున్న నేపథ్యంలో ఇతరులకు ఆర్థికసాయం చేయడం కష్టమని భార్య చెప్పడంతో మనస్థాపానికి గురైన భర్త శ్రీమన్నారాయణ గత నెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగిరాలేదన్నారు. బంధువులను, స్నేహితులను ఆరా తీశారని తెలిపారు. తన భర్త ఆచూకీ లభించకపోవడంతో శనివారం స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని హెచ్‌సీ తెలిపారు.

చంద్రన్న బీమా యోజన బాండ్ల పంపిణీ





బాండ్‌లను అందజేస్తున్న నాయకులు, వేలివెన్నులో చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శేషారావు

పెరవలి : చంద్రన్న బీమా యోజన ద్వారా బాధిత కుటుంబాలకు ఆసరా లభిస్తుందని ఎంపీపీ నల్లి శిరీష అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో చంద్రన్న బీమా యోజన బాండ్‌లను పలువురికి అందజేశారు. ఇటీవల కాలంలో మృతి చెందిన 12 మందికి సంబంధించి చంద్రన్న బీమా బాండ్‌లను వారి కుటుంబాలకు అందించారు. వీరిలో 11 మంది సాధారణ మరణం, ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మొత్తంగా రూ.8 లక్షల 30వేలు విలువైన బాండ్‌లను నామినీ కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు, బొడ్డు రామాంజనేయులు, టీడీపీ మండలాధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, ఏపీఎం ఆలపాటి రామకృష్ణ, టీడీపీ నాయకులు శ్రీహరి, షేక్ మీరావలి, మావుళ్ల పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కుల అందజేత

ఉండ్రాజవరం : ప్రభుత్వం చంద్రన్న బీమా ద్వారా నిరుపేదలను ఆదుకుంటుందని నిడదవోలు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.2.4 లక్షల చంద్రన్న బీమా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం ద్వారా ఎంతో మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నట్టు తెలిపారు. లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఏసురత్నం, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

ప్రభుత్వం వృద్ధులకు అందజేస్తున్న పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రభుత్వం ఇటీవల కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను సర్పంచ్ వెంకట సుబ్రహ్మణ్యం శనివారం అందజేశారు. ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు భరోసా కల్పించేందుకు పింఛన్లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సర్పంచ్ వెంకట సుబ్రహ్మణ్యం కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.కిషోర్, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ



తాళ్ళపూడి విజేత హైస్కూల్‌లో వెంకయ్యనాయుడి పేరుతో రచించిన తెలుగు తేజం పుస్తకాలను ఆవిష్కరించిన దృశ్యం

తాళ్ళపూడి : సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ప్రజల మన్నలను పొందుతూ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించనున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు జీవిత చరిత్రను భావితరాలకు చాటి చెప్పడానికి ఉపాధ్యాయుడు జొన్నకూటి ప్రమోద్‌కుమార్ కృషి అభినందనీయమని పత్రికా సంపాదకుడు పరస రాధాకృష్ణ, విజేత హైస్కూల్ కరెస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి కొనియాడారు. శనివారం హైస్కూల్ ఆవరణలో ప్రమోద్‌కుమార్ రచించిన ప్రకాశించిన తెలుగుతేజం ప్రచురణలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కానున్న వెంకయ్య జీవిత చరిత్రను వివరించారు. వెంకయ్యనాయుడు చరిత్రను అందరికీ కానుకగా అందించాలనే లక్ష్యంతో రచించడానికి కృషి చేసిన హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్‌కుమార్‌ను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. రచనకు సహకరించిన రాధాకృష్ణను ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సత్కరించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు.



ర్యాలీ దృశ్యం

తల్లి పాల వారోత్సవాలు

చాగల్లు : తల్లిపాలు ఆరోగ్యకరమని ఎంపీపీ కోడూరి రమామణి అన్నారు. శనివారం చాగల్లులో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం అవగాహన ర్యాలీ జరిగింది. ఎంపీపీ రామామణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోడూరి ప్రసాద్, ఐసీడీఎస్ సీపీవో సత్యవతి, సూపర్‌వైజర్ ఎం.విజయకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ తానుకొండ విల్సన్ బాబు, వెలుగు ఏపీఎం ఎం.రత్నకుమారి, అంగన్‌వాడీలు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలింతలకు, చంటి పిల్లలకు వ్యాక్సిన్లు

పెరవలి : ప్రతినెలా మొదటి శనివారం బాలింతలకు, చంటి పిల్లలకు వ్యాక్సిన్ వేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. శనివారం మండలంలోని ఖండవల్లితో పాటు పరిసర ప్రాంతాలైన లంకమాలపల్లి, గవర్లపాలెం, బొక్కావారి పాలెం ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, పెరవలి పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆయా ప్రాంతాల్లో సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఈ వ్యాక్సిన్ వేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిస్వామి

‘రాజీపడి సమస్యలు పరిష్కరించుకోవాలి’

ఉండ్రాజవరం : ఇరువర్గాలు రాజీపడి సమస్యను పరిష్కరించుకోవడమే ఉత్తమమని ఉండ్రాజవరం న్యాయ సలహా కేంద్రం న్యాయవాది కామన మునిస్వామి అన్నారు. శనివారం ఉండ్రాజవరంలో జరిగిన ఉచిత న్యాయ సలహా కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి సమస్యలపై వినతులు స్వీకరించారు.. ఆస్తులు పంచుకునేటపుడు తప్పనిసరిగా దస్తావేజులు రాసుకుంటే చట్టభద్రత ఉంటుందని అన్నారు. సమావేశంలో మోర్త, పాలంగి, తణుకు, చివటం గ్రామాల నుంచి ప్రజలు వచ్చి న్యాయ సలహాలను అడిగి తెలుసుకున్నారు. పారా లీగల్ వలంటీర్లు ఎం.శ్రీనివాస్, ఎ.రాజుబాబు పాల్గొన్నారు.

సాగులో మెలకువలపై అవగాహన

వేగేశ్వరపురం(తాళ్ళపూడి) : చంద్రన్న రైతు క్షేత్రంలో రైతులంతా పాల్గొని సాగులో మెలకువలను తెలుసుకోవాలని ఏఓ రత్నప్రభ అన్నారు. వేగేశ్వరపురంలో శనివారం చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. వరి నాట్లు వేసే సమయంలోనే వ్యవసాయాధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. క్రమపద్ధతిలో నాట్లు పడకపోతే పచ్చ పురుగు పైరును ఆశిస్తుందన్నారు. చదరపు మీటరుకు ఎన్ని కుదుళ్ళు నాటారో లెక్క కట్టి అందులో నుంచి పది నుంచి ఇరవై శాతం పిలకలను తొలగించాలన్నారు. బెంగాలీ కూలీల నాట్లు పద్ధతులను తమ ప్రాంత కూలీలంతా అనుసరించాలన్నారు. ఉచితంగా కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.

ధనలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

చాగల్లు : సుగర్ ఫ్యాక్టరీకి ఎదురుగా ఉన్న ధనలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రీ వరలక్ష్మి వ్రత పూజా మహోత్సవములు, లక్ష్మీనారాయణ స్వామి వారి కల్యాణ మహో త్సవములు వేడుకగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవా రి ఆలయంలో వేద పండితులతో శ్రీసుదర్శన సహిత శ్రీ ల క్ష్మీనారాయణ హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహు తి జరిగింది. శుక్రవారం రాత్రి అష్టలక్ష్మి కుమారి పూజా మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు కే గున్నేశ్వరరావు గుప్త దంపతులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి...

పెరవలి : శనివారం అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తుంటారు.



ఆర్టీసీ డిపో నుంచి సర్వీసులు పెంచుతాం

ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ వెంకటరామం



నిడదవోలు : నిడదవోలు ఆర్టీసీ డిపో పరిధిలో మరిన్ని రూట్లలో బస్సు సర్వీసులను పెంచనున్నట్లు ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ టేకి వెంకటరామం తెలిపారు. శనివారం నిడదవోలు ఆర్టీసీ డిపోలో వార్షిక తనిఖీకి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. డిపో పరిధిలో ఆర్టీసీ పథకాలపై కల్పిస్తున్న ప్రచారం బాగుందన్నారు. రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ శ్రావణ మాసంలో వివిధ రూట్లలో శుభకార్యాలకు ట్రాఫిక్ పెరగనుందని దీనిని దృష్టిలో ఉంచుకుని బస్సు సర్వీసులను పెంచనున్నామన్నారు. నిడదవోలు పట్టణంతో పాటుగా చుట్టు పక్కల గ్రామాల పరిధిలో ట్రాఫిక్‌ను పరిశీలించామని తెలిపారు. నిడదవోలు నుంచి తణుకు సర్వీసులు పెంచే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డిపో మేనేజర్ సుబ్బారావు ఉన్నారు.

రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

లీడ్ బ్యాంక్ చైర్మన్ పి.సూర్యారావు

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) : 2016-17కు గాను నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి 2017-18కి గాను రుణాలను అందించేందుకు బ్యాంకులు సిద్ధంకావాలని లీడ్ బ్యాంక్ చైర్మన్ పి.సూర్యారావు అన్నారు. సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ సమావేశం ప్రాంగణంలో నిడదవోలు, చాగల్లు, కొవ్వూరు మండలాల బ్యాంకర్ల సమావేశం ఆంధ్రాబ్యాంక్ మేనేజర్, మండల కన్వీనర్ టి.సురేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. జీఎల్‌జీ, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో అలసత్వం పాటించవద్దని ఆయన సూచించారు. డ్వాక్రా గ్రూపుల సమస్యలను పరిష్కరించి రుణాలను అందించడంతోపాటు మొండి బాకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల రుణాల మంజూరు, బకాయిల వసూళ్లపై బ్యాంక్‌ల వారీగా చర్చించారు. డిసెంబరు 31లోపు బ్యాంక్ ఖాతాతో ఆధార్, మొబైల్ నెంబరుతో అనుసంధానం చేసుకోవాలని, లేదంటే ఖాతా రద్దవుతుందని సూర్యారావు వివరించారు. ఈసందర్భంగా పలువురు బ్యాంకర్లు మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు వేస్తున్న సబ్సిడీపై చర్చించారు. కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు, బీసీ కార్పొరేషన్ ఏడీ ప్రమీలారాణి, మూడు మండలాల బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న లీడ్‌బ్యాంకు చైర్మన్ సూర్యారావు


విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న దృశ్యం

ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) : 2015 - 16 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులను శనివారం సత్కరించారు. మండల విద్యాశాఖాధికారి పి.వి.పాపారావు అధ్యక్షతన నిర్వహించిన అవార్డుల సదస్సులో ఆంజనేయులు మాట్లాడుతూ కష్టపడితే ఫలితం వస్తుందన్నారు. ప్రతిభను చాటుకున్న వారంతా ట్రిపుల్ ఐటీ, ఐఐటీ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఎం.రోజాప్రసన్న, సయ్యద్ భాను అక్తరున్, కాయల రామతేజ, కోయి లక్ష్మీ వినీత, మోర్త సంజయ్, మానుపాటి ప్రకాశ్ కుమార్‌లను సన్మానించి ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన విద్యాలయ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

జగన్ దిష్టిబొమ్మ దహనం

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : ఫ్యాక్షనిస్టు పోకడలను వదలకపోతే జగన్‌కు రాష్ట్ర ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతారని టీడీపీ మండలాధ్యక్షుడు మారిశెట్టి వీరవెంకట సత్యనారాయణ అన్నారు. నంద్యాల బహిరంగ సభలో సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సమిశ్రగూడెం వంతెన వద్ద శనివారం ధర్నా నిర్వహించి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నాతో నిడదవోలు, విజ్జేశ్వరం, నిడదవోలు, కానూరు రోడ్డుపై వాహనాలు నిలిచి బారులు తీరాయి. కార్యక్రమంలో తాతిపూడి బాలస్వామి, కైకరపు రత్నం, గజ్జరపు శ్రీను, మద్దుకూరి శ్రీను, మానెం రాంబాబు, దుర్గాప్రసాదు, వెర్రియ్య, దొరయ్య, చంద్రమౌళి, రత్తయ్య, సూర్యారావు, అంబటి వెంకట రమణ, డీవీ, సాల్మన్‌రాజు, రామ్మోహనరావు పాల్గొన్నారు.

నేరము-శిక్ష



మైనర్లకు మోటార్ సైకిళ్లు ఇవ్వవద్దు

కె.నరేంద్ర, ఎస్ఐ, సమిశ్రగూడెం

"మైనర్లకు మోటార్ సైకిళ్లు ఇచ్చేవారిపై, నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం. కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీటు బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలి.. డ్రైవింగ్ సమయంలో వాహనాల వెంట రికార్డులతో పాటు లైసెన్స్‌ను ఉంచుకోవాలి. త్రిబుల్ రైడింగు, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే చర్యలు తప్పవు.. ఆటోలను నిర్ణయించిన ప్రదేశంలోనే నిలుపుదల చేసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపవద్దు.. నిబంధనలు అతిక్రమించినవారిపై వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం."

● నిడదవోలు రూరల్

పట్టణ ప్రజలు మొక్కలు నాటాలి

నిడదవోలు : పట్టణంలో మొక్కలు పెంచేందుకు వాతావరణం అనుకూలంగా ఉన్నందున ప్రజలు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి స్వచ్ఛ నిడదవోలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

నిడదవోలు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.వి.ఎస్.వర్మ అన్నారు. శనివారం నిడదవోలులోని దీనదయాళ్ ఉపాధ్యాయ శత జయంతి సందర్భంగా మొక్కల పంపిణీని చేపట్టారు. బీజేపీ కార్యవర్గ సభ్యుడు వర్మ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యానికి మొక్కలు ఎంతో ముఖ్యమని అన్నారు. యువ మోర్చ అధ్యక్షుడు యర్రా సాయికృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కారక్రమంలో జిల్లా యువ మోర్చ అధ్యక్షులు మల్లిన రాధాకృష్ణ, కొండలరావు, సుంకర నరసింహం, నల్లూరి ప్రభాకర రావు, గొన్నాబత్తుల బాబీ, కంచుమర్తి రాజారావు, గెడ్డపల్లి శ్రీను పాల్గొన్నారు.

వైసీపీ 8వ వార్డు కమిటీ నియామకం

నిడదవోలు : నిడదవోలులోని 8వ వార్డు వైసీపీ కమిటీని పట్టణాధ్యక్షుడు మద్దిపాటి ఫణీంద్ర ప్రకటించారు. వార్డు అధ్యక్షుడిగా తుట్టగుంట సూర్యనారాయణ, కార్యదర్శిగా మహ్మద్ మస్తాన్ షరీఫ్, ట్రెజరర్‌గా దువ్వూరి ఫణి కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గాజుల రంగారా వు, గోపిరెడ్డి శ్రీనివాస్, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ చాన్‌బాషా, పెంటపాటి ప్రసాద్, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, ముంగడ కృపానందం, మస్తాన్ వలి, కొయ్యే సుభాష్ చంద్రబోస్, మద్దుకూరి శ్రీనివాస్, ఎం.డి. ఇంతియాజ్ పాల్గొన్నారు.


వైసీపీ నూతన కమిటీకి నియామక పత్రం ఇస్తున్న దృశ్యం


క్రీడాకారిణి హిమను సన్మానిస్తున్న రోటరీ సభ్యులు

క్రీడాకారిణికి రోటరీ సభ్యుల సన్మానం

నిడదవోలు : అంతర్జాతీయ క్రీడాకారిణి బండి హిమ కల్యాణి పట్టుదల అకుంఠిత దీక్షతో పోలియో మహమ్మారిని జయించి అందరికీ ఆదర్శంగా నిలిచిందని రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు కూచిపూడి వీర వెంకట రామారావు అన్నారు.శనివారం నిడదవోలులోని లింగంపల్లిలో బండి హిమ కల్యాణిని రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు కూచిపూడి వీర వెంకట రామారావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా వీల్‌చైర్ బాస్కెట్ బాల్ టోర్నమెంటులో ఇండోనేషియాలో పాల్గొని దేశానికి కాంస్య పతాకం సాధించడంలో బండి హిమ కల్యాణి ముఖ్య భూమిక పోషించడం అభినందనీయమన్నారు. హిమను ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులు వేణు గోపాలకృష్ణ, నాగమణిని అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి వి.డి.గంగాధరరావు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి వెంకట్రావు, చింతల కిషోర్, బి.ఎన్.వి.ప్రసాదరావు, ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, కొండేపాటి రామకృష్ణ, పాతూరి నాగేశ్వరరావు, ఎస్.వి.వి. సత్యనారాయణ, బండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం షాపు ఏర్పాటుపై కమిషనర్‌కు ఫిర్యాదు

నిడదవోలు : నిడదవోలులోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మద్యం షాపు ఏర్పాటు సరికాదని పట్టణ సంక్షేమ సంఘం పేర్కొంది.. షాపు ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయాలేదా.. అనేవిషయాన్ని పరిశీలించాలని మునిసిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి ఇచ్చినవారిలో జువ్వల రాంబాబు, గండి శ్రీనివాసరావు, గండి రామకృష్ణ, టి.శ్రీను, యు.శ్రీను, టి.ఫ్రాన్సిస్ రాజు పాల్గొన్నారు.

18న కోటసత్తెమ్మకు వరలక్ష్మి వ్రతం

నిడదవోలు : తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రావణ చండీ హోమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారిణి పాతూరి లోకేశ్వరి తెలిపారు. ఈ నెల 18న దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నామని ఇందుకు సంబంధించిన దరఖాస్తులు కౌంటర్ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదానం

నిడదవోలు : నిడదవోలులోని బసివిరెడ్డిపేటలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రావణమాసం సందర్భంగా దాతలు విత్తంశెట్టి వరప్రసాద్, లక్ష్మి, జ్యోతి, మురళీధర్ ఆర్థిక సాయంతో అన్నసమారాధన నిర్వహించినట్టు ఆలయ కమిటీ బి.జయచంద్రారెడ్డి, కె.నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో పూసల అబ్బులు, కర్తా జగదీష్, త్రిమూర్తులు, కె. సత్యనారాయణ పాల్గొన్నారు.


అన్న సంతర్పణ నిర్వహిస్తున్న దృశ్యం

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	నక్షత్రం
గణపతి	గౌతమ్‌నంద
రాధాకృష్ణ	ఫిదా



నేరము శిక్ష



దొంగతనం చేస్తే 379 సెక్షన్ ప్రకారం మూడేళ్ల జైలు

పి.శ్రీనివాస్
న్యాయవాది, నరసాపురం

దొంగతనం కేసులో 379 సెక్షన్ ప్రకారం మూడేళ్ల పాటు శిక్ష పడుతుంది. ఒక్కొక్కసారి దొంగత తీవ్రతను బట్టి జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు. దొంగతనానికి పాల్పడిన వారు రాజీ చేసుకునే అవకాశం ఉండదు. దీంతో పాటు బెయిల్ ఇవ్వడం జరగదు. ఈ కేసును మెజిస్ట్రేట్ ద్వారా విచారించబడుతుంది. దొంగిలించిన అస్తుల ప్రకారం అతనికి జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుంది.

● నరసాపురం రూరల్

వ్యవసాయ శాఖ ఏడీఈగా సుబ్బారావు



వై. సుబ్బారావు

నరసాపురం టౌన్ : వ్యవసాయ శాఖ ఏడీఈగా వై సుబ్బారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏలూరు రైతు శిక్షణ కేంద్రంలో ఏవోగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఏడీఈగా కొనసాగుతున్న డాక్టర్ రామ్మోహన్‌రావు కొవ్వూరుకు బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఏడీఈ సుబ్బారావును ఏవో డాక్టర్ రహీమ్, ఏఈవోలు లక్ష్మీనారాయణ, రేష్మి, తేజ, లక్ష్మి తదితరులు అభినందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
రాజరాజేశ్వరి	మాయామాల్
కనకదుర్గ	ఫిదా

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఫిదా
శ్రీదేవి జానకి మినీ	గౌతమ్‌నంద



భవనాలకే విపత్తు

- శిథిలావస్థకు చేరిన తుఫాన్ భవనాలు
- అక్కరకు రాని కొత్త భవనాలు

లక్ష్మణేశ్వరంలో తుఫాన్ భవన నిర్మాణం

నరసాపురం టౌన్ : వాయుగుండం, తుఫాన్‌లు వచ్చాయంటే చాలు తీర ప్రాంత గ్రామాలు అల్లాడిపోతాయి. ఏ క్షణంలో ఏ విపత్తు వస్తుందోనన్న భయంతో ప్రజలు వణికిపోతారు. అత్యవసర సమయాల్లో తలదాచుకునేందుకు సరైన రక్షణ భవనాలు లేక భయాందోళన చెందుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం తీర ప్రాంతాలకు తాత్కాలిక భవనాలు నిర్మించింది. అయితే సరైన నిర్వహణ లేక చాలా భవనాలు శిథిలవస్థకు చేరాయి. కొన్ని తుఫాన్ భవనాలు నిరుపయోగంగా మారితే , మరికొన్ని భవనాలు అక్కరకు రాని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో సముద్ర తీరం వెంబడి సుమారు 12 గ్రామాలు ఉన్నాయి. సుమారు 50 వేల మంది జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామాల్లో దశాబ్దాల కిందట నిర్మించిన భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయి. వేములదీవి, కాపులగొడప, చిన్నలంక, ధర్భరేవు, పసలదీవి, తూర్పుతాళ్ళు తదితర గ్రామాల్లో భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వీటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు రెండేళ్ల కిందట శంకుస్థాపనలు చేశారు. అప్పటి నుంచి పనులు ముందుకు సాగుతూనే ఉన్నాయి. లక్ష్మణేశ్వరం, పసలదీవి గ్రామాల్లో రూ. 6 కోట్లతో కొత్త భవనాలు నిర్మించారు. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో ఎక్కువగా వాయుగుండాలు, తుఫాన్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చేపట్టిన కొత్త భవన నిర్మాణ పనుల్ని వేగవంతం చేసి పూర్తి చేసి తీర ప్రాంత ప్రజలకు రక్షణ భవనాలు ఏర్పాటు చేయాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అభివృద్ధిపై చర్చకు వైసీపీ సిద్ధమా ?

మాజీ ఎమ్మెల్యే ముదునూరి విమర్శలకు టీడీపీ కౌంటర్

నరసాపురం టౌన్ : గత మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రచారం తప్ప ఎటువంటి అభివృద్ధి లేదని వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేసిన విమర్శలకు టీడీపీ తీవ్రంగా స్పందించింది. శనివారం మున్సిపల్ అతిథి గృహంలో పార్టీ నాయకులు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ? అంటూ సవాల్ చేశారు. వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు అధికారి అనంతరామారావు, తిరుమాని శశిదేవి, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు రూ.300 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. సబ్‌ప్లాన్ నిధులతో దళిత వాడల్లో సీసీ రహదార్లు డ్రెయిన్లు నిర్మించిన ఘనత కూడా పార్టీకే దక్కిందన్నారు. వీటిని గమనించకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. నంద్యాల ఎన్నికల్లో ఓటర్లు టీడీపీకే పట్టం కడతారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, జి. సతీష్, నాట్న నరేష్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగపర్చుకోండి

ఎమ్మెల్యే మాధవనాయుడు



లబ్ధిదారుడికి ఆటోను అందిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం టౌన్: చిన్న చిన్న వ్యాపారుల కోసం ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తున్న బ్యాంకు రుణాలను లబ్ధిదారులు సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని పొన్నపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఆటోను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు రుణాలను కార్పొరేషన్ల ద్వారా అందిస్తుందన్నారు. తీసుకున్న బ్యాంకు రుణాలను సద్వినియోగించుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. కార్యక్రమంలో వీసీ పొన్నాల నాగబాబు, బర్రె ప్రసాద్, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, కొల్లు పెద్దిరాజు, కొపనాతి కృష్ణ, నాట్నా నరేష్, మల్లాడి మూర్తి, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆదిత్య విద్యార్థులు

ఘనంగా స్నేహితుల దినోత్సవం

నరసాపురం టౌన్: పట్టణంలోని ఆదిత్య స్కూల్లో శనివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్నేహభావం, సమైక్యత, సౌభ్రాతృత్వం చాటి చెబుతూ విద్యార్థులు పలువురికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాధవనాయుడుతో పాటు ఎంఈవో పుష్పరాజ్యం, తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పారిశుధ్య కార్మికులు, వ్యాపారులకు పుష్పగుచ్ఛాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కె. రాఘవరెడ్డి మాట్లాడుతూ పవిత్రభావానికి పరస్పర సహకారానికి స్నేహం తొలి మెట్టన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కే ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు

నరసాపురం టౌన్ : ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు అరాచక పాలన సాగుతుందని, త్వరలో ఈ పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారని వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆరోపించారు. శనివారం పట్టణంలోని 1వ వార్డులో 'అన్న వస్తున్నాడు' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నాయకులు పీడీ రాజు, బర్రె శంకర్, సాయినాధ్ ప్రసాద్, నల్లిమిల్లి జోసఫ్, వైకెఎస్, పాలంకి ప్రసాద్, కామన బుజ్జీ, దొండపాటి స్వాములు, దొంగ మురళి, కడలిపెద్దిరాజు, రుద్దరాజు పెద్దిరాజు, సఖినేటిపల్లి సురేష్ పాల్గొన్నారు.

అభిమానులు సేవల్లో ముందుండాలి

చిరు, పవన్ రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షుడు రామకృష్ణ



యూత్ కమిటీ అధ్యక్షులకు సర్టిఫికెట్లు అందిస్తున్న రామకృష్ణ

నరసాపురం టౌన్: సామాజిక సేవా కార్యక్రమాల్లో అభిమానులు ముందుండాలని చిరు, పవన్ రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షుడు కటకం రామకృష్ణ అన్నారు. శనివారం తెలగ కల్యాణ మండపంలో నూతన పట్టణ అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రక్త, నేత్రదానాలతో పాటు మొక్కలు నాటడం, వైద్య శిబిరాల నిర్వహణ, అంటురోగాలపై ప్రచారం వంటి కార్యక్రమాలను అభిమానులు చేపట్టాలని సూచించారు.

కొత్త కమిటీ ఎన్నిక

చిరు, పవన్ యూత్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా యాదంరెడ్డి సుబ్బారావు నియమితులయ్యారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షుడిగా కర్నేని లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా బోయిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి సాంబ, కె.శ్రీనివాస్, కార్యదర్శి కూనపరెడ్డి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అడ్డాల రమేష్, కోశాధికారిగా జక్కం చిన్నా, సభ్యులుగా వి.సతీష్, పి.దినేష్, పి.లక్ష్మీనారా యణ, జి.మారుతి, వీవీ దాస్, రమేష్‌బాబు, కాంతారావు, ఫణి, ఆదిశంకర్‌లు నియమితుల య్యారు. వీరందరి చేత ప్రమాణస్వీకారాలు చేయించి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో చిరు అభిమానులు కోపల్లి శ్రీను, పులపర్తి ప్రతాప్, దివి సత్యన్, కొండేటి నాగశ్రీను, చెన్నంశెట్టి నాగు, బళ్ళ సత్య, లింగం, కోటి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నేరము శిక్ష



సారా తయారీ, అమ్మకం నేరం

బి. సుందర రామ్మూర్తి,
న్యాయవాది, పాలకొల్లు

ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం సారా తయారీ, అమ్మడం నేరం. ఈ నేరానికి పాల్పడితే ఎక్సైజ్ చట్టం 7 (ఎ) ప్రకారం కేసు నమోదు చేస్తారు. దర్యాప్తు అనంతరం నేరం రుజువు అయితే మూడేళ్ళ వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అదే విధంగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా విదేశీ మద్యం ఉంచటం కూడా నేరమే. ఇటువంటి వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తారు.

● పాలకొల్లు అర్బన్

'ఆదిత్య' విద్యార్థులకు ఇన్‌స్పైర్ అవార్డులు

పాలకొల్లు: కేంద్ర ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా ప్రకటించే మెరిట్ స్కాలర్ షిప్ (ఇన్‌స్పైర్)కు ఆదిత్య జూనియర్ కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు ఎంపిక అయినట్టు కళాశాల డైరెక్టర్ ఎస్ వి రామవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థుల్లో ఒక్కొక్కరికి రూ. 80 వేల రూపాయలు చొప్పున 5 సంవత్సరాలపాటు అందుతుందని రాఘవ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను డైరెక్టర్ ఎస్‌వి రాఘవ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి వాసు బాబు, ప్రిన్సిపాల్ ఎస్‌వి గణేష్ రెడ్డి అభినందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు	: 99854 11548
పాలకొల్లు అర్బన్	: 97053 46813
పాలకొల్లు టౌన్	: 9966374187
పాలకొల్లు రూరల్	: 92485 25459
యలమంచిలి	: 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	దర్శకుడు
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

చినుకు పడితే నరకమే..



రామారావు పేట కొత్తకాలనీలో అధ్వానంగా ఉన్న గ్రావెల్ రోడ్డు

అధ్వానంగా రామారావుపేట కొత్తకాలనీ రోడ్డు

సీసీ రోడ్డు నిర్మాణానికి వినతి

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని రామారావుపేట కొత్త కాలనీలో రహదారులు అధ్వానంగా మారాయి. ఈ కాలనీ ఏర్పడి సుమారు 10 ఏళ్ళకు పైగా అయింది. సుమారు 300 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. కాలనీ రోడ్డు గ్రావెల్‌తో వేయడంతో చిన్నపాటి వర్షాలకు బురదమయంగా మారిపోతున్నాయి. రోడ్లపై వెళ్ళాలంటేనే ఇబ్బందిగా ఉంటోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అన్ని వార్డుల్లోనూ సీసీ రహదారులు నిర్మిస్తున్నప్పటికీ తమ కాలనీ విషయంలో అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడం విచారకరమని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై రావడం అంటే సాహసమేనని, తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ కాలనీ విషయంపై స్పందించి, సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కాపు నాయకుల వినూత్న నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

పాలకొల్లు అర్బన్: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకు ప్రభుత్వం అనుమతినివ్వాలని కోరుతూ స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో శనివారం శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల బండి కాడిని మోస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కాపు నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలని, కాపు నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. బీసీ జాబితాలో చేర్చి కాపులకు న్యాయం చేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మాత్రమే తాము పోరాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాపు నేతలు జక్కంపూడి కుమార్, వంగా నరసింహారావు, బోణం మునసబు, మోపిదేవి అప్పారావు, అనిశెట్టి సుబ్బరాజు, మైగాపుల రాంబాబు, యాతం బ్రదర్స్, యాళ్ళ చిన్న, గుణ్ణం సురేష్, యాదంరెడ్డి అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు పులపర్తికి డాక్టరేట్



పులపర్తి సత్యనారాయణ

పాలకొల్లు: పాలకొల్లు పట్టణానికి చెందిన అధ్యాపకుడు పీవైవీ సత్యనారాయణకు ఆంధ్రా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా సత్యనారాయణ శనివారం విలేకర్లతో మాట్లాడుతూ తాను భీమవరంలోని డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నానని, 2011 నుంచి 2015 వరకూ తాను కొల్లేరు మంచినీటి సరస్సు, ఆవాస, మత్స్య సంపద, వైవిధ్యం అన్న అంశంపై పరిశోధనలు చేసినందుకుగాను యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రకటించిందన్నారు. ప్రొఫెసర్ పీఎస్ రాజశేఖర్ పర్యవేక్షణలో ఈ పరిశోధన కొనసాగించానని తెలిపారు.

మోసగించారంటూ ఫిర్యాదు

పాలకొల్లు అర్బన్: రెండు కిడ్నీలు చెడిపోవడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న తన వద్దకు వచ్చి సహాయం అందిస్తానని, వీడియోలు తీసుకుని సోషల్ మీడియా ద్వారా సొమ్ములు వసూలు చేసిన వ్యక్తిపై శనివారం పట్టణ సిఐ బి కృష్ణకుమార్‌కు లక్ష్మణేశ్వరంకు చెందిన కేతా అశోక్ ఫిర్యాదు చేశారు. దీనిపై అశోక్ మాట్లాడుతూ వీడియోలు సోషల్ మీడియాలో పెట్టి సొమ్ములు వసూలు చేసినట్టు తనకు సమాచారం రావడంతో తాను ప్రశ్నించగా రూ. 10వేలు ఇచ్చారని, అయితే తనపేరుమీద వచ్చిన మిగిలిన సొమ్ములు ఏమైందీ తెలియదని అశోక్ చెప్పారు. దీనిపై సీఐ మాట్లాడుతూ ఫిర్యాదు స్వీకరించామని, దర్యాప్తు చేసి, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పీఎంఏవై లబ్ధిదారులకు తగ్గనున్న భారం



సమావేశంలో మాట్లాడుతున్న టిడ్కో ఇంజనీరు రామకృష్ణ

టిడ్కో ఇంజనీరు సిహెచ్ రామకృష్ణ

పాలకొల్లు టౌన్: పట్టణంలో హౌస్ ఫర్ ఆల్ (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) పథకంలో భాగంగా ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గనున్నట్లు టిడ్కో ఇంజనీరు సిహెచ్ రామకృష్ణ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా వేసిన అంచనాలు మేరకు గృహ నిర్మాణ సామగ్రి ధరలు అధికంగా ఉన్నాయని అయితే ఈ కాలనీల్లో ఏర్పాటుచేయనున్న రహదారులు, డ్రైయినేజీలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కలిపి ఉండటంతో ఈ ధరలు అధికంగా ఉన్నాయని, దీనిపై ప్రభుత్వం ఆ ధరలను తగ్గించడంతో లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గనున్నదని ఆయన తెలిపారు. ముందుగా వేసిన అంచనా మేరకు 300 చదరపు అడుగుల ఇంటికి రూ. 3.52లక్షలు, 365 చదరపు అడుగుల ఇంటికి రూ. 4.38లక్షలు, 435 చదరపు అడుగుల ఇంటికి రూ. 5.16లక్షలు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, అయితే ప్రభుత్వమే మౌలిక సదుపాయాలు భరించడానికి నిర్ణయించడంతో కొంతమేర భారం తగ్గనుందని ఆయన వివరించారు. ఆ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఈనెల 15వ తేదీ లోగా పురపాలక సంఘ కమీషనర్ పేరున డీడీలు తీసి అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జి పాపారావు, ఏఈ శుభాకరరావు, కమీషనర్ ఎ రామ్మోహన్‌రావు, చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా వినియోగదారుల సమావేశం

పాలకొల్లు అర్బన్: జిలా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం గం. 11లకు ఏలూరులోని పెన్షనర్ల భవనంలో జిల్లా వినియోగదారుల మండలి సమావేశం ఏర్పాటుచేసినట్టు ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల వీరాస్వామి నాయుడు (బాబూరావు) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు తమ, తమ ఐడి కార్డులతో సమావేశానికి విచ్చేయవలసిందిగా బాబూరావు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్లేట్లు పంపిణీ



భోజన పేట్లు, పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

వసుధా ఫౌండేషన్, దాతల వితరణ

పాలకొల్లు అర్బన్: బ్రాడీపేటలోని ఏవీఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సమకూర్చిన నోటు పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హెచ్ఎం ఆర్ విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ పి. బుద్ధరాజు మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్య రంగాల్లో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇటువంటి సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేయాలన్నారు.

అదేవిధంగా వార్డుకు చెందిన వాకాడ తాతయ్య జ్ఞాపకార్థం భార్య సూర్యకాంతం విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో వాకాడ సత్యనారాయణ, పి మురళీకృష్ణ, ఎం. సురేష్, పిఎస్ఎ స్వామి, ఆర్ దీపిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరగపర్రు బాధిత కుటుంబాలన్నింటికీ...

రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

పాలకొల్లు టౌన్: గరగపర్రులో 360 దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన సంఘటనలో బాధిత కుటుంబాలన్నింటికి రూ. 1లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గరగపర్రు దళిత ప్రజా ఉద్యమ సంఘీభావ పోరాట కమిటి కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజ్‌గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై గత నెల 24వ తేదిన గరగపర్రు వచ్చిన రాష్ట్ర మంత్రులు జవహర్, నక్కా ఆనందబాబు, పితాని సత్యనారాయణ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, దళిత పేటలో అందరూ సమక్షంలో ప్రతి కుటుంబానికి రూ. 1 లక్ష ఇస్తామని వాగ్దానం చేశారని ఇప్పుడు మాట మారుస్తూ 250 మందికి మాత్రమే రూ. 2.05 కోట్లు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేయడం అన్యాయమని తెల్లరేషన్ కార్డులు ఉన్నవారికే ఎక్స్‌గ్రేషియా ఇస్తామనడం సబబు కాదని, అందరికీ ఎక్స్‌గ్రేషియా చెల్లించకుంటే ఉద్యమాన్ని దళితులతో ఉధృతం చేస్తామని రాజ్‌గోపాల్ హెచ్చరించారు.


కేపీపాలెం సామూహిక సీమంతాల్లో పాల్గొన్న గర్భిణులు

బాలామృతం పంపిణీ

మొగల్తూరు : గర్భిణులకు, బాలింతలకు బాలామృతాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.హైమావతి పంపిణీ చేశారు. శనివారం కేపీపాలెం సౌత్ పంచాయతీ యాళ్ళవారి మెరకలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు , బాలింతలు అంగన్‌వాడీ సిబ్బంది సూచించే అంశాలు పరిగణనలోకి తీసుకుని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

సర్పంచ్ చేగొండి రవి శంకర్

యలమంచిలి: దొడ్డిపట్ల సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగొండి రవి శంకర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు పోతపాలు పడితే అనారోగ్యాలకు గురవుతారని, తల్లిపాలే బిడ్డలకు పట్టడం అన్ని విధాలా శ్రేయస్కరం అని అన్నారు. వారోత్సవాలు నిర్వహించి అవగాహన పరచడం ఎంతో అభినందనీయమని రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేగొండి సూర్య శ్రీనివాస్, ఏఎన్ఎం వసంత, హెచ్ఎం గోటేటి రామలింగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్ వాడీలు వి పద్మశ్రీ, తదితరులుపాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మొగల్తూరు: స్థానిక కేతకీపుర సామ్రాజ్య భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు పవన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు తలనీలాలు అర్పించారు.

పారదర్శకంగా మరుగుదొడ్ల సర్వే చేయాలి

ఎంపీడీవో రమాదేవి

మొగల్తూరు : గ్రామాల్లో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో పి.రమాదేవి ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అంగన్‌వాడీ వర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్మించిన మరుగుదొడ్లను వినియోగిస్తున్నారా ! లేదా అన్ని ఇళ్లలకు మరుగుదొడ్లు ఉన్నాయా లేదా అనే విషయాలు గుర్తించాలన్నారు. మీ సర్వే తరువాత మరో నాలుగు సర్వే బృందాలు తనిఖీ చేస్తాయని ఆమె వివరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక హారతులు

పాలకొల్లు రూరల్: మండలంలోని సగంచెరువు కోదండరామాలయం ఆవరణలో శుక్రవారం రాత్రి వరలక్ష్మీ దేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి మాట్లాడుతూ సౌభాగ్యాలను, సిరి సంపదలను, ఆయుః రారోగ్యాలను ప్రసాదించే వరలక్ష్మీదేవి పూజలు చేయడం సంప్రదాయం అని అన్నారు. ఈ సందర్భంగా సామూహిక హారతిని ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల అనంత లక్ష్మీ, గుడాల చిన నాగేశ్వరరావు, పెద నాగేశ్వరరావు, పంపన లక్ష్మీనారాయణ, బి బాల సుబ్రహ్మణ్యం, ఎస్ రామకృష్ణ, జగన్నాధరావు, గుత్తుల మారెమ్మ, ఫౌడేషన్ మండల ధర్మప్రచారక్ కెవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



గతంలో వేసిన మార్కింగ్ చూపుతున్న గ్రామస్థులు, వంకరుగా చేపట్టిన డ్రైయినేజ్ నిర్మాణం

గుర్తించిన స్థలాలు వదిలేస్తే ఎలా ?

జాతీయ రహదారి విస్తరణలో అవకతవకలు
ముత్యాలపల్లి గ్రామస్థుల ఆరోపణ

మొగల్తూరు: జాతీయ రహదారి విస్తరణలో అవకతవకలు జరుగుతున్నాయంటూ ముత్యాలపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 216 జాతీయ రహదారి మండలంలోని ముత్యాలపల్లి గ్రామం మీదుగా విస్తరించడంతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. దీనిలో భాగంగా రహదారిలో ప్రభుత్వ స్థలం ఉంటే ఆ స్థలాన్ని వదిలేసి ప్రైవేట్ స్థలానికి మార్కింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, భూ సేకరణ అధికారులకు విన్నవించుకున్నామని వారు రీ-సర్వేకు ఆదేశించడంతో అవకతవకలు జరిగిన విషయాన్ని గుర్తించారన్నారు. గ్రామంలో చేపట్టిన డ్రైయినేజీ వంకరుగా వెళుతోందని అధికారులు గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామస్థులు దొంగ వెంకటేశ్వర్లు, బర్రి నాగేశ్వరరావు, కొలా మోహన్, దొంగ ప్రసాద్, గంగాజలం, ధర్మరాజు, శ్రీను, సత్యనారాయణ, కొల్లాటి సూర్యనారాయణ కోరుతున్నారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

జెడ్‌పిటిసి కోడి విజయలక్ష్మి

పాలకొల్లు రూరల్: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దితే సమాజం అభివృద్ధి చెందుతుందని జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఆరట్లకట్ట జడ్పీ పాఠశాలలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజాన్ని ఉన్నతిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. ఎక్కువగా పేద, మధ్యతరగతి విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారని వారి ఉన్నతి కోసం ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, బీజేపీ నాయకుడు సరిళ్ళ రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న జెడ్‌పిటిసి కోడి విజయలక్ష్మి, ఎంపిపి పెన్మెత్స శ్రీదేవి

చెక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

పాలకొల్లు అర్బన్: చెక్కా ఫౌండేషన్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో స్థానిక అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో శనివారం స్వామివార్లు, ఆండాళ్ళమ్మ ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదికపై ఉంచి పూజా కార్యక్రమాలను నిరహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యవర్గ అధ్యక్షుడు చెక్కా పురుషోత్తం మాట్లాడుతూ తన తల్లి అనసూయమ్మ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి సూర్యనారాయణ పేరుతో ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆలయ అర్చకులు కరి వెంకట శ్రీనివాసాచార్యస్వామికి శ్రీమన్నారాయణ రామానుజ పురస్కారం అందించి, శ్రీనివాసాచార్య స్వామి దంపతులను సత్కరించారు. అదే విధంగా ఆధ్యాత్మికవేత్తలు బంగారు వెంకట మాణిక్యాలరావు, చెక్కా ప్రభాకరరావుకు కైంకర్యశ్రీ పురస్కారాలు, ప్రవచన శిరోమణి పురస్కారాలను మాచేపల్లి నాగ అన్నపూర్ణ, మాజేటి సూర్యభవానిలకు మాజేటి శివరామ్ (రాంబాబు)కు సేవా తత్పరులు పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి చెక్కా కామేశ్వరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కళావేదిక తర్వాతే మండపం నిర్మించాలి

మొగల్తూరు : ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో తొలగించిన కళావేదిక నిర్మాణం పూర్తయిన తరువాతే అనివిటి మండపం నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇటీవల అనివిటి మండపం నిర్మాణానికి రూ.63 లక్షలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు భూమి పూజ చేసి పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టరు సిద్ధమయ్యారు. దీనికి అనుగుణంగా దేవాదాయశాఖ అధికారులు దుర్గేష్, ఎన్.నెహ్రూ కొలతలు కొలుస్తుండగా గ్రామస్థులు పనులు నిర్మాణం ప్రస్తుతానికి నిలిపివేయాలన్నారు. గతంలో ఉండే కళావేదికను తొలగించినందున ఆవేదిక నిర్మించిన తరువాతే అనివిటి మండపం నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం డీఈ దుర్గేష్ మాట్లాడుతూ దేవాదాయశాఖ అనుమతి ఇచ్చినందున అనివిటి మండపం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామస్థుల అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ దాసరి అమ్మాజీ బాబి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


అనివిటి మండపానికి కొలతలు కొలుస్తున్న డీఈ దుర్గేష్ తదితరులు

నేడు కాపు వివాహ పరిచయ వేదిక

నరసాపురం : పట్టణంలోని తెలగ కల్యాణ మండపంలో పట్టణ కాపు సంఘం ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి బాబ్జి, పరిచయ వేదిక కన్వీనర్లు గన్నాబత్తుల శివాజీ, రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. వధూవరుల బయోడేటా, రెండు ఫొటోలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పరిచయ వేదిక ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని నరసాపురం నియోజకవర్గ పరిధిలోని కాపు సోదరులు వినియోగించుకోవాలని వారు కోరారు.

గ్రంథాలయ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం శాఖ గ్రంథాలయం నూతన అభివృద్ధి కమిటీ, రీడర్స్ ఫోరమ్ సభ్యుల ఎన్నికను శనివారం నిర్వహించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కూచిపూడి రమేష్‌చౌదరి, కొండేపాటి రామకృష్ణ, కోశాధికారిగా నల్లూరి కృష్ణమోహన్, అడ్వైజర్‌గా పసుపులేటి సూర్యచంద్రరావు, ఉపాధ్యక్షుడిగా కుందుల శ్రీను, రీడర్స్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులుగా కూచిపూడి వెంకట భాస్కర రావు, ఉండవల్లి సురేష్, కోశాధికారిగా ఎంఎల్ఎస్ మణి పవన్, అడ్వైజర్‌గా సోదెం క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షుడిగా ఎన్. నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు.

నేరము-శిక్ష



ఆడపిల్లలను వేధిస్తే నిర్భయ చట్టం కింద కేసు

ఎస్ఐ కె.శ్రీహరిరావు, పోలవరం

మహిళలను, ఆడపిల్లలను వేధిస్తే నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేస్తాం. నిర్భయ యాక్ట్ 354 ఏ, బీ, సీ ప్రకారం శిక్ష ఖరారు అయితే 3 నుంచి 10 సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంది. వరకట్న వేధింపులకు గురిచేస్తే సెక్షన్ 498 ఏ ప్రకారం గృహ హింస కింద కేసు నమోదు చేసి ఏడు సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంది. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు.

● పోలవరం

అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు

జీలుగుమిల్లి : మహిళపై అత్యాచార యత్నానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.చెన్నారావు శనివారం తెలిపారు. దర్భగూడెం గ్రామానికి చెందిన దాసరి గాంధీ (31) తన ఇంటి సమీపంలో ఉన్న మహిళ (28)పై గురువారం రాత్రి తొమ్మిది గంటలకు అత్యాచారం చేయబోయాడు. దీంతో మహిళ కేకలు వేయటంతో అతడు పరారయ్యాడు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

భూముల కొనుగోలుపై సీబీఐ విచారణ చేయాలి

బుట్టాయగూడెం : ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో 1/70 చట్టం భములను కొనుగోలు చేసిన అధికారులపై సీబీఐ విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ మూడు మం డలాల్లో సుమారు 57 వేల ఎకరాల 1/70 చట్టం భూములను గిరిజనేతరులు అక్రమంగా సాగు చేస్తున్నారని, గిరిజనులు 10 వేల ఎకరాల భూములపై పది సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూ సాగు చేస్తున్నారని, ఈ భూములను గిరిజనేతరులు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసమని ప్రభుత్వానికి భూములు అమ్మి డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. బుట్టాయగూడెం, దొరమామిడి గ్రామాల్లో సుమారు 18 వందల ఎకరాల భూములను గిరిజనేతరుల నుంచి కొనుగోలు చేశారని, ఈ భూములు ప్రభుత్వ భూములగా రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యాయన్నారు.

అర్హులందరికీ గృహాలు మంజూరు

ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్



సింగరాయపాలెంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

బుట్టాయగూడెం : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం గృహాలను మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ రూరల్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో 2016-2017, 2017-2018 సంవత్సరానికి గాను మండలంలో 594 గృహాలను ప్రభుత్వం మంజూరు చేయగా లబ్ధిదారులకు వాటి పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. నూతనంగా 125 మందికి పింఛన్లు మంజూరుకాగా వాటిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ పేద కుంటుబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని, పథకాల మంజూరులో అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆదేశించామని అన్నారు. పార్టీ వారికే సంక్షేమ పథకాలను అందజేస్తున్నారనడంలో వాస్తవం లేదని, పథకాల మంజూరులో అర్హులకే పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం గృహాలను మంజూరు చేయడం లేదని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, అటువంటి వాటిని నమ్మవద్దనిన్నారు. మండలంలో ఐదు వేల మందికి పింఛన్లు ఇస్తుండగా మరో 125 మందికి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందన్నారు. గృహాల మంజూరులో ఆలస్యానికి కారణం లబ్ధిదారుల ఎంపిక అన్నారు. పథకాలు అందవని పేదలు అధైర్యపడవద్దని, దరఖాస్తు చేసిన వారందరికీ త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయి వరకు చేరాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టినట్లు తెలిపారు. వెలుగు పథకం ద్వారా 11 కుటుంబాలకు 3.83 లక్షల రూపాయల చంద్రన్న బీమా బాండ్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారే పల్లి రామారావు, ఎంపీపీ పాయం పూర్ణ, వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరావు, సీనియర్ నాయకులు సరియం వెంకటస్వామి, పాయం గవరయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో కిరణ్‌కుమార్, హౌసింగ్ డీఈ రత్నరాజు, ఈవోపీఆర్‌డీ జ్యోతి, కలగర రాము, ఏపీఎం రామారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

టి.నర్సాపురం : బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అన్నారు. సింగరాయపాలెం గ్రామంలో కమ్యూనిటీ వద్ద ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తామన్నారు. మత్స్యకారులకు 12 ద్విచక్రవాహనాలు, 15 ఆటోలు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వల్లంపట్ల పంచాయతీకి 75 ఎన్టీఆర్ గృహాలు మంజూరుకాగా అందులో సింగరాయపాలెం గ్రామానికి 44 ఇళ్ళు మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం సింగరాయపాలెం గ్రామంలో 100 కుటుంబాలకు చెందిన వైసీసీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్నమనేని మధు, సొసైటీ అధ్యక్షుడు పేరుబోయిన శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు తోట లక్ష్మీనారాయణ, తోట పెదరాయుడు, గండబోయిన శ్రీను, సురేంద్ర, ఎంపీడీవో ఎస్. వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బుట్టాయగూడెం : తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.విజయకుమారి, ఎంపీటీసీ అందుగుల ఫ్రాన్సిస్ అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలనే బిడ్డలకు ఇవ్వాలని, ముర్రుపాలను బిడ్డలకు ఇవ్వడం వలన వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మంగరాజు, టీచర్లు సుబ్బలక్ష్మి, నిర్మల, కాంత, రమణ, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : ఆరు నెలల పాటు బిడ్డకు తల్లి పాలు ఇవ్వటం వలన రోగ నిరోధకశక్తి పెరుగుతుందని, ముర్రుపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లులకు ఎటువంటి రొమ్ము సంబంధిత వ్యాధులు రావని జీలుగుమిల్లి సెక్టార్ అంగన్వాడీ పర్యవేక్షకురాలు వై.వెంకటలక్ష్మి అన్నారు. దాట్లవారిగూడెంలో శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో సర్పంచ్ టి.దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా తల్లులకు బాలింతలకు ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్తేరు, సావిత్రి, వెంకాయమ్మ, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

పోలవరం : తల్లిపాల వారోత్సవాలను పట్టిసీమ పంచాయతీలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు కలిసి నిర్వహించాయి. తల్లులు, బాలింతలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. ప్రసవించిన గంట లోపు తల్లి శిశువుకు ముర్రిపాలు అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత, అంగన్‌వాడీ టీచర్ కె.హైమావతి, పోసమ్మ పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సూచనలిస్తున్న సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి

168 మందికి పరీక్షలు

జీలుగుమిల్లి : జీలుగుమిల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం ఎన్టీఆర్ వైద్య సేవా శిబిరం నిర్వహించారు. ఏలూరు గుడ్‌సమరిటన్ ఆసుపత్రి, తాడేపల్లిగూడెం మదర్‌వన్నిని ఆస్పత్రి వైద్యులు సందీప్, శేఖర్, మోహన్‌రావు, సతీష్, జీలుగుమిల్లి వైద్యాధికారి ప్రియదర్శిని 168 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.



డీలర్లతో మాట్లాడుతున్న ఏవో పార్వతి

నిబంధనల ప్రకారం విక్రయించాలి

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

జీలుగుమిల్లి : ఎరువులు అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న విషయమై ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. మండల వ్యవసాయాధికారి కె.పార్వతి డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఎరువులు, పురుగుమందులు విక్రయించే డీలర్లు నిబంధనలు పాటించకుండా అమ్మకాలు జరిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తమకు ఇష్టం వచ్చిన దుకాణాల్లో ఎరువులు కొనుగోలు చేసుకోవచ్చని, డీలర్లు ఈ- పాస్ మిషన్ ద్వారా ఆధార్‌కార్డు అనుసందానం చేసి విక్రయాలు నిర్వహించాలన్నారు. అనంతరం పలువురు డీలర్లకు ఈ-పాస్ యంత్రంపై అవ గాహన కల్పించారు. వారి వద్ద దుకాణాల్లో మందుల స్టాకు వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఏఈవో పి.బాలాజీ, ములగలంపల్లి, పి.అంకంపాలెం, కామయ్యపాలెం, జీలుగుమిల్లి గ్రామాల ఎరువుల దుకాణం నిర్వాకులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరావు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బుట్టాయగూడెం : పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందని వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరావు అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో కామయ్యకుంటలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే మన మంతా తలో మొక్కను పెంచాలని, మొక్కలు ద్వారానే పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చని అన్నారు. మొక్కలను నాశనం చేయడం వలన ముప్పు పొంచి ఉందని తెలిసినా విచక్షణరహితంగా చెట్లను నరికివేస్తున్నారని అన్నారు. కార్యక్ర మంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.రాంబాబు, హెచ్‌ఎం కె.పద్మ, మాజీ ఎంపీటీసీ చీమల వెంకటేష్, వార్డెన్ ఎం.ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాంబాబు

విద్యార్థులకు ఆదర్శం హెన్రిక్ లెబెల్

టి.నర్సాపురం : విద్యార్థులు ప్రపంచ గణిత మేధావి నీల్స్ హెన్రిక్ లెబెల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మేధావులుగా ఎదగాలని అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్రా రాంబాబు తెలిపారు. గురుకుల పాఠశాలలో శనివారం ప్రపంచ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్వే దేశస్థుడైన లెబెల్ అతి పెద్ద కుటుంబంలో జన్మించి 21 సంవత్సరాల ప్రాయంలోనే గణితంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రపంచ గణిత మేధావులను ఆశ్చర్యపరిచాడు. 300 సంవత్సరాలుగా గణిత మేధావులు పరిష్కరించలేని బీజ గణిత ప్రమేయ సిద్ధాంతం సమస్యను ఆయన పరిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు పివి.నరేష్, ఏపీపీ శ్రీరాజేంద్ర, రాంప్రసాద్ పాల్గొన్నారు.

రెండో విడత మలాథియాన్ స్ప్రేయింగ్

జీలుగుమిల్లి : మలేరియా కారక దోమల నివారణకు గిరిజన గ్రామాల్లో రెండో విడత మలాథియాన్ దోమల మందు స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా మలేరియాధికారి ఎం.వంశీలాల్‌రాథోడ్ తెలిపారు. శనివారం మండలంలో మడకంవారిగూడెం, దాట్లవారిగూడెం, వంకవారిగూడెం సబ్‌సెంటర్ పరిధిలోని పలు గ్రామాల్లో దోమల మందు స్ప్రేయింగ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ కె.ప్రసాద్, రవీంద్ర, ఏఎన్ఎంలు ఉన్నారు.

విస్తరణకు.. అడుగులు!



రాష్ట్రపతి రోడ్డులో సర్వే

తణుకు : రాష్ట్రపతి రోడ్డులో విస్తరణ పనులకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేయాల్సి ఉంది. రాష్ట్రపతి రోడ్డు నిత్యం రద్దీగానే ఉంటుంది. గత ప్రభుత్వంలో కొంత మేరకే విస్తరణ పనులు చేసి మమ అనిపించారు.ఆ తరువాత దాని గురించి ఆలోచించలేదు. దీంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు మాస్టర్ ప్లాన్ ప్రకారం రాష్ట్రపతి రోడ్డు 80 అడుగులు, వేల్పూరు రోడ్డు 60, డీఎల్‌కె రోడ్డు 40 అడుగులు చొప్పున వెడల్పు చేయాలి. అయితే గతంలో 72 అడుగుల వరకే విస్తరణ చేసి వదిలేశారు. ఈలోపుగా మునిసిపల్ పాలకవర్గం మారిపోయింది. ప్రస్తుత పాలకవర్గం విస్తరణపై దృష్టి పెట్టింది. అందరి భాగస్వామ్యంతో రోడ్డు విస్తరణ చేయాలని మునిసిపల్ పాలకవర్గం నిర్ణయించింది. దీనిలో భాగంగా మునిసిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబుతో పాటు పలువురు పెద్దలు భవన యజమానులతో చర్చలు జరుపుతున్నారు. నరేంద్ర సెంటర్ నుంచి వెంకటేశ్వర సెంటర్ వరకు రోడ్డు ఇరుకుగా ఉంటుంది. వెంకటేశ్వర సెంటర్ నుంచి ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి వరకు విశాలంగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో నరేంద్ర సెంటర్ నుంచి వెంకటేశ్వర సెంటర్ వరకు ఇరువైపులా స్థలాన్ని సేకరించాల్సి ఉంటుంది. దీనిలో భాగంగానే భవన యజమానులతో సమావేశాలు నిర్వహించడానికి సమాయత్తమవుతున్నారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వీరంతా సహకరించాలని స్నేహపూర్వక వాతావరణంలో కోరడం వల్ల యజమానుల నుంచి సానుకూలమైన సమాధానం వస్తుందని సమాచారం. ముందుగా వేల్పూరు రోడ్డు పనులు ప్రారంభించిన తరువాత రాష్ట్రపతి రోడ్డు పనులు కూడా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది.

ప్రజల సహకారం బాగుంది : వెంకన్నబాబు, ఛైర్మన్



రాష్ట్రపతి రోడ్డులోని విస్తరణపై పలువురు యజమానులతో మాట్లాడా.. వారి నుంచి సానుకూలమైన సమాధానం వచ్చింది. ఇంకా మరికొంత మందితో మాట్లాడాల్సి ఉంది. పట్టణాభివృద్ధి దృష్ట్యా ప్రతీ ఒక్కరూ సహకరించడానికి ముందుకొస్తున్నారు. రోడ్డు విస్తరణ జరిగితే ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతోంది.

అందరూ సహకరిస్తున్నారు : మారుతీరావు, తణుకు



గతంలో రాష్ట్రపతి రోడ్డు విస్తరణ పనులు పూర్తిగా జరగలేదు. కొంత మంది కోర్టును ఆశ్రయించడం వల్ల నిలిచిపోయింది. దీని వల్ల పనులు జరగలేదు. ప్రస్తుతం రోడ్లు విస్తరణ చేయాలని భావించాం.దానికి ఆయా భవన యజమానుల నుంచి సహకారం రావడం మంచిదే. మంచి చేయా లని సంకల్పం ఉంటే అందరూ సహకరిస్తారనడానికి ఇదే నిదర్శనం.

నేరము శిక్ష



చోరీలకు ఏడేళ్ల జైలు

వెన్నపు సుధాకర్, లాయర్, తణుకు

దొంగతనానికి పాల్పడి నేరం రుజువైతే ఏడేళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. 379 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. దొంగతనానికి పాల్పడడం, ఇళ్లలో చొరబడి దొంగిలించడం తదితర వాటికి ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. దొంగిలించిన సొమ్ము ముద్దాయి వద్ద దొరికితే 380,411 సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. దొంగి లించిన సొమ్ము దుర్వినియోగమైనా, ఎవరి వద్దయినా తీసుకున్నా నేరం అవుతుంది. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2,3 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 23 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 1,2 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
తణుకు రూరల్	:	9666662909
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	నక్షత్రం
మినీ లక్ష్మి	నిన్ను కోరి
నరేంద్ర	జాప్ హర్రీ మెట్ స్పెజాల్
మినీ నరేంద్ర	వశం
శ్రీచిత్ర	ఇదేం దెయ్యం
వెంకటేశ్వర	గౌతమ్‌నంద
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి



నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్రదర్శన చేస్తున్న నాయకులు

జీవో 279 రద్దు చేయాలని ఆందోళన

తణుకు: మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల పొట్టకొట్టే జీవో 279 తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు అవరోధంగా పరిగణమించిన 279ని రద్దు చేయాలని కోరుతూ పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మౌన ప్రదర్శన చేశారు.దీనిలో భాగంగా మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల యూనియన్ అధ్యక్షుడు బొద్దాని నాగరాజు మాట్లాడుతూ జీవో వల్ల కార్మికులు ఉద్యోగం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఆందోళనలో సీఐటీయూ నాయకుడు కామన మునిస్వామి, గార రంగారావు, యర్రంశెట్టి మంగ, మందుల లక్ష్మి, సుజాత, గండ్రాపు లక్ష్మి, బంగారు లక్ష్మి, ఎం.అనంతలక్ష్మి, పొలమూరి జ్యోతిబాబు, కొంబత్తుల రవికుమార్,లోచర్ల పెద్దిరాజు, గుడాల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి అయ్యప్ప, కొడమంచిలి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడి విజయంపై హర్షం

తణుకు అర్బన్: ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ముప్పవరపు వెంకయ్యనాయుడు అఖండ విజయంతో గెలిచిన సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు,అసెంబ్లీ కన్వీనర్ మల్లిన రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు చుందూరి శేషాద్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకయ్యనాయుడు విజయానికి సహకరించిన రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు , రాజ్యసభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ యువమోర్చ, మహిళా మోర్చ, దళిత మోర్చ అధ్యక్షుడు పోలిశెట్టి బాలాజీ, తమ్మినీడి పద్మావతి,నందమూరి శ్రీనివాస్, ఎన్‌ఎస్ శ్రీని వాస్, రాజశేఖర్ సోర్న మంగరాజు,రామ్మోహనరావు పాల్గొన్నారు.

● తణుకు పట్టణ ఎస్‌ఐగా ఆదినారాయణ



తణుకు రూరల్ : తణుకు పట్టణ ఎస్‌ఐగా డి.ఆదినారాయణ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. తూ.గో.జిల్లా అమలాపురానికి చెందిన ఈయన గతంలో పెనుమంట్ర, పోడూరు మండలాల్లో పని చేసి ఏలూరు క్రైం రికార్డ్స్ బ్యూరోకు ఎస్‌ఐగా వెళ్లారు. అనంతరం ఇటీవల బదిలీల్లో తణుకు పట్టణ ఎస్‌ఐగా విధుల్లో చేరారు.

● సైన్స్ అండ్ టెక్నాలజీ స్కాలర్‌షిప్‌కు ఎంపిక



తణుకు: పట్టణానికి చెందిన శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని మేడిశెట్టి ప్రణుతి ఢిల్లీకి చెందిన ఉన్నత విద్యామండలి ఇన్‌స్పైర్ స్కీమ్ డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ విభా గంలో ప్రణుతి 1000కి 983 మార్కులు సాధించినందుకు ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు తెలిపారు. ఐదు సంవత్సరాలకు గాను రూ.80 వేలు మెరిట్ స్కాలర్‌షిప్ మంజూరు చేసినట్టు తెలిపారు. ప్రణుతిని అధ్యాపకులు అభినందించారు.

● వృద్ధులకు న్యాయ సేవలందించాలి

తణుకు అర్బన్: న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వృద్ధులకు న్యాయ సేవలను అందించాలని జిల్లా అధ్యక్షుడు ఏఎన్‌ఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రభుత్వ పెన్షనర్ల సంఘ భవనంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల ప్రాణ, ఆస్తుల రక్షణకు పాటు పడాలన్నారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి వెంపరాల నారాయణమూర్తి మాట్లాడుతూ వృద్ధుల కోర్కెల దినోత్సవం ఈ నెల 16వ తేదీన ఘనంగా నిర్వహించి వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రాలు అందించాలన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షుడు వీకే వీరారావు, మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు కొండా నిర్మల, మాజీ అధ్యక్షుడు కె. రామచంద్రరావు, ప్రధానకార్యదర్శి కె. చిట్టి వెంకయ్య, మెంటే సోమేశ్వరరావు, సిలార్ సాహేబ్, కాయల నాగేశ్వరరావు, జగన్నాథరెడ్డి, జి. సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు. అనంతరం పది మంది రాష్ట్ర సంఘ సభ్యులను ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల కిరణ్

● బీసీలు సిద్ధంగా లేరు..

తణుకు: కాపులను బీసీ జాబితాలో చేరిస్తే బీసీలకు అందుకు సిద్ధంగా లేరని బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఆకుల కిరణ్ అన్నారు. స్థానిక బీసీ చైతన్య వేదిక కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులను బీసీలలో చేరిస్తే ఇప్పటికే విద్య, వైద్యం, ఉపాధి రాజకీయ రంగాలలో పూర్తిగా వెనుకబడిన బీసీ వర్గాలు పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంద న్నారు. కార్యక్రమంలో టేకి రాజు, వానపల్లి త్రినాధ్, కడలి ప్రసాద్, కరెళ్ల లక్ష్మణబాబు, కొమ్మోజు రామ కృష్ణ, డోలా సింహాద్రి, గుబ్బల సుందరరావు పాల్గొన్నారు.



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

● జగన్ దిష్టిబొమ్మ దహనం

తణుకు: రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నడిరోడ్డులో కాల్చి చంపాలని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు తీవ్రంగా ఖండించారు. వేల్పూరులో సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జగన్‌దిష్టిబొమ్మను దహనం చేసి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వల్లూరి రామ్మోహన్, ఉపసర్పంచ్ రెడ్డి నరేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు

అత్తిలి: పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్టు హెచ్‌ఎం ఎ.అప్పలరాజు అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి బాలుర పాఠశాలలో ఎస్‌ఎంసీ సమావేశం నిర్వహించారు. కిచెన్ షెడ్డు, గార్డెన్ తదితర వాటిపై ప్రధానోపాధ్యాయుడు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వాటిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా టీకాను అందించడం జరుగుతుందని విద్యార్థులు దానిని సద్వినియోగించుకునేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఎస్‌ఎంసీ చైర్మన్ శాంతి ప్రియ పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా...


ముప్పర్తిపాడు వంతెన

ముప్పర్తిపాడు వంతెన
కూలిన రిటైనింగ్ వాల్‌తో ప్రమాదం
వంతెన నిర్మాణానికి వినతి

అత్తిలి: కొమ్మర నుంచి ముప్పర్తిపాడు వెళ్లే రహదారికి పంట కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెనపై కొమ్మర, ఈడూరు, పాలూరు తదితర గ్రామాల నుంచి రైతులు నిత్యం వెళుతుంటారు. అదేవిధంగా ముప్పర్తిపాడు నుంచి భీమవరం, తణుకు వెళ్లేందుకు ఈ వంతెన మీదుగా ప్రయాణికులు వస్తుంటారు. ముప్పర్తిపాడు వెళ్లడానికి దగ్గరి రహదారి కావడంతో ఎక్కువ మంది ఈ రహదారిని ఉపయోగించుకుంటారు. నిరంతరం ప్రజలు తమ ప్రయాణాలు కొనసాగించడంతోపాటు కూలీలు కూడా పనులకు వెళుతుంటారు. ఈ వంతెన రిటైనింగ్ వాల్ విరిగిపోవడంతో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. రాత్రి సమయాల్లో అయితే ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ వంతెన రహదారికి సమీపంగా ఉండటం, పంట కాలువపై ఉండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వంతెనను పునర్ నిర్మించాలని కోరుతున్నారు.



ఆర్‌టీసీ సమాచారం

- ❖ విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
- ❖ తణుకు -బిహెచ్‌ఈఎల్ వెళ్లే సూపర్‌లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
- ❖ బిహెచ్‌ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
- ❖ తణుకు -విశాఖపట్టణం (సూపర్‌లగ్జరీ) ఉ.9.30
- ❖ తణుకు -బిహెచ్‌ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
- ❖ తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
- ❖ తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు

సమాజాభివృద్ధే సీఎం ధ్యేయం

కాపులను బీసీల్లో చేర్చేందుకు ప్రభుత్వం కృషి
జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు


శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న జడ్‌పీ చైర్మన్ బాపిరాజు, డైరెక్టర్ వెంకట్రాజు

తేతలి (తణుకు): సీఎం చంద్రబాబు నాయుడు సమాజాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, జగన్ మాత్రం తన అనుచర గణం కోసం పనిచేస్తున్నారని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. తణుకు మండలం తేతలి గ్రామంలో కొనసాగుతున్న కృష్ణా, ఉభయ గోదావరి జిల్లా టీడీపీ నాయకత్వ శిక్షణా తరగతుల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. 8వ బ్యాచ్ ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి బీసీ, కాపు సామాజికవర్గాలే కారణమన్నారు. అయితే కాపులను బీసీల్లో కలిపేందుకు ఇప్పటికే కమిషన్‌ను నియమించగా న్యాయపరమైన సమస్యలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. కాపులకు బీసీల్లో చేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అది నెరవేర్చడం తథ్యమన్నారు. ఆ ఘనత తనదే అని చెప్పుకోవడానికి ముద్రగడ తాపత్రయపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాపులకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ కాపులకు తగిన ప్రాధాన్యత ఇస్తూ కీలకమైన పదవులు ఇచ్చిందని గుర్తించాలన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న టీడీపీ కార్యకర్తలకు తప్పకుండా పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం శిక్షణా శిబిరం డైరెక్టర్ మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ 2029 విజన్ సాధించడానికి రానున్న ఎన్నికలే తొలిమెట్టని విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ భరత్, ఫ్యాకల్టీ ఏ.శివశ్రీ, జి.పి.రాజు, గమనం, జేసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వేల్పూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మొక్కల పెంపకంపై ర్యాలీ

తణుకు: వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు అన్నారు. శనివారం వేల్పూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వనం-మనంలో భాగంగా సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి అధ్యక్షతన గ్రామంలో మొక్కల పెంపకంపై అవగాహన పెంచుతూ ర్యాలీ నిర్వహించి వేల్పూరు మెయిన్‌రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. 200 కొబ్బరి, 50 గానుగ, 50 వేప మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డి నరేంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు రామ్మోహన్, ఎంపీడీవో జి. రమణ, ఏపీఎం రామకృష్ణ, ఇవోపీఆర్‌డీ రామకృష్ణ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

తేతలి (తణుకు): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది తేతలి సర్పంచ్ కోట నాగేశ్వరరావు అన్నారు. గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. గతంలో గ్రామంలో 690 పింఛన్లు ఇస్తుండగా నూతనంగా మరో 40 మందికి పింఛన్లు మంజూరు చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కర్రి గణపతిరావు, కోట స్వామిజీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ కేతా సత్యనారాయణ

తల్లిపాలే బిడ్డకు దివ్యౌషధం

ఎంపీపీ కేతా సత్యనారాయణ

అత్తిలి: తల్లిపాలు బిడ్డకు దివ్య ఔషధమని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం తల్లిపాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెనుమంట్ర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన శిశువుకు గంటలోపే తల్లిపాలు పట్టాలన్నారు. తల్లిపాలు బిడ్డకు సంజీవని లాంటివన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ నీతిపూడి మరియమ్మ, ఎంపీటీసీ వెలగల వెంకటలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు తాళ్లూరి సరస్వతి, ఏఎంసీ డైరెక్టర్ వెలగల ప్రసాదరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పూతినీడి శ్రీనివాసు, టీడీపీ నాయకులు ఎల్ఐసీ సత్యనారాయణరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. రూత్‌కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న స్వామీజీ సన్నివాసానంద

ఈర్ష్య, అసూయకు విద్యార్థులు దూరంగా ఉండాలి

తణుకు: ఉన్నత జీవనానికి సోపానమైన విద్యనభ్యసించడానికి విద్యార్థులు వారి మెదడును అత్యంత శక్తివంతమైన పరికరంగా వినియోగించుకోవాలని వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి విచ్చేసిన స్వామీజీ సన్నివాసానంద అన్నారు. శ్రీ రామకృష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక మాంటిస్సోరి స్కూలులో విద్యార్థులకు వ్యక్తిత్వ నిర్మాణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి గుణం దాని ద్వారా వచ్చే సత్ఫలితాలపై అచంచలమైన విశ్వాసం విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. ఈర్ష్య-అసూయ వంటి చెడు గుణాలకు దూరంగా ఉండాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజ్ఞాన, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస రచనలను పరిచయం చేయడానికి పుస్తకశాలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

'పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి'

ఇరగవరం: ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. ఇరగవరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైతే అపరిశుభ్రంగా ఉంటుందో అక్కడ ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో వ్యక్తులు వారు పొందుతున్న లబ్ధి, అలాగే ప్రభుత్వం నుంచి ఏ పథకాల్లో లబ్ధి పొందుతున్నారో వాటిని ఆన్‌లైన్‌లో సమాచారం అందించాలన్నారు.

విద్యార్థులకు బ్యాగుల వితరణ

తణుకు: ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని హెచ్‌ఎం కె. మల్లపరాజు అన్నారు. శనివారం వేల్పూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షురాలు వాసా గీతాభవాని అధ్యక్షతన ఇటీవల పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జి. రవికుమార్, వెంకటరెడ్డిశ్రీనివాస్, చంద్రశేఖర్‌లను సన్మానించారు. ఉపాధ్యాయిని శివకుమారి దంపతులు విద్యార్థులకు రూ. 5 వేలు విలువ గల బ్యాగ్‌లను పంపిణీ చేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	9985411556
తణుకు టౌన్	9573299422
తణుకు అర్బన్	9966228918
తణుకు రూరల్	9666662909
అత్తిలి	9848964821
ఇరగవరం	9652889592



నేరము–శిక్ష



బలవంతంగా వివాహం చేసుకోవడానికి ప్రేరేపిస్తే ఏడేళ్ళ జైలు

మూర్తి, తాడేపల్లిగూడెం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్

మహిళలకు ప్రత్యేక చట్టాలు వచ్చాయి. మహిళలను బలవంతంగా తీసుకువెళ్ళి వివాహం చేసుకోవడానికి ప్రేరేపిస్తే సెక్షన్ 366 ప్రకారం నేరం రుజువైతే ఏడేళ్ళ జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. యువతులను తరలించినట్టు రుజువైతే పదేళ్ళ జైలు, జరిమానా విధిస్తారు. వేశ్య వృత్తి చేయించేందుకు బాలికలను విక్రయిస్తే పదేళ్ళ జైలు, జరిమానా విధిస్తారు. మనుషులను విక్రయించడం, కొనడం చేస్తే సెక్షన్ 373 ప్రకారం పదేళ్ళ జైలుశిక్ష విధిస్తారు.

● తాడేపల్లిగూడెం అర్బన్



నిరసన వ్యక్తం చేస్తున్న కాపునాడు నాయకులు

కాపునాడు నిరసన

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం కాపులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కాపునాడు నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులతో అడ్డుకుంటోందని కాపునాడు నాయకులు ఆరోపించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గకాపునాడు ఆధ్వర్యంలో పోలీస్‌ఐల్యాండ్ వద్ద శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత కృష్ణదేవరాయ కాపుకళ్యాణ మండపం నుంచి ర్యాలీగా పోలీస్‌ఐల్యాండ్‌కు చేరుకుని అక్కడ కొద్దిసేపు కంచాలను గరిటెలతో వాయిస్తూ నిరసన వ్యక్తంచేసారు. కార్యక్రమంలో కాపునాడు నాయకులు నరిసే సోమేశ్వరరావు, మాకా శ్రీనివాస్, బాలబొమ్మల శ్రీనివాస్, యెగ్గిన గంగాధర్‌లు నాయకత్వం వహించారు.

సంస్కృతిని గౌరవించాలి

తాడేపల్లిగూడెం టౌన్ : భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలిపే కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వీకరించాలని రవీంద్ర భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కవితాజ్యోతి పేర్కొన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థులతో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు.

బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లోనూ క్రమబద్ధీకరణ

దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో వ్యాపారస్తులకు ఉన్న సముదాయాలను క్రమబద్ధీకరించేందుకు ముఖ్యమంత్రి వద్ద ప్రతిపాదించనున్నట్టు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ఉల్లి, వెల్లుల్లి, అల్లం, బంగాళదుంపలు, పండ్ల మార్కెట్ నిర్వహిస్తున్నారని వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమణలు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అదే పద్ధతిలో బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లోను వ్యాపారస్తులకు క్రమబద్ధీకరణపై ప్రభుత్వం వద్ద ప్రతిపాదించి చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి తెలిపారు. విమానాశ్రయ భూముల్లోనూ క్రమబద్ధీకరణకు గతంలో న్యాయపరమైన చిక్కులు ఉండేవని, న్యాయశాఖతో సంప్రదిస్తే క్రమబద్ధీకరణకు సూచనలు చేశారన్నారు. ఫలితంగా విమానశ్రయ భూముల్లోను క్రమబద్ధీకరణ ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.తాడేపల్లిగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో కుంచనపల్లి, యాగర్లపల్లి, కడకట్ల రెవెన్యూ ప్రాంతాలు ఉన్నాయని ఒకే సర్వే నెంబర్ మూడుచోట్ల ఉంటుందని తద్వారా రిజిస్ట్రేషన్‌కు ఇబ్బంది కలుగుతోందన్నారు. దానిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి వివరించారు. స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు మండలంలో రూ.5కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీ గంగరాజుతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి వివరించారు. సమావేశంలో యెగ్గిన నాగబాబు, నంద్యాల కృష్ణమూర్తి, కొవ్వూరి నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

● వ్యక్తిగత దూషణలు మానుకోండి..

తాడేపల్లిగూడెం అర్బన్ : బీజేపీ నాయకుడు నర్సే సోమేశ్వరరావు వ్యక్తిగత దూషణలు మానుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు. మారిశెట్టి ప్లాజాలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ వైస్ ఛైర్మన్ కిల్లాడి ప్రసాద్‌పై సోమేశ్వరరావు వ్యక్తిగత దూషణలు చేయడం తగదన్నారు. ఏరియా ఆసుపత్రిలో అవినీతి జరుగుతోందని కిల్లాడి ప్రసాద్ కౌన్సిల్‌లో ఆరోపించడం తప్పా.. అంటూ నిలదీశారు. కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు ఉల్లింగల సూర్యారావు, ఏఎంసీ డైరెక్టర్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

తాడేపల్లిగూడెం టౌన్: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల డివిజనల్ డీన్ భానుప్రకాష్ పేర్కొన్నారు. నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో 'గోగ్రీన్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని భానుప్రకాష్ ప్రారంభించారు. విద్యారులు ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్, ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్టీసీ డీఎం కుమార్, పట్టణ సీఐ మూర్తి, ఫైర్ అధికారి, టౌన్ ఎస్‌ఐ సూర్యభగవాన్ పాల్గొన్నారు. పాఠశాల తరపున ఏజీఎం వాణీప్రసాద్, ప్రిన్సిపాల్ ఇమ్రాన్‌ఉల్లా ఖాన్, బి.సురేష్ పాల్గొన్నారు.

● టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్రం కోసం, పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబు ప్రభుత్వాన్ని కాపాడుకోవాలంటూ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 'శశి' ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధర్మేంద్ర నాయకత్వం వహించారు.

● 'భాష్యం'లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

తాడేపల్లిగూడెం టౌన్ : స్థానిక భాష్యం పాఠశాలలో శనివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ ధరించి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో భాష్యం అధినేత రామకృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్.రమేష్, భాష్యం లిటిల్స్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోత లేదు : డీఈ జనార్దనరావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈ జనార్దనరావు

తాడేపల్లిగూడెం అర్బన్ : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని డీఈ ఎస్ జనార్దన రావు స్పష్టం చేశారు. స్థానికంగా శనివారం జరిగిన వినియోగదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అక్వా కల్చర్ విస్తరిస్తున్న నిడమర్రు, గణపవరం, అత్తిలి, ఉంగుటూరు, ఇరగవరం ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో 1000 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. లోవోల్టేజ్ సమస్య లేకండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని కొండయ్య చెరువు వద్ద, తణుకులోని సజ్జాపురం వద్ద ఇండోర్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. టెక్నికల్ ఏడీఈ జంగమేశ్వరరావు, ఏఈ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టు సత్యనారాయణ ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న 'కొట్టు'

తాడేపల్లిగూడెం అర్బన్ : రాష్ట్రంలో రాక్షసపాలన జరుగుతోందని వైసీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నీతిమాలిన రాజకీయాలను తెలుగుదేశం చేస్తోందన్నారు. నీతికి స్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ తన పార్టీలోకి వచ్చిన శిల్పా చక్రపాణిరెడ్డిని చేర్చుకున్నారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోతామనే భయంతోనే చంద్రబాబు విజయవాడ వచ్చేశారని పేర్కొన్నారు.

హౌస్ ఫర్ ఆల్ స్కీమ్‌తో పేదలు బికారులు

హౌస్‌ఫర్ ఆల్ స్కీమ్ వల్ల పేదలు మరింత బికారులవు తారని ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెంలో నిర్మించే ఇళ్ల ద్వారా కోట్లాది రూపాయాలు దోచుకోవడానికి కుట్రజరుగుతుందని సత్యనారాయణ ఆరోపించారు. గజం రూ.20వేలు ఉండే ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకే స్కేర్‌ఫీట్ రూ.2100 కూడా అవ్వడం లేదని, ఇక్కడ ఇంత ధరను నిర్ణయించడం వల్ల ఎవ్వరు ప్రయోజనం పొందుతారని ఆయన నిలదీశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీని దోచుకోవడానికి కుట్రజరుగుతుందని ఆరోపించారు. సమావేశంలో మునిసిపల్‌మాజీవైస్‌చైర్మన్ కర్రిభాస్కరరావు,గుండుబోగులనాగు, నిమ్మలనాని, బండారునాగు, చిటికిన ప్రసాద్, చింతకాయల సత్యనారాయణ, బత్తిరెడ్డి రత్తయ్య, కట్టుబోయినకృష్ణప్రసాద్, యాతం బూరయ్య, బత్తిన గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



వాసవీ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ కార్యక్రమంలో మాట్లాడుతున్న కాలేజీ చైర్మన్ రమణరావు

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు కెరీర్ కూడా ముఖ్యమని వాసవీ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ మండ బ్రహ్మాజీ పేర్కొన్నారు. బీమా కార్యాలయం సమీపంలోని వాసవీ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా బ్రహ్మాజీ పాల్గొని మాట్లాడారు. కాలేజీ చైర్మన్ ఎన్వీ రమణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో కాలేజీ సెక్రటరీ ఆలపాటి బోసు, ప్రిన్సిపాల్ ఎం.రామకృష్ణ, ఫిజిక్స్ లెక్చరర్ కోటిలింగం, వైస్ ప్రెసిడెంట్ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.


ఆకాష్ కాలేజీలో ... జూబ్లీరోడ్డులోని ఆకాష్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్‌డే కార్యక్రమం శనివారం యింకూలు కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ధనలక్ష్మీ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ విజయారెడ్డి, కాలేజీ చైర్మన్ బుంగా విజయ్‌కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

విజిట్ కళాశాలలో... యువత తమ ఉన్నత విద్యపై దృష్టి సారించడంతోపాటు తమ ఆశయ సాధనకోసం పోటీపరీక్షలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని గూడెం మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ పేర్కొన్నారు. వెంకట్రామన్నగూడెంలోని విజిట్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం నిర్వహించారు. కమిషనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ బీవీ రాజు, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య కేవీ సత్యప్రకాష్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఆకాష్ కాలేజీ విద్యార్థినుల నృత్యం

మందీశ్వరస్వామి ఆలయంలో శనిత్రయోదశి పూజలు



పెంటపాడు : జిల్లాలోని ఏకైక శనీశ్వర దేవాలయమైన మండలంలోని బాలత్రిపుర సుందరిసమేత మందీశ్వరస్వామి దేవాలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అధికసంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక తైలాభిషేకాలు జరిపించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నాని పూజల్లో పాల్గొన్నారు. ఈనెల 19న కూడా శని త్రయోదశి పూజలు జరుగుతాయని ఆలయ ఈవో తల్లాప్రగడ విశ్వేశ్వరరావు తెలిపారు.

స్థానిక ప్రజా ప్రతినిధులకే ప్రాధాన్యం

గూడెం మండల పరిషత్ సమావేశంలో జడ్పీ చైర్మన్ బాపిరాజు



సమావేశంలో మాట్లాడుతున్న బాపిరాజు

తాడేపల్లిగూడెం రూరల్ : ఏ విషయంలో అయినా స్థానిక ప్రజా ప్రతి నిధులకే ప్రాధాన్యం ఇవ్వాలని దీనిపై ఎవరు వ్యతిరేకంగా వ్యవహరించినా సహించేది లేదని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలతో సంబంధం లేకుండా గ్రామాల్లో చెరువులను తవ్విన నీటి సంఘం అధ్యక్షులను కాదని నామినేషన్ పేరుతో ఒక పనిని ముక్కలు చేసి బడా కాంట్రాక్టర్ల జేబులు నింపడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డారు. గతంలో ఒక గ్రామాభివృద్ధికి అన్ని పార్టీల నాయకులు ఏకమై చెరువు తవ్వుతుంటే వారిపై కేసులు పెట్టిన రెవెన్యూ సిబ్బందికి పక్కనే తవ్వకాలు జరుగుతున్న జగన్నాథపురం ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. ఇకమీదట నిబంధనలకు వ్యతిరేకంగా ఒక్క ట్రక్కు మట్టి బయటకు వెళ్లినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లాలోనే తాడేపల్లిగూడెం మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేశామని వివరించారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు మధ్యలో నిలిచిపోయి విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని సర్పంచ్ మందాల శ్రీనివాస్ తెలపగా దీనిపై మండలంలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయో వాటిని వెంటనే సర్పంచ్‌లకు అప్పగించి 30 రోజుల్లో పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. జడ్పీ నిధుల నుంచి రూ.8లక్షలు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. పెదతాడేపల్లి పోచమ్మపురం వద్ద బేస్‌మెంట్ నిర్మించినా ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడంతో నిలుపుదల చేశారని సర్పంచ్ కొండేపూడి బుజ్జియ్య తెలిపారు. తహసీల్దార్ పాశం నాగమణిని దీనిపై చర్యలు తీసుకోవాలని బాపిరాజు సూచించారు. రామన్నగూడెం సర్పంచ్ ముళ్లపూడి కృష్ణమోహన్ మాట్లాడుతూ తాడిపూడి కాల్వ సరిగా తవ్వకపోవడం వల్ల పొలాలు మునిగిపోతున్నాయని వివరించగా దీనిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై పలువురు సర్పంచ్‌లు ప్రస్తావించారు. కార్యక్రమానికి ఎంపీపీ గన్నమని దొరబాబు అధ్యక్షత వహించగా, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, తహసీల్దార్ పాశం నాగమణి, సొసైటీ అధ్యక్షుడు నూకల బుల్లియ్య ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

డిపాజిట్‌లు అడిగితే చర్యలు తప్పవు

బ్యాంకర్లకు ఎల్‌డీఎం హెచ్చరిక

తాడేపల్లిగూడెం రూరల్ : కార్పొరేషన్‌ల ద్వారా కొత్త యూనిట్‌లు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారుల నుంచి డిపాజిట్‌లు అడిగితే చర్యలు తప్పవని లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్. సూర్యారావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం బ్యాంకర్లు, డీఆర్‌డీఏ అధికారులు, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరంలో బ్రాంచ్‌ల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు రెండు నెలల సమయం ఉందని ఈనెల 16 నుంచి 30 వరకు ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తే సెప్టెంబర్ నెలలో రుణాలు ఇచ్చే ప్రక్రియ మొదలవుతుందన్నారు. గ్రామాల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాల నిర్వహణ బాధ్యత బ్యాంకర్లకు అప్పగించారని దాన్ని బాధ్యతగా చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు ఎంపీ డీవో రామాంజనేయశర్మ, జీవికే మల్లికార్జునరావు, తహసీ ల్దార్ మదుసూదనరావు, చీఫ్ మేనేజర్ ఎన్.వేణుగోపాల్ పాల్గొన్నారు.

'ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలి'

పెంటపాడు : ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగించుకోవాలని డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు అన్నారు. వచ్చేనెల 11 వ తేదీన విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ఎయిర్‌మెన్ కేటగిరీపై (కమాండోస్) రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో విద్యార్థుల ఎంపిక నిర్వహించారు.దరఖాస్తులు అందజేసిన విద్యార్థులకు దేహ, దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సర్వీస్ శాఖ సెట్‌వెల్ మేనేజర్ కోట సూర్య ప్రభాకర్‌రావు మాట్లాడుతూ 86 మంది యువకులను ఎంపిక చేశామన్నారు. ఎంపిక చేసిన వారికి ఏలూరులో నెల రోజులు ఉచితంగా ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ సమయంలో భోజన, వసతి సదుపాయాలు కూడా కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న యువకులు ఈనెల 8వ తేదీ లోగా ఏలూరు సెట్‌వెల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. వివరాల కోసం 08818-231866 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి యు.సాంబయ్య, పీడీ ఎస్.బాపిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి.సురేష్ పాల్గొన్నారు.



రన్నింగ్ రేస్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ శ్యాంబాబు



కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

తాడేపల్లిగూడెం టౌన్ : వరద బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లే వారిపై దాడులు చేస్తూ హేయమైన చర్యలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాల్పడుతుండడం శోచనీయమని జిల్లా యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సుబ్బారావు విమర్శించారు. గుజరాత్‌లో ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై జరిగిన దాడిని నిరసిస్తూ పోలీస్ ఐలాండ్ వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ దుర్గా రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుబ్బారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దుర్గా రామచంద్రరావు, ఐఎన్‌టీయూసీ నాయకుడు బాల బొమ్మల శ్రీనివాస్, కాకర్ల నాగరాజీవ్, ఆకుల పవన్‌కృష్ణ, పఠాన్‌వల్లి, కృష్ణస్వామి, సతీష్, నక్కా బాబి పాల్గొన్నారు. పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులను పట్టణ పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

13న హాస్యబ్రహ్మ రేలంగి జయంతి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తెలుగు చలన చిత్ర హాస్యబ్రహ్మ రేలంగి జయంతిని తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాకేంద్రంలో ఈనెల 13న నిర్వహించనున్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక మండలి ధవళ సత్యం కళామిత్రమండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు బుద్ధాల రామారావు తెలిపారు. పాఠశాలల్లో రేలంగిపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కాళ్ళ నారాయణ, ఎస్‌వీఆర్ చిన్ని మాట్లాడుతూ రేలంగి మనుమరాలి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

పశుగ్రాస క్షేత్రాలతో పశు సంపద వృద్ధి

తాడేపల్లిగూడెం రూరల్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశుగ్రాస క్షేత్రాలతో పశుసంపద గ్రామాల్లో వృద్ధి చెందుతుందని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పశుగ్రాస క్షేత్రాలు వేసిన మెట్ట ఉప్పరగూడెం రైతులకు చెక్కులను శనివారం అందించారు. ఎంపీడీవో రామాంజనేయశర్మ, వెట ర్నరీ వైద్యుడు మహేష్, నాయకులు వేదాల మోషే, తదితరులు పాల్గొన్నారు.

టీబీఆర్‌లో ఎన్‌సీసీ కేడెట్‌ల ఎంపిక

పెంటపాడు : అలంపురం టీబీఆర్ సైనిక్ పాఠశాలలో శనివారం ఎన్‌సీసీ 19 ఆంధ్రా బెటాలియన్ ఏలూరుకు చెందిన కంపెనీ హవాల్దార్లు మేజర్ శివానంద్, జీవీఎల్ గుప్తాల ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేడెట్‌ల ఎంపిక నిర్వహించారు. పాఠశాల నుంచి 39 మంది విద్యార్థులు హాజరుకాగా 26 మంది అర్హత సాధించారని ఏఎన్‌వో వాసుదేవ తెలిపారు. కరస్పాండెంట్ టి.పద్మావతి, డైరెక్టర్లు రవికిరణ్, విశాలాక్షి, ప్రిన్సిపాల్ పర్వీన్‌కుమారి, హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రాజకీయ విలువలు పాటించని జగన్

తాడేపల్లిగూడెం అర్బన్ : రాజకీయాల్లో విలువలు పాటించని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డే అని తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు చీకటిమిల్లి మంగరాజు ఆరోపించారు. స్థానికంగా శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా జగన్ వ్యవహరించిన తీరు చూస్తుంటే సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జగన్‌కు సరికాదన్నారు.

అనాథలను ఆదుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : అనాథలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని 1వ వార్డు కౌన్సిలర్ సింగం సుబ్బారావు కోరారు. బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు అనాథలకు సుబ్బారావు ఆర్థిక సహకారంతో బ్యాగ్‌లు, దుస్తులు, నోట్‌పుస్తకాలు, పెన్సిల్స్ శనివారం అందించారు. ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్ర భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆప్కో 30 శాతం డిస్కౌంట్

తాడేపల్లిగూడెం అర్బన్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అన్నిరకాల ఆప్కో చేనేత వస్త్రాలపై 30 శాతం ప్రత్యేక డిస్కౌంట్‌ను ఇస్తున్నట్టు సీనియర్ మేనేజర్ దామెర్ల వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ప్రభుత్వం ఆప్కో చేనేత వస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో డిస్కౌంట్‌ను ప్రకటించిందన్నారు.ఈనెల 7వ తేదీ నుంచి డిస్కౌంట్ వర్తిస్తుందన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10న విద్యాసంస్థల బంద్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను శనివారం విడుదల చేశారు.

ట్రాఫిక్ పోలీసుల మార్చ్‌ఫాస్ట్

తాడేపల్లిగూడెం రూరల్ : రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మూర్తి పేర్కొన్నారు. కేఎన్ రోడ్డులో పట్టణ, ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో శనివారం మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తూ ఆటో డ్రైవర్‌లు, వాహన చోదకులు, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.సూర్యభగవాన్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌వోల సమావేశం

తాడేపల్లిగూడెం రూరల్ : ఓటు హక్కుకు అర్హత కల అందరికీ ఓటు కల్పించేలా బూత్‌లెవెల్ అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన బీఎల్‌వోల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ సర్వే నిర్వహించి ఓటు లేనివారికి ఓటు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ బి.దుర్గాప్రసాద్, ఏఎస్‌వో రాజశేఖర్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

పెంటపాడు : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ అన్నారు. బోడపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంబరికి బాల మురళీకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ ఎన్.వి.ధనలక్ష్మి, ఆయా సుజాతారాణి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	వాసుకీ
లక్ష్మీనారాయణ-2	దువ్వాడ జగన్నాథం
శేషమహల్	నిన్నుకోరి
చలపతి	మాయామాల్
వెంకట్రామా	గౌతమ్‌నంద
శ్రీపద్మజ	దండుపాళ్యం-2



నేరము శిక్ష



శాంతిభద్రతల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

వి. వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ, పాలకోడేరు

మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. శాంతిభద్రతల విషయంలో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. గ్రామాల్లో పేకాట, జూదాలు జరగకుండా నిఘా పెడుతున్నాం. మండలంలోని 14గ్రామాల పై దృష్టి కేంద్రీకరించి నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. గ్రామాల్లోని ప్రజలు, యువకులు కూడా పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సహకరించాలి. నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి రాత్రి సమయాల్లో ప్రత్యేక గస్తీలను ఏర్పాటు చేస్తాం. గరగపర్రు గ్రామంలో ఇటీవలి వివాదం నేపథ్యంలో గ్రామంలో ఎటువంటి అలజడులు, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకున్నాం.

● పాలకోడేరు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఫిదా
విజయ మినీ ఏసీ	గౌతమ్ నందా
వెంకటలక్ష్మి	నక్షత్రం
సంగీత	దిగ్బంధన
శ్రీవెంకట గంగారత్నం	-----

బొండాడకు తాగునీటి కష్టాలు....



బొండాడ చెరువులో తగ్గిన నీరు, నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

● పనిచేయని ఫిల్టర్ బెడ్‌లతో ఇబ్బందులు

కాళ్ళ : డెల్టాలో ఆక్వారంగం గణనీయంగా విస్తరించడంతో పంటకాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. చేపలు, రొయ్యల చెరువులకు చెందిన మురుగు, కలుషిత నీటిని పంటకాలువల్లోకి యథేచ్ఛగా వదిలేస్తున్నారు. దీనితో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. పంటకాలువల్లో ఉన్న నీరు స్వచ్ఛమైన నీరు కాకపోవడంతో ఇంకా పంటకాలువలకు చేర్చి ఉన్న బొండాడ గ్రామంలో మంచినీటి చెరువులు ఇంకా పూర్తిస్థాయిలో నింపలేదు. ప్రజలకు మంచినీరు అందించే ఫిల్టర్‌బెడ్‌లు సరిగా పని చేయడం లేదు. ఇసుకమార్పిడి పనులు చేపట్టినా ఇసుకతెట్టు ఫిల్టర్‌బెడ్‌లో పేరుకుపోవడంతో ఫిల్టర్ కాని నీరు అందుతోందని గ్రామప్రజలు అంటున్నారు. 5,600మంది జనాభా గల ఈ గ్రామంలో బొండాడగూడెం, పెదపేట, చినపేట, హరిశ్చంద్రపురం, తుమ్మలచెరువు శివారు ప్రాంతాలకు కొన్నిచోట్ల ఫిల్టర్ కాని నీటినే సరఫరా చేస్తున్నారు. గ్రామంలో 40వేల లీటర్ల కెపాసిటీ గల ఓవర్‌హెడ్ ట్యాంకు, లక్షా 60వేల లీటర్ల కెపాసిటీ గల మరో ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్నప్పటికీ 40వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంకు గత పది సంవత్సరాల నుండి నిరుపయోగంగానే ఉంది.

నిరుపయోగంగా ఓవర్‌హెడ్ ట్యాంకు.

బొండాడ గ్రామంలో 40వేల లీటర్ల కెపాసిటీ గల ఓవర్‌హెడ్ ట్యాంకు పదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. శిథిలావస్థకు చేరింది. మరమ్మత్తులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ట్యాంకు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే శివ రూ.2లక్షలు మంజూరు చేశారు. ట్యాంకు లోపల ప్లాస్టింగ్ చేయడంతో పాటు ట్యాంకు మెట్లల్యాండ్ చేపట్టవలసి ఉంది. గ్రామంలో మూడు మంచినీటి చెరువులున్నాం పూర్తిస్థాయిలో నింపలేదు. బొండాడ ప్రాజెక్టు ఏర్పాటుకు పెద్ద మంచినీటి చెరువును ఇవ్వడంతో బొండాడ గ్రామంలో నీటికష్టాలు అధికమయ్యాయి. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఊర చెరువును అభివృద్ధి చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

వర్షాలకు నీటమునిగిన చేలు



గొల్లలకోడేరులో ఇటీవలి వర్షాలకు పాడైన వరి చేను

పాలకోడేరు : ఇటీవల కురిసిన వర్షాలకు సార్వాపంట దెబ్బతింది. వెనుకగా నాట్లు వేసిన పంటపొలాలు ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగి ఎందుకు పనికి రాకుండా పోయాయి. గొల్లలకోడేరు గ్రామంలో సుమారు 7ఎకరాల పంటపొలం కాస్త వర్షాలకు నీట మునిగి పాడైంది. ఈ 7 ఎకరాలకు సుమారు రూ.40వేలకు పైగానే పెట్టుబడి పెట్టినట్లు రైతు వాపోతున్నాడు. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లే పంటపొలాల్లోని నీరు బయటకు వెళ్ళే దారి లేక రోజులు తరబడి పొలాల్లో ఉండటం వల్లే నాట్లు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మళ్ళీ నాట్లు వేసుకుని పంటను కాపాడుకోవలసిన పరిస్థితి వచ్చిందని రైతులు అంటున్నారు. ఇలా చాలా ఎకరాల్లో చివరి దశలో వేసిన పంటపొలాలు చాలా వరకు దెబ్బతిన్నాయని, మళ్ళీ పొలాల్లో నాట్లు వేసుకోవలసిన పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు.

అంగన్వాడీ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



కాళ్ళలో ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాత, మాజీ సర్పంచ్ బండారు వేణుగోపాలరావు

కాళ్ళ : కుమారుడి జ్ఞాపకార్థంగా భోజన ప్లేట్లు బహుకరించడం అభినందనీయమని ఎంఈవో దండు సీతారామరాజు అన్నారు. కాళ్ళలోని ఇందిరా కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు భోజన ప్లేట్లు శనివారం బహుకరించారు. కాళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు వేణుగోపాలరావు ఆర్థిక సహకారంతో 100ప్లేట్లు అందించారు. బండారు వేణుగోపాలరావు కుమారుడు బండారు మాణిక్యాలరావు జ్ఞాపకార్థంగా ఈ ప్లేట్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కొప్పినీడి గణపతి, ఆకివీడు ఏఎంసీ వైస్‌ఛైర్మన్ గుల్లిపల్లి జోగయ్య, గ్రామ మాజీ టిడిపి అధ్యక్షుడు పెంటపాటి వెంకట నాగేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి, ఉపాధ్యాయులు రత్నావల్లి, తబిత, సీఆర్‌పీ ఎస్ వెంకన్నబాబు, అంగన్‌వాడీ టీచరు రత్నకుమారి పాల్గొన్నారు.

తల్లిపాల శ్రేష్ఠతను గుర్తించాలి



తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్, సర్పంచ్ కనకయ్య

చినకాపవరం(ఆకివీడురూరల్) : తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని చినకాపవరం సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య అన్నారు. శనివారం చినకాపవరం గ్రామంలో తల్లి పాల వారోత్సవాలలో బాగంగా ర్యాలీ నిర్వహించి బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. పిల్లలు ఆరోగ్యంగా, బలం గా ఉండడానికి తల్లిపాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. తల్లి పాలు తాగడం వలన పిల్లలలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పిల్లలకు తప్పకుండా తల్లి పాలు పట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.5 లక్షలతో వంట షెడ్ నిర్మాణం

చినకాపవరం(ఆకివీడురూరల్) : విద్యాశాఖనిధులు రూ. 1.5లక్షలతో చినకాపవరం ఎంపీపీ పాఠశాలకు వంట షెడ్ నిర్మాణం జరుగుతున్నదని సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య తెలిపారు. వంటషెడ్ లేక పిల్లలకు భోజనం అందించే మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వారు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శివ సహకారంతో రూ.1.5లక్షలు నిధులతో వంట షెడ్‌కు శ్లాబ్ వేశామని తెలిపారు.

ఫ్యాక్షనిస్టు నైజం బయటపడింది

టీడీపీ జిల్లా కార్యదర్శి భూపతిరాజు తిమ్మరాజు

సిద్దాపురం(ఆకివీడురూరల్) : వైసీపీ అధినేత జగన్ ఫ్యాక్షనిస్టు నైజం మరొకసారి బయటపడిందని టీడీపీ జిల్లా కార్యదర్శి భూపతిరాజు తిమ్మరాజు అన్నారు. శని వారం ఆయన నివాసంలో మాట్లాడుతూ బహిరంగంగా రాష్ట్రాభివృద్ధిలో నిరంతరం శ్రామికుడిలా పనిచేస్తున్న ముఖ్యమంత్రిని నడి రోడ్డుమీద కాల్చి చంపాలి... అనడం జగన్ నేర స్వభావాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి నేరగాళ్ల కుటుంబం పాలన వస్తే ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి ఉండదన్నారు. గతంలో అనేక మంది నాయకులు వైఎస్ పాలనలో దారుణంగా హత్యకు గురయ్యారన్న విషయం ప్రజలు ఇంకా మర్చి పోలేదన్నారు. పార్టీలకతీతంగా ఇటువంటి సంస్కృతిని ఖండించాలని, బీజేపీ ఈ విషయంపై స్పందించాలన్నారు. ఇలాంటి సంఘ వ్యతిరేక శక్తులతో పొత్తుకి తహతహలాడితే ఆ పార్టీకి దురవస్థ తప్పదన్నారు. గతంలో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉద్యోగస్థులను బెదిరించారని, ఇప్పుడు ప్రజలను, నాయకులను బెదిరిస్తున్నారని గుర్తుచేశారు. వైసీపీకి ఓట్లు వేస్తే రాక్షస పాలనకు స్వాగతం పలికినట్లేనని తెలుసుకోవాలన్నారు. పార్టీ ద్వారా లబ్ధి పొందుతున్న నాయకులు ఈ విషయమై నోరు మెదపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల తాకిడి

కాళ్లకూడు ఆలయం భక్తులతో కిటకిట

కాళ్ళ : శ్రావణమాసం శనివారం కావడంతో కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలో నిల్చున్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు, ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు.

శ్రావణ మాసంలో ఊరూరా వేద సభ...



అయిభీమవరం గ్రామంలో వేద సభను నిర్వహిస్తున చిత్రం

అయిభీమవరం(ఆకివీడురూరల్) : శ్రావణమాసం అతి పవిత్రమైన మాసం. ఈ మాసంలో ప్రతి గ్రామంలో వేద సభ నిర్వహించడం హిందూ సంప్రదాయం. వేద పండితులు గ్రామ పెద్దల ఆహ్వానంతో ఆయా గ్రామాలలో నాలుగు వేదాలు పారాయణ చేస్తారు. వేదసభలో ఘనాపాఠీలు వేదం పారాయణం చేయడం ద్వారా లోక కల్యాణం జరుగుతుందని, ప్రకృతి వైపరీత్యాలు తగ్గుతాయని, ప్రజలు సుఖశాంతులతో ఉంటారని టీటీడీ వేదపాఠశాల ప్రిన్సిపాల్ లింగాల సత్యనారాయణమూర్తి తెలిపారు. అయి భీమవరం గ్రామంలోని శ్రీ అమృతలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో వేద పారాయణం జరిగిందని తెలిపారు. ఏటా మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజు దంపతులచే ఈ వేదసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

బయోమెట్రిక్ ఇక్కట్లు

ఆకివీడు: ప్రభుత్వ ఉద్యోగులు రోజువారీ అటెండెన్స్ వేసే బయోమెట్రిక్‌లు ఒక్కోసారి మొరాయిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంకి పెళ్ళి..సుబ్బి చావుకొచ్చినట్లు ఈ బయోమెట్రిక్ హాజరు వలన తాము రోజూ ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్‌లు లేకపోవడంతో ఇతర కార్యాలయాలకు వెళ్ళి వేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	వనామి రొయ్య ధర కేజీలో	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.440=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.360=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.320=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.270=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.250=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.240=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.230=00
ఫంగస్	రూ. 59-00	100 కౌంట్	రూ.220=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

వైఎస్ మృతికి కారకుడు జగనే...

● చంద్రబాబుకూ హాని చేసేందుకు కుట్ర... ఆకివీడు టీడీపీ నేతల ఆరోపణ

ఆకివీడు: ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహంతో వైఎస్ జగన్ తన కన్న తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి ప్రధాన కారకుడయ్యాడని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తు ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలంటూ సభ్యసమాజం సిగ్గుపడేలా మాట్లాడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నందుకు నిరసనగా ఆకివీడులో శనివారం టీడీపీ నేతలు జగన్ దిష్టిబొమ్మను స్థానిక పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద దహనం చేశారు. ప్రసాద్, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి, పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబుకు ఎటువంటి ప్రమాదం సంభవించినా దానికి కారణం జగనే అవుతాడన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం ఎంత అరాచకానికైనా జగన్ సిద్ధంగా ఉన్నాడన్నా రు. జగన్ ఈ జన్మలో ముఖ్యమంత్రి కాడన్నారు. రాష్ట్రంలో సమస్యలు తెలుసుకొనేందుకు పాదయాత్రలు, రాష్ట్రం బాగు కొరకు యాగాలు చేస్తారని దానికి విరుద్దంగా జగన్ ముఖ్యమంత్రి పదవి కొరకు ఈ రెండు చేస్తున్నాడన్నారు. పాదయాత్రలో మహిళలు జగన్‌ను చెప్పులు-రాళ్ళతో కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షనేతంటే రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా ఉండాలే తప్పా దిగజారుడు రాజకీయాలు చేయకూడదని వారు దుయ్యబట్టారు. వైసీపీ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నందున ఆ పార్టీనే బ్యాన్ చేయాలన్నారు. మహిళా ఎమ్మెల్యే రోజా తాను ఒక మహిళ అని మరచి ప్రవర్తిస్తుండటం సిగ్గు చేటన్నారు. పంచాయతీ బోర్డు సభ్యులు అడపా అబ్బులు, రవి, సిరాజుద్దీన్, అల్లు సాంబ, అహ్మద్, జాకీర్, అజ్మల్, వల్లీ, గుడిగంట వెంకటేశ్వర్రావు తదితరులు ఉన్నారు.


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు

ఆకివీడు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు 2014 సంవత్సరం ఫిబ్రవరిలో సంకల్పం కార్యక్రమం చేపట్టామని సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక నాల్గోవార్డు, ఎన్‌కేఆర్ పాఠశాలను ఆయన పరిశీలించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు ప్రగతితో పాటు వివరాలు, నిధులు, రికార్డులు, రిజిస్టర్లు, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజన పథకం పరిశీలన, వినూత్న కార్యక్రమాలు, లైబ్రరీ వినియోగం, పాఠశాల పరిధిలోని గ్రామస్థుల సహాయ సహకారాలు తదితర వాటిపై పరిశీలించామన్నారు. ఈ పాఠశాలలు బి గ్రేడ్‌లో ఉన్నాయన్నారు. బీ,సీ గ్రేడ్‌లు ఉన్న పాఠశాలలు తొంభైరోజుల్లో తాము మరల పరిశీలిస్తామని అప్పటికీ ఏ గ్రేడ్ వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 2,700 ఉండగా ఇప్పటి వరకూ 1600 స్కూళ్లలో పరిశీలన పూర్తి చేశామని మిగిలినవి ఈ ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ సభ్యుడు మత్తే రమేష్‌కుమార్, ఎంఈవో రవీంద్ర, సరోజినీనాయుడు బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కఠారి సత్యసావిత్రి, నాల్గోవార్డు ప్రధానోపాధ్యాయుడు పి.రమేష్ బాబు, సీఆర్‌పీలు రాజ్‌కుమార్, పరమేశ్వరి ఉన్నారు.


విద్యార్థులను ప్రశ్నిస్తున్న సర్వశిక్ష అభియాన్ బృందం

రహదారిపై లారీల నిలిపివేతతో పెరుగుతున్న ట్రాఫిక్ ఇక్కట్లు

ఆకివీడు: ఆకివీడులో ఇప్పటికే ట్రాఫిక్ సమస్య రోజు రోజుకీ జఠిలంగా తయారవుతోంది. దీనికి తోడు వర్షాలు కురవడంతో జాతీయరహదారికి ఇరువైపులా ఉన్న డ్రెయిన్ ఆక్రమణలకు గురై పూడుకుపోయింది. దీంతో వర్షపునీరు రోడ్‌పై నిలవడంతో ప్రయాణికులు-వాహనదారులు-పాదచారులు వెళ్ళడం కష్టంగా మారింది. ఇది ఇలా ఉంటే ఎఫ్‌సీఐ నుంచి బియ్యం బస్తాలు లారీలలో రైల్వే వ్యాగెన్లలో ఎగుమతి చేసేందుకు తరలిస్తున్న లారీలు తరచూ జాతీయరహదారిపై కిలో మీటరు పొడవునా లారీలు నిలుపుదల చేయడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని జనం వాపోతున్నారు. పోలీసులు ట్రాఫిక్ సమస్యలు లేకుండా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.


జాతీయరహదారిపై కిలో మీటరు మేర లారీలు నిలుపుదల చేసిన దృశ్యం

రూ. 7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం

చినకాపవరం(ఆకివీడురూరల్) : ఎన్‌ఆర్‌ఈజీ ఎస్, ఐసీడీఎస్ నిధులు రూ.7లక్షలతో చినకాపవరం గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మిస్తున్నామని సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య తెలిపారు. పాత పంచాయతీ కార్యాలయం భవనం వద్ద ఈనూతన భవనం నిర్మాణంలో ఉందని తెలిపారు. బేస్ మెంట్ పనులు పూర్తయ్యాయని, పిల్లర్స్ వేశామని శ్లాబ్ వేయడానికి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే శివరామరాజు సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.


నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య


తల్లిపాలు వారోత్సవాల్లో మాట్లాడుతున్న జడ్పీటీసీ లలితాదేవి, సర్పంచ్ గణపతి

తల్లిపాలు బిడ్డకు దివ్యౌషధం

ఆకివీడు: తల్లిపాలు పుట్టిన బిడ్డకు దివ్యఔషధమని జడ్పీటీసీ మన్నే లలితాదేవి, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. శనివారం స్థానిక గొల్లవీధిలోని అంగన్‌వాడి సెంటర్‌లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. లలితాదేవి, గణపతి, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు, పంచాయతీ బోర్డు సభ్యుడు అడపా అబ్బులు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగిస్తే రోగనిరోధకశక్తి పెంపొందుతుందన్నారు. తల్లులు పుట్టిన బిడ్డలకు ఆరు నెలల దాకా పాలిస్తే రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యవంతులు ఉంటారన్నారు. శిశు మరణాలు సంభవిస్తున్నాయంటే దానికి కారణం తల్లిపాలు ఇవ్వకుండా డబ్బా పాలు ఇవ్వడం వలనే అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందించాలన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల మంది గర్భవతులున్నారని వారందరికి ప్రభుత్వం అన్న అమృతహస్తం ద్వారా పాల ప్యాకెట్స్ అందిస్తుందని ఐసీడీఎస్ అధికారిణి లక్ష్మీసర్వస్వతి అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రత్నకుమారి, కిమిడి నాగరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు ఉన్నారు. -


పింఛన్లు తీసుకోవడానికి నిరీక్షిస్తున్న వృద్ధులు

పింఛన్ల కోసం ఇబ్బందులు..

ఆకివీడు: దేవుడు వరమిచ్చినా..పూజారి వరమివ్వట్లేదన్నట్టుగా పింఛనుదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ప్రతీ నెలా అర్హులకు పింఛన్లు అందించే సమయంలో సర్వర్లు పనిచేయకపోవడంతో వారికి నిరీక్షణలు తప్పడంలేదు. పింఛను తీసుకోవడానికి ఉదయం వచ్చి సాయంత్రానికి వెళ్ళవలసి వస్తుందని పండుటాకులు వాపోతున్నారు. గ్రామాల్లో మరిన్ని సెంటర్లు ఏర్పాటుచేసి తొందరగా అందచేసే ప్రయత్నం చేయాలని, అధికారులు తమ ఇబ్బందులు అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

ప్రాధాన్యక్రమంలో రోడ్ల అభివృద్ధి

ఆకివీడు: గ్రామంలో రహదారులు ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. శనివారం భుజబలరాయుడు చెరువు గట్టు రోడ్‌కు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వారపుసంతలోని కనకదుర్గమ్మ గుడి దగ్గర సిమెంట్ రోడ్డు నుంచి అగస్త్యేశ్వరస్వామి దేవాలయం వరకు 173 మీటర్లకు సంబంధించి ఎమ్మెల్యే-ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ రహదారి వేయడం వలన స్థానికులు, వారపుసంతకు వెళ్ళే ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లా వెంకట్రా వు, పంచాయతీ బోర్డు సభ్యుడు రవి, గుత్తేదారుడు ఉత్తరిల్లి నరసింహరాజు తదితరులు ఉన్నారు.


సీసీ రోడ్డు శంకుస్థాపన పనులు ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ గణపతి

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల రక్తదానం

భీమడోలు: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. భీమడోలు శ్రీ వెంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి సంబంధించిన సెంట్రల్ బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కళాశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు శ్యామ్ సుందర్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు సవలం రాము, జంగం రాము, భవానీసింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేరము శిక్ష



నకిలీ వీసాలతో మోసగిస్తే చర్యలు

మందా శ్రీనుబాబు, న్యాయవాది, పిప్పర

గల్ఫ్ దేశాల్లో మంచి జీతం, చక్కని భోజన వసతులు అని మోసం చేసి విజిట్ వీసాలతో కష్టమర్లను తీసుకుని వెళ్ళి వదిలివేసిన వారిపై ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ఐపీసీ 420 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. నకిలీ వీసా ఇచ్చినందుకు ఇమ్మిగ్రేషన్ యాక్ట్ కింద నేరం నమోదు అవుతుంది. సొమ్ము తీసుకుని నమ్మించి మోసం చేసినందుకు నేరం రుజువైతే ఐపీసీ 420 ప్రకారం ఏడేళ్ళు జైలుశిక్ష, జరిమానా విధించవచ్చు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 184 ప్రకారం రూ.1000ల జరిమానా, ట్రిపుల్ రైడింగ్‌కి పాల్పడితే సెక్షన్ 177 (21) రూ. 200, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే 177 (19) ప్రకారం రూ.200లు జరిమానా విధిస్తారు.

● గణపవరం

పేకాట శిబిరంపై దాడి

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురంలో శుక్రవారం రాత్రి పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 15,120లు స్వాధీనం చేసుకున్నట్లు చేబ్రోలు ఎస్‌ఐ తాడి నాగ వెంకటరాజు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఫిదా
కుమారి	నక్షత్రం

భీమడోలు :

శ్రీనివాస	గౌతమ్ నంద
శ్రీ వెంకటేశ్వర	

'ఉపాధి' పథకంలో సొమ్ము దుర్వినియోగం

గుర్తించిన సామాజిక తనిఖీ బృందాలు
నలుగురికి పింఛన్లు రద్దు
ఆగడాలలంక కాల్వ తవ్వకాల్లోనూ అవినీతి?



ప్రజావేదికలో సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్న ఏపిడి దోసిరెడ్డి

భీమడోలు: భీమడోలు మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో రూ. 7 వేల 476 దుర్వినియోగం జరిగినట్టు సామాజిక తనిఖీ బృందాలు గుర్తించాయి. భీమడోలు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 10వ విడత ఉపాధి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీల ప్రజావేదిక సదస్సు శనివారం జరిగింది. కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా డ్వామా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వై.దోసిరెడ్డి, రాష్ట్ర రిసోర్సు పర్సన్ టి.నందిని హాజరై తనిఖీ బృందాలు గుర్తించిన అంశాలను వెల్లడించారు. మండలంలో 2 వేల 324 పనులకు 5 కోట్ల 88 లక్షల రూపాయలు ఉపాధి పనులకు వెచ్చించారు. ఉపాధి పనుల్లో ప్రధానంగా ఫాంపాండ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేయగా, వర్మి కంపోస్టుల్లో వానపాములు లేకపోవడాన్ని తనిఖీ బృందాలు గుర్తించి సభలో ఫిర్యాదు చేశారు. దుర్వినియోగమైన సొమ్ము ఆయా ఉపాధి సిబ్బంది నుంచి రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దోసిరెడ్డి అన్నారు. అలాగే ఆగడాలలంకలో కాలువ తవ్వకాల్లో లక్షా 2 వేల 453 రూపాయ దుర్వినియోగం అయ్యాయని, తనిఖీ బృందాల నివేదికను పరిశీలించి ఏపీడీ, తదితర అధికారులతో విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.

నలుగురికి పింఛన్లు రద్దు

ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ వృద్ధాప్య, వితంతు పింఛన్లు తీసుకుంటున్న నలుగురు మహిళలకు పింఛన్లు రద్దు చేయాల్సిందిగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు పింఛన్ల ఏపిడి అప్పారావు వెల్లడించారు. భీమడోలులో ముగ్గురు అంగన్‌వాడీ ఆయాలతోపాటు ప్రభుత్వ పింఛను సొమ్ము తీసుకుంటూ వితంతు పింఛను సొమ్మును కూడా 12 ఏళ్ళుగా తీసుకుంటున్న యాళ్ళ మరియమ్మ పింఛన్‌ను రద్దు చేయడంతోపాటు ఆమె నుంచి 35 వేల రూపాయలు రికవరీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

అలాగే వెలుగు శాఖ ఆధ్వర్యంలో పంపిణీ అవుతున్న స్కాలర్‌షిప్ మండలంలో పలువురు విద్యార్థుల పేర్లతో వేరే వ్యక్తులు పొందినట్టు సభలో తనిఖీ బృందాలు వెల్లడించాయి. అలాగే ఆమ్ ఆద్మీ బీమా పథకంలో ప్రభుత్వ ఉద్యోగికి 30 వేల రూపాయల బీమాను అందజేసినట్టు తనిఖీ బృందాలు సభ దృష్టికి తెచ్చాయి. సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకుంటామని ఏపిడి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటీసీ పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ పుల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కైకరంలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహిస్తున్నదృశ్యం

తల్లిపాలపై అవగాహన ర్యాలీ

ఉంగుటూరు: తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని కైకరం సర్పంచ్ యాళ్ళ సుజీవరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కైకరంలో ఐసీడీయస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. చేబ్రోలులో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సెక్టార్ సూపర్‌వైజర్ యం.మేరీ పాల్గొన్నారు.

కురెళ్లగూడెంలో...

భీమడోలు: కురెళ్ళగూడెంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో శాంతిదాత స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి డేవిడ్‌రాజు, స్థానిక ఏఎన్‌ఎం వెంకటలక్ష్మి పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు పలు రకాల పౌష్టికాహార వంటలు వండి ప్రదర్శనలు నిర్వహించారు.

జల్లికొమ్మరలో సీమంతాలు...

జల్లికొమ్మర (గణపవరం): తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని జల్లికొమ్మర గ్రామంలో బాలింతలకు పాలు, గుడ్డు, పౌష్టికాహారాన్ని అందించారు. అనంతరం సీమంతాలు నిర్వహించి చీరలు, స్వీట్లు, గాజులు, పూలు సర్పంచ్ నాగమణి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ కవలకోదండ రాంబాబులు తదితరులు పాల్గొన్నారు. పిప్పర అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవాన్ని సర్పంచ్ కొప్పిశెట్టి ఏసుబాబు అధ్యక్షతన నిర్వహించారు.

వైఎస్ జగన్‌ను తక్షణం అరెస్టు చేయాలి

పోలీసులకు టీడీపీ నాయకుల ఫిర్యాదు



భీమడోలు ఎస్ఐకు ఫిర్యాదు పత్రాన్ని ఇస్తున్న టీడీపీ నాయకులు

భీమడోలు: సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ టీడీపీ భీమడోలు మండల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున భీమడోలు పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్ళి జగన్‌ను అరెస్టు చేయాలని ఎస్ఐ వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, ఎంపీపీ రామతులసమ్మ, ఏఎంసీ ఛైర్మన్ పుల్లయ్యనాయుడు మాట్లాడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉంగుటూరులో జగన్ దిష్టిబొమ్మ దహనం, రాస్తారోకో

ఉంగుటూరు: జగన్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో ఉంగుటూరు జాతీయ రహదారి వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించారు. ర్యాలీగా వచ్చి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కడియాల రవిశంకర్, జడ్పీటీసీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ పాతూరి విజయ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మారిశెట్టి లోకనాధ శివప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

'రాస్తారోకోకు చట్టాలు వర్తించవా?'

ఉంగుటూరు: తమ న్యాయమైన కోర్కెల కోసం శాంతియుతంగా పాదయాత్ర చేస్తామంటే పోలీసులు 144సెక్షన్ అమలులో ఉందని చెబుతున్నారని, అదే అధికార పార్టీ నాయకులు రాస్తారోకోలకు ఈ చట్టాలు వర్తించవా అని ఉంగుటూరు మండల కాపు సంఘం అధ్యక్షులు యెగ్గిన ఇంద్రజిత్ ప్రసాద్ ప్రశ్నించారు. శనివారం కైకరంలోని తన నివాసంలో కాపు సంఘ సమావేశంలో మాట్లాడారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరంలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. జూలై నెలకు సంబంధించి హుండీలో రూ.60 వేలు భక్తుల నుంచి విరాళంగా వచ్చింది. ఈ మొత్తాన్ని కైకరం స్టేట్ బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

కోల్లేరు గ్రామాల్లో స్వాస్థ్య విద్యావాహిని

భీమడోలు: మండలంలోని ఆగడాలలంక, లక్ష్మీపురం గ్రామాల్లో ఆశ్రం వైద్యవిద్యార్థులు స్వాస్థ్య విద్యావాహిని కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాలయాలను సందర్శించిన ఆశ్రం వైద్య విద్యార్థులు కిషోర్, ప్రేమ్‌చంద్, కోమలి, భార్గవ్‌లు ప్రాథమిక స్థాయి నుంచి ప్రజలు ఆచరించాల్సిన ఆరోగ్యపు అలవాట్లు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎంపిహెచ్‌వో లక్ష్మణరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 4 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు
కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ



గణపవరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గన్ని

గణపవరం: ప్రభుత్వం గణపవరం పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరు చేసిందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. శనివారం గణపవరంలోని టీడీపీ పట్టణ కార్యాలయంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎల్‌కె శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గణపవరం పట్టణంతో పాటు ఇందిరమ్మ కాలనీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరైందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడేళ్ళ కాలంలో ఇప్పటి వరకు నూతనంగా మంజూరైన 65 పింఛన్లతో కలిపి మొత్తం 600 పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నంద్యాల మదన్‌మోహన్ లచ్చిరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు దండు వెంకట్రామరాజు (రాము), మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ఇంటూరి చంద్రమోహన్‌రావు, మండల పరిషత్ వైస్ ఛైర్మన్ సరిపల్లె శ్రీనివాసరాజు, పార్టీ మండల కార్యదర్శి యాళ్ళ సుబ్బారావు, పార్టీ యూత్ అధ్యక్షుడు కవల కోదండరాంబాబు, ఎంపీటీసీ ఉన్నమట్ల సునీత, ఏఎంసీ ఛైర్మన్ పాతూరి విజయ్‌కుమార్, పార్టీ మండల ప్రచార కార్యదర్శి తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కైకరంలో కొత్త పింఛన్ల పంపిణీ...

ఉంగుటూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. శనివారం కైకరంలో కొత్తగా వచ్చిన ఫించన్‌లను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. మండలంలో 325 కొత్త ఫించన్‌లు మంజూరు కాగా కైకరంలో 30 పింఛన్లు మంజూరయ్యాయి. కార్యక్రమంలో గన్నివీరాంజనేయులతో పాటు జడ్పీటీసీ చింతల శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ పాతూరి విజయ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు కడియాల రవిశంకర్, ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, సర్పంచ్ యాళ్ళ సుజీవరావు, దాపర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం

గణపవరం: సరస్వతీ నిలయాలైన కళాశాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి విజ్ఞప్తి చేశారు. గణపవరం చింతలపాటి బాపిరాజు జూనియర్ కాలేజీలో పక్వాడ కార్యక్రమాన్ని 5వ రోజు విద్యార్థులు శ్రమదానం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించి, వర్షపునీరు వెళ్ళేలా బాటలు తీర్చిదిద్దారు.

నాచుగుంటలో అన్నీ సమస్యలే: పుప్పాల

ఉంగుటూరు: నాచుగుంట గ్రామంలో అన్ని సమస్యలే అని పట్టించుకునే నాథుడే లేడని ఉంగుటూరు నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం నాచుగుంటలో గడపగడపకు వైసీపీ కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య ప్రభుత్వ స్కూళ్లలోనే లభిస్తోంది

పెనుగొండ : విలువలతో కూడిన విద్య ప్రభుత్వ స్కూళ్లలోనే లభిస్తోందని ప్రధానోపాధ్యాయురాలు ఐఎన్ పద్మావతి అన్నారు. ఆబోతుల దిబ్బలోని ఎంపీపీ స్కూలులో శనివారం ఎస్ఎంసీ ఛైర్మన్ కే. పాపారావు, వైఎస్ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు స్వంత ఖర్చులతో బూట్లు, టైలు, బెల్ట్‌లు, ఐడీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు వినియోగించుకుని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

నేరము-శిక్ష



మాదక ద్రవ్యాలను ఉపయోగించడం నేరం

కె.రామకృష్ణ, ఎస్ఐ, పోడూరు

మాదక ద్రవ్యాలను తీసుకువెళ్లినా, వాడినా, అమ్మినా, ప్రోత్సహించినా శిక్షార్హులవుతారు. ప్రస్తుతం ఈ కేసులుపై ప్రభుత్వ ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఆదేశాలతో ప్రతీ చోటా నిఘా ఉంచాం. చోరీలు నివా రణకు ప్రత్యేక గస్తీని ఏర్పాటు చేశాం.ప్రజలు తమ సమస్యలను పోలీసులు దృష్టికి తీసుకునిరావాలి. దళారులను ఆశ్రయించి మోసపోవద్దు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజలకు రక్షణ కల్పించేందుకు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు ఉన్నారు.

● పోడూరు

ఆచంట మండల అధికారులు ఫోన్ నంబర్లు

తహసీల్దార్ -	9491041461
ఎంపీడీవో-	9493742405
ఆర్అండ్‌బీ ఏఈ-	9440818721
హౌసింగ్ ఏఈ-	7799722472
ఎలక్ట్రికల్ ఏఈ -	9440812797
ఏఈ, డ్రెయిన్స్-	9491066980
వ్యవసాయాధికారి	8886612972
ఎస్ఐ -	9440796670
ఎంఈవో -	9949510501
మీసేవా కేంద్రం-	08814-235919

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	గౌతమ్‌నందా
వల్లూరు :	
విజయకృష్ణ	గౌతమ్‌నందా
పెనుగొండ :	
వినర్వా	డీజే

పీహెచ్‌సీల్లో సమస్యలు పరిష్కరించండి

మంత్రి పితాని సత్యనారాయణ

పోడూరు : ఆచంట నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) కె.కోటేశ్వరిని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ ఆదేశించారు. శనివారం సాయంత్రం డీఎంఅండ్‌హెచ్‌వో కోటేశ్వరి కొమ్ముచిక్కాలలోని మంత్రి పితాని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు, వైద్యాధికారులుతో పీహెచ్‌సీల్లో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పితాని మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో రోగులకు అందించే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా డీఎంఅండ్‌హెచ్‌వో కోటేశ్వరిని మంత్రి పితాని ఆదే శించారు. పోడూరు, ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ మండలాలకు చెందిన పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు, కమిటీ డైరెక్టర్లు, వైద్యాధికారులు డీఎంఅండ్‌హెచ్‌వో కోటేశ్వరికి తమ సమస్యలును వివరించారు. త్వరలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.

పెనుమంట్ర : పెనుమంట్ర మండలం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, శనివారం డీఎంఅండ్‌హెచ్‌వో కె.కోటేశ్వరీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసూతీ సేవలు, అవుట్ పేషంట్ వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఓపీ పెంచాలని వైద్యులకు సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారి గంగునాయుడును ఆదేశించారు. ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలల్లో పారిశుధ్యం క్షీణించకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని వైద్యులను హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత, వైద్యాధికారి గంగునాయుడు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి పితానిని కలిసిన డీఎంఅండ్‌హెచ్‌వో కోటేశ్వరి

ఒకే టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధులు నివారణ

పోడూరు : ఒకే ఒక్క టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించవచ్చని పెనుమదం సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి అన్నారు. పెనుమదం జడ్పీ హైస్కూల్‌లో పోడూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకా శిబిరాన్ని శనివారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, తల్లిదండ్రులు తమ చిన్నారులుకు టీకాలు వేయించాలని కోరారు. ఎంపీటీసీ దేవరపు పద్మ నాగలక్ష్మి మాట్లాడుతూ ఎంఆర్ టీకా వేయించుకున్న చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధులు భవిష్యత్తులో దరిచేరవన్నారు. టీకాలు పట్ల తల్లిదండ్రులకు వైద్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పెనుమదం నీటి సంఘం డైరెక్టర్ శ్రీనివాసుల శ్రీరామ్, పోడూరు పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎ.దేవదాసు, హైస్కూల్ హెచ్ఎం కె.మోహన్‌రావు, పీహెచ్‌సీ ఏఎన్ఎంలు, అంగనవాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి



రావిచెట్టు, వేపచెట్టుకు చేస్తున్న పెళ్లి చేస్తున్న దృశ్యం

రావి, వేపచెట్లకు పెళ్లి

పెదమల్లం(ఆచంట) : పెదమల్లంలో వేపచెట్టుకు, రావిచెట్టుకు పెళ్లి చేశారు. బ్యాంక్ కెనాల్ పక్కన కొన్నేళ్లుగా రావి, వేప చెట్టు కలిసి ఉంటున్నాయి. తూర్పుగోదావరి జిల్లా మోరి గ్రామానికి చెందిన తాడి ఏసుబాబు, మణి దంపతులు ఆధ్వర్యంలో పురోహితులు, సన్నాయి మేళాలు మధ్య శనివారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు అత్యంత వైభవంగా, వేప చెట్టుకు, రావి చెట్టుకు పెళ్లి చేశారు. పురోహితుల వేద మంత్రాలు మధ్య పెళ్లి తంతు నిర్వహించారు. వందలాది మంది ఈ వేడుకలో పాల్గొన్నారు. పెళ్లికి హాజరైన వారికి తాడి ఏసుబాబు, మణి దంపతులు భోజన ఏర్పాట్లు చేశారు. వేపచెట్టు, రావిచెట్టు పెళ్లిని తిలకించడానికి గ్రామస్తులతోపాటు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు రావడం విశేషం.

పశుసంపద వృద్ధికి చర్యలు తీసుకోవాలి

పెనుగొండ : పశుసంపదను వృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఆచంట వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు అన్నారు. పెనుగొండ మండలం నడుపూడిలో వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సురేష్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ మాట్లడుతూ ఒకప్పుడు పాడితో తులతూగే పల్లెల్లో కూడా నేడు పశుపోషణ మాని ప్యాకెట్ పాలపైనే ఆధారపడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. పశుపోషణపై యువత దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రొంగల రవికుమార్, ఏఎంసీ సభ్యులు మన్నే లక్ష్మీనారాయణ చౌదరి, పెనుగొండ పీహెచ్‌సీ ఛైర్మన్ కేతా సత్యనారాయణ, నడుపూడి సర్పంచ్ కే శవరపు రేణుక, ఎంపీటీసీ సభ్యులు కాండ్రేకుల లక్ష్మి, నీటి సంఘాధ్యక్షులు బొక్కా విశ్వనాధం, గుత్తుల లోకేష్, పశు వైద్యులు ఏడీఏ డాక్టర్ శశికుమార్, డాక్టర్ సునీల్, డాక్టర్ రామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 200 పశువులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.



నడుపూడిలో పశువైద్య శిబిరం ప్రారంభిస్తున్న సురేష్‌బాబు



తనిఖీ చేస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ

పోడూరు : మండలంలోని జిన్నూరు, పండితవిల్లూరు, తూర్పుపాలెం గ్రామాల్లో నిర్మించిన రోడ్లను, నిర్మాణంలో ఉన్న రోడ్లును శనివారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తూర్పుపాలెంలో సుమారు రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లును, పండితవిల్లూరులో రూ.46 లక్షల 50వేలుతో నిర్మించిన రోడ్లును భీమవరం క్వాలిటీ కంట్రోల్ డీఈ నాగవర్మరాజు, జేఈ ప్రసాదరాజు తనిఖీ చేశారు. రూ.కోటి వ్యయంతో నిర్మి స్తున్న జిన్నూరు- పెచ్చెట్టిపాలెం రోడ్డు నిర్మాణ పనులును వారు తనిఖీ చేశారు. మెటీరియల్, నిర్మాణ పనులు నాణ్యతపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట పోడూరు పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ సత్యనారాయణ కాంట్రాక్టర్ అనిశెట్టి ఆదియ్యనాయుడు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు

పెనుమంట్ర : విద్యార్థులు చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పదో తరగతి భవిష్యత్తుకు తొలి మెట్టు లాంటిదని భీమవరానికి చెందిన శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. పెనుమంట్ర మండలం పొలమూరులోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చెరుకువాడ మహాలక్ష్మమ్మ పేరిట పేద విద్యార్థులకు విద్యాసామగ్రి అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి సహాయం కావాలన్న తాను అందిస్తానని, పేద విద్యార్థులకు సహాయం అందించటానికి దాతలు ఎంతో మంది ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్. తాతయ్య, ఉపాధ్యాయులు బంగా రాజశేఖర్, పి.శ్రీనివాసరావు, బీజీపీ గ్రామ అధ్యక్షుడు యామజాల కాశీ విశ్వనాథ్, నాగరాజు, విజయ్, వినయ్, రాజేశ్, శేఖర్, మణికంఠ, విక్రమ్, ప్రసాద్, మల్లికార్జున, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

భవ్యభారతిలో ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే

ఆచంట : ఫ్రెండ్‌షిప్‌డేను భవ్యభారతి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆదివారం జరిగే ఫ్రెండ్‌షిప్‌డే పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే పాఠశాలలో కార్యక్రమం నిర్వహించామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.





బంగారం విరాళంగా అందజేస్తున్న దృశ్యం

మహిషాసుర మర్దిని అమ్మవారికి 8 గ్రాముల బంగారం విరాళం

భీమవరం టౌన్ : భీమేశ్వర స్వామి దేవస్థానంలో మహిషాసుర మర్దిని అమ్మవారికి బంగారు కిరీటం చేసే నిమిత్తం దాత పూసరపు పొందు రంగరావు కుటుంబ సభ్యులు శనివారం 8 గ్రాముల 480 మిల్లీ గ్రాముల బంగారాన్ని విరాళంగా అందించారు. ఆలయానికి వచ్చిన దాత దేవస్థానం ఛైర్మన్ యిర్రింకి వెంకటేశ్వరనాయుడుకు అందజేశారు. ముందుగా స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. అదేవిధంగా వేంద్ర రమేష్ కుమారుడు మోహన శ్రీకార్తికేయ పుట్టిన రోజును పురస్కరించుకుని అమ్మవారికి 8గ్రాముల బంగారం, దేవస్థానం ఆధ్వర్యంలో తయారు చేయిస్తున్న నూతన రథానికి 10వేల116 రూపాయలు విరాళంగా అందించారు.



బంగారం విరాళం అందిస్తున్న దృశ్యం

మావుళ్లమ్మకు 4గ్రాముల బంగారం

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారికి దాత 4 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందించారు. పట్టణానికి చెందిన ఈని శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు అందజేశారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. ఆలయ తరపున ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అడ్డాల సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం... మావుళ్లమ్మ దేవస్థానానికి ఉండిరోడ్డులోని స్థలంలో నిర్మించిన మావుళ్ళమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను 12వ తేదీన మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రారంభిస్తారని దేవస్థానం సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే అంజిబాబు, మునిసిపల్ చైర్మన్ చినబాబు, తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
పద్మాలయ కాంప్లెక్స్ :	వైశాఖం, శమంతకమణి
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హాల్	ఫిదా, గౌతమ్‌నంద
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి, దండుపాళ్యం-2
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద ఫిదా, శమంతకమణి, వైశాఖం, నిన్నుకోరి, వార్ ఆఫ్ దిప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, డనకిర్క్

జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాలలు..

పట్టణంలో జగన్ దిష్టిబొమ్మ దహనం
పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నాయకుల ఫిర్యాదు

భీమవరం : ప్రజాస్వామ్య దేశంలో వ్యక్తిగత దూషణలకు దిగజారి ఓ ఫ్యాక్షనిస్ట్‌లా ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ప్రజానాయకుడు చంద్రబాబుపై సహనం కోల్పోయి నడి రోడ్డులో కాల్చి చంపాలంటూ జగన్ స్థిమితం లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారంటూ విమర్శించారు. శనివారం భీమవరం ప్రకాశం చౌక్‌లో జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నేత మెంటే పార్థసారథి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఎప్పుడు ముఖ్యమంత్రి అయిపోదామోనని జగన్ ఆరాటపడుతూ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని,ఇలా అయితే ఆయనను ప్రజలు తరిమికొట్టడం ఖాయమని విమర్శించారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు) మాట్లాడుతూ బాధ్యతాయుత పాత్ర పోషించాల్సిన ప్రతిపక్ష నాయకుడు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా మాట్లాడటం సరికాదన్నారు. అనంతరం ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడారు.

జగన్‌పై ఫిర్యాదు.. ధర్నా అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఎస్ఐ డి.వెంకటేశ్వరరావుకు జగన్మోహన్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ చెల్లబోయిన వెంకటసుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు గనిరెడ్డి త్రినాద్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ యిందుకూరి రామలింగరాజు, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మెరగాని నారాయణమ్మ, తెలుగు యువత అధ్యక్షుడు మద్దుల రాము, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గంటా త్రిమూర్తులు, కార్యదర్శి ఈపి శేషు, మావుళ్ళమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తి, టీడీపీ అధికార ప్రతినిధి మామిడిశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సీఐ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ప్రకాశం చౌక్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులు

జగన్ మాటలను వక్రీకరించి నిరసనలా!

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం టౌన్ : నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా వైసీపీ అధినేత జగన్మోహన రెడ్డి మాటలను వక్రీకరించి టీడీపీ నాయకులు దిష్టి బొమ్మను దహనం చేయడం, నిరసనలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయవాడలో ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగను హత్య చేసినపుడు ఈ టీడీపీ నాయకులంతా ఏమైపోయారని ఆయన ప్రశ్నించారు. ముద్రగడ పద్మనాభాన్ని, ఆయన కుమారుడిని పోలీసులు లాఠీతో కొట్టి ఈడ్చుకు వెళ్ళినపుడు ఏమయ్యారన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. 2019లో జగన్ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు ఎలా వ్యవహరించాలో నాయకులకు చంద్రబాబు శిక్షణ ఇచ్చినట్టుగా నిరసన ఉందని ఎద్దేవా చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి చేపడితే వైసీపీ తరుపున ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఇంకా గాదిరాజు సత్య సుబ్రహ్మణంరాజు, పేరిచర్ల సత్యనారాయణరాజు, కోడే యుగంధర్, కొల్లి ప్రసాద్, రేవూరి గోగురాజు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

మద్యం దుకాణం వద్దు

భీమవరం క్రైం : పట్టణంలో సీఎస్ఎన్ విద్యా సంస్థలకు వెళ్ళే దారిలోను, జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్), ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ సిఎస్ఎన్ కళాశాల సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కౌముజు స్వర్ణ మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల ఎంతోమంది అనారోగ్యాల పాలవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అలాంటి మద్యం దుకాణాలను నివాసాలు, కళాశాలల దగ్గరలో ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణాలకు, గ్రామాలకు దూరంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి వాసంతి, మహిళా సంఘ కార్యదర్శి కె సత్యవతి, కౌముజు భవానీ, వసుధ, సతీష్, మధుబాబు, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.



మద్యం దుకాణం వద్దంటూ నినాదాలు చేస్తున్న మహిళా సంఘాలు

నల్ల బ్యాడ్జిలతో కార్మికుల నిరసన ప్రదర్శన

భీమవరం అర్బన్ : ఎన్నో ఏళ్ళుగా మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారి ఇబ్బందులను తెలుపుతూ ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల నూతన టెండర్ల విధానాన్ని ప్రకటించడం దారుణమని ఏఐటీయూసీ, సీఐటీయూ ఏరియా కార్యదర్శులు చెల్లబోయిన రంగారావు, ఆంజనేయులు అన్నారు. కాంట్రాక్టు కార్మికుల నూతన టెండర్ల ప్రక్రియను నిరసిస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జిలతో ప్రకాశంచౌక్‌లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులు, ప్రభుత్వ రంగంలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల పొట్ట కొట్టే విధంగా తెచ్చిన జీవో 279ని వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం రద్దు చేయని పక్షంలో అన్ని పార్టీలతో కార్మికులు ఉద్యమాలు చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులకు భద్రత రక్షణ కల్పించేందుకు 151 జీవోను సమాన పనికి సమానవేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కిల్లారి మల్లేశ్వరరావు, ఎంసీపీఐ కె.మహంకాళి, జి.మంగారావు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు ఆకుల కొండాజీ, రెల్ల రాము, నీలాపు శ్రీను, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం చౌక్‌లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

కల్యాణ మండపం మరమ్మతులపై ఆరా

భీమవరం టౌన్ : పట్టణంలోని 15వ వార్డులోని చిగిడీల పేటలో మునిసిపాలిటీ నిర్మించిన కల్యాణ మండపాన్ని వినియోగించుకునేందుకు వీలుగా పనులను చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ సిహెచ్.నాగరసింహారావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మరమ్మతులకు అధికారులు టెండర్‌లను పిలిచిన నేపథ్యంలో చేపట్టే పనుల వివరాలను ఆయన ఆరా తీశారు. మండపం బయట ఇసుకతో ఉండడంతో ఆ ప్రాంతంలో వాకింగ్ రాయిని వేయాలని, కిటికీలకు అద్దాలను ఏర్పాటు చెయ్యాలని, ఫ్యానులు, ఇతర విద్యుదీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. అదే సందర్భంలో పాడైపోయిన డ్రెయిన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

ఐరన్, స్టీల్ డిజైన్ షాపుల సంఘం నూతన కమిటీ

భీమవరం : పట్టణంలో ది భీమవరం ఐరన్ అండ్ స్టీల్ డిజైన్ షాపుల సంక్షేమ సంఘానికి నూతన కమిటీ ఎన్నికైంది. శనివారం సంఘ గౌరవాధ్యక్షుడు తూరుపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సింహాద్రి అప్పన్న దేవస్థానంలో జరిగిన సమావేశంలో ఉల్లింగల వీర్రాజు పర్యవేక్షణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అప్పికొండ రామతులసీ(రాము), కార్యదర్శిగా తూరుపాటి కశ్యపరామ(రాము) ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా వానపల్లి సూర్యప్రకాష్, సహాయ కార్యదర్శి కళ్యాణి నరసింహారావు, కోశాధికారిగా ఉండవల్లి బాలకృష్ణ, సహాయ కోశాధికారిగా గాదిరాజు వెంకటరాజు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

నీటి లీకేజీ ప్రాంతాల గుర్తింపు

భీమవరం టౌన్ : పట్టణంలోని 7వవార్డులోని మారుతీ నగర్ కాలనీలో మంచినీరు కలుషితం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించడానికి అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. చివరకు శనివారం ఏఈ విమల పరిశీలించి, 7 లీకులను గుర్తించారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. వెంటనే లీకులను అరికట్టి స్వచ్ఛమైన నీరు అందేలా చూడాలని ప్రాంత ప్రజలు కోరారు.

మద్దాల రామారావుకు నవుడూరు కళాపీఠం సంతాపం

వీరవాసరం : ప్రముఖ రంగస్థల నటుడు మద్దాల రామారావుకు మండలంలోని నవుడూరుకు చెందిన నవుడూరు చైతన్య సంగీత నాటక కళాపీఠం సంతాపం తెలిపింది. ఈ మేరకు శనివారం వ్యవస్థాపకుడు లింగం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామారావు ఆదర్శ పురుషుడని ఆయన అలుపెరగని కళాకారుడని పేర్కొన్నారు. అటువంటి మహానటుడు నాటకరంగంలో పుట్టరని సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో కవురు బ్రహ్మానందరావు, వై.వెంకటగిరిరావు, వై.వెంకటేశ్వరరావు, నారాయణమూర్తి, వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై అసంతృప్తి..!

వీరవాసరం మండల సమావేశంలో అధికారులను ప్రశ్నించిన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు

వీరవాసరం : మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. శనివారం ఎంపీపీ కవురు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వీరవాసరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఐకేపీ ఐసీడీఎస్ ఎన్ఆర్ఈజీఎస్ శాఖల పరిధిలో జరిగే అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరుకాకుండా క్రిందిస్థాయి సిబ్బందిని సమావేశానికి పంపడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు సమావేశాల నుంచి ఈ శాఖలకు చెందిన పీవో, ఏపీఎం, తదితరులు హాజరు కాకపోవడాన్ని ప్రశ్నించారు. అభివృద్ధి అంశాలపై సమీక్షా సమయంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న అన్న అమృత హస్తం పథకం పలు గ్రామాల్లో సక్రమంగా అమలు జరపడం లేదని జడ్పీటీసీ మానుకొండ ప్రదీప్, ఎంపీటీసీ పొలమూరి బులిరాజు, సర్పంచ్ గెద్దాడ సుబ్రమణ్యం తదితరులు నిలదీశారు. ఐకేపీ పరిధిలో జరిగే చంద్రన్న బీమా, చంద్రన్న రైతు క్షేత్రాలు, ఐఎస్ఎల్ సర్వే, తదితర అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోలేరు ఎంపీటీసీ పొలమూరి బులిరాజు, ఐకేపీ సీసీకి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తోలేరులో జ్యోతి గ్రూపునకు సంబంధించి రుణాల రికవరీపై వివాదం తలెత్తింది. ఉపాధి హామీ పనులు జరిగే తీరుపై టెక్నికల్ అసిస్టెంట్‌ను నిలదీశారు. అనంతరం తదుపరి సమావేశాలకు మండలస్థాయి అధికారులు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

ఐదు గ్రామాల్లో 400 మొక్కలు..

'వనం మనం' కార్యక్రమంలో మొక్కలు నాటడానికి ఐదు గ్రామాలను ఎంపిక చేశారు. కిలో మీటరుకు 400 మొక్కలు చొప్పున నాటేందుకు అనుమతులు లభించాయి. కొణితివాడ, బొబ్బనపల్లి, ఉత్తరపాలెం, తోకలపూడి, బాలేపల్లి గ్రామాల్లో వీటిని నాటనున్నారు. మిగిలిన గ్రామాలకు దశలవారీగా అనుమతులు ఇస్తారని ఆయా శాఖాధికారులు తెలిపారు. సమీక్ష అనంతరం మండల పరిషత్ పరిధిలో పలు కార్యక్రమాలకు సంబంధించి తీర్మానాలను ఆమోదించారు. ఎంపీడీవో పి.జగదాంబ, డిప్యూటీ తహసీల్దార్ డి.మహేష్, ఎంపీటీసీలు చికిలే మంగతాయారు, పాలా లక్ష్మీకుమారి, మోగంటి నాగేశ్వరరావు, రొంగల కృష్ణవేణి, కొమ్మన నాగఆదిలక్ష్మి, పులగం సుబ్రహ్మణ్యం, బులిరాజు, గాడి సుబ్బారావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కవురు శ్రీనివాస్

నేరము-శిక్ష



హత్య కేసు రుజువైతే యావజ్జీవం

చెల్లబోయిన రంగారావు,
న్యాయవాది, భీమవరం

హత్య చేసిన కేసులో నిందితుడిపై 302 సెక్షన్ కింద కేసు నమోదవుతుంది. ఈ కేసులో ముద్దాయి అని రుజువైతే యావజ్జీవమే. 304పార్ట్-2 సెక్షన్ హత్య కేసులోనే మరో సెక్షన్ కింద నమోదవుతుంది. ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువైతే యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే 304బి అనే సెక్షన్ కూడా హత్య కేసుకు సంబంధించిన సెక్షన్. ఈ సెక్షన్‌లో నిందితుడిపై నేరం రుజువైతే యావజ్జీవ శిక్ష కోర్టు విధించే అవకాశం ఉంది. 307సెక్షన్ ఎవరైనా అవతలి వారిని హత్య చేయడానికి ప్రయత్నం చేస్తే ఈ సెక్షన్ వర్తిస్తుంది. ఈ సెక్షన్‌లో నిందితుడిపై నేరం రుజువైతే 5-7సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష పడుతుంది. మహిళలపై అత్యాచారాలకు సంబంధించి అవతలి వ్యక్తిపై 376సెక్షన్ కింద కేసు నమోదవుతుంది. ఈ కేసులో ఆ వ్యక్తి నేరం చేసినట్టుగా రుజువైతే 5-7సంవత్సరాలు జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.

● భీమవరం క్రైం

ఆత్మ విశ్వాసంతో లక్ష్యాలను ఛేదించాలి

భీమవరం రూరల్ : ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించి ఆత్మ విశ్వాసంతో లక్ష్యాలను ఛేదించాలని అందరికీ స్ఫూర్తి నింపాలని మాజీ ఎంపీ యర్రా నారాయణస్వామి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తాడేరులోని జీవీఐటీ అనుబంధ జేబీఎస్ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనీస్ ఇంగ్లీషులో పట్టు సాధించి ప్రపంచంలోని అవకాశాలను చేజిక్కించుకుంటున్నారని ఉదహరిస్తూ మనం కూడా ఇంగ్లీషులో దూసుకుపోవాలన్నారు. జీవీఐటీ విద్యాసంస్థల చైర్మన్ గ్రంధి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో రాజీ పడబోమన్నారు. కళాశాల ట్రెజరర్ గ్రంధి స్వప్న విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఫ్రెషర్స్‌డే వేడుకలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా యర్రా నారాయణస్వామిని జ్ఞాపికతో యాజమాన్యం సత్కరించింది. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ గ్రంధి సురేష్, ఉపాధ్యక్షురాలు గ్రంధి వరలక్ష్మి, జాయింట్ సెక్రటరీ ఆరేటి కాశీవిశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి యర్రా నారాయణస్వామి

34మందికి పింఛన్‌ల పంపిణీ

రాయకుదురు (వీరవాసరం) : రాయకుదురు గ్రామానికి కొత్తగా మంజూరైన పింఛన్లను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇటీవల వీరవాసరం మండలానికి కేటాయించిన 330 పింఛన్లలో రాయకుదురుకు 34 మందికి కేటాయించారు. జన్మభూమి కమిటీ ఎంపిక చేసిన ఈ దరఖాస్తుదారులకు శనివారం పంచాయతీ కార్యాలయంలో నగదుతో పాటు ఎన్టీఆర్ భరోసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విప్పర్తి సౌదామణి, పోలిశెట్టి సత్యనారాయణ (దాసు) పాల్గొన్నారు.

డీఎన్ఆర్‌లో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్

భీమవరం ఎడ్యుకేషన్ : డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆర్వో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రముఖ పారిశ్రామికవేత్త వేగేశ్న అనంతకోటిరాజు అన్నారు. కళాశాలలో ఆయన సహకారంతో నిర్మించిన వేగేశ్న రామరాజు ఇంజనీరింగ్ బ్లాక్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనరసింహ రాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు)లు విద్యార్థులకు కళాశాలలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాల గురించి అభినందించారు. డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సిఫీ టెక్నాలజీస్ సంస్థ శాఖ ప్రారంభించి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో పాటు ఎంఈవోను కుదుర్చుకున్నట్టు కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగరాజు, వైస్ ప్రిన్సిపాల్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

● స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

భీమవరం అర్బన్ : భీమవరం శ్రీ ఉమాసోమేశ్వర బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో 7వ వార్డు గాంధీనగర్ అంగన్‌వాడీ పిల్లలకు దాతల సహాయంతో స్కూల్ బ్యాగ్‌లు, పలకలు, కంచాలు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ దెందుకూరి ప్రభావతి, బ్రహ్మణ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

● పుస్తకాలు అందజేత

భీమవరం అర్బన్ : స్థానిక 7వ వార్డు నెహ్రూ కాలనీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలకు డి మధు మెమోరియల్ ట్రస్ట్ తరుపున 3,4,5తరగతుల విద్యార్థులకు 100రోజుల కార్యాచరణ ప్రణాళిక అభ్యాసన దీపిక పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో మధు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బొక్కా శ్రీను, స్కూల్ హెచ్ఎం సువర్ణరాజు, ఆర్.నాయుడు, ఎస్ఎంసి ప్రెసిడెంట్ రామాయణం కుమారి, సభ్యులు నవీన, తదితరులు పాల్గొన్నారు.

● దోమలపై దండయాత్ర..

భీమవరం టౌన్ : దోమలపై దండయాత్రలో భాగంగా 5వ డివిజన్‌లోని అరుంధతి పేటలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులు మాట్లాడుతూ మురికి వాడల్లో ఇళ్ళ వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దీనివల్ల దోమలు పెరిగే ప్రమాదం ఉందనిఅన్నారు. కార్యక్రమంలో శానిటరీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు.

● పచ్చదనం-పరిశుభ్రత పాటించాలి


భీమవరం ఎడ్యుకేషన్ : వీఎస్‌కె డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో మొక్కలు దత్తత స్వీకరణ, మొక్కలు నాటే కార్యక్రమాలు కళాశాల యాజమాన్యం, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సలహా సంఘం సభ్యుడు చెరుకువాడ రంగసాయి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ కంతేటి వెంకట్రాజు మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రత పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయన్నారు. పచ్చదనం తగ్గడం వల్ల పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. కళాశాల కార్యదర్శి వబిలిశెట్టి పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విఎస్‌కె కళాశాలలో 800మంది విద్యార్థులకు ఒక్కొక్క మొక్కను అందించి పెంచేలా దత్తత స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం పర్యావరణం కాపాడుతామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

● అభివృద్ధి పనుల పరిశీలన

భీమవరం టౌన్ : పట్టణంలో పలు అభివృద్ధి పనులను శనివారం మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు) అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా 9వ వార్డులోని జరుగుతున్న డ్రెయిన్ పనులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసి ట్రాఫిక్ పార్కును పరిశీలించారు. అక్కడ కొన్ని చేర్పులను, మార్పులను అధికారులకు వివరించారు. 18 వార్డులో డ్రెయిన్ పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. 33,34 వార్డుల్లో జరుగుతున్న డ్రెయిన్ పనులను పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు.

● కాంక్రీట్ మిషన్ పోయిందంటూ ఫిర్యాదు

భీమవరం క్రైం : తన దుకాణం ముందు కాంక్రీటు మిషన్‌ను పెట్టి ఉదయం వచ్చి చూసేసరికి కనిపించలేదని మామిడి నాగేశ్వరరావు అనే వ్యక్తి టుటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. డీఎన్ఆర్ కాంప్లెక్స్‌లో మిషన్‌లు, తాపీ పనికి సంబంధించిన వస్తువులను మామిడి నాగేశ్వరరావు అద్దెకు ఇస్తుంటాడు. అయితే ఈనెల 1వ తేదీన రాత్రి మిషన్‌ను బయట పెట్టి ఇంటికి వెళ్ళాడు. ఉదయం వచ్చేసరికి కనిపించలేదు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జె వీరవెంకటేశ్వరరావు తెలిపారు.



సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ వద్ద వెస్ట్‌బెర్రీ విద్యార్థుల బృందం

స్పేస్ సెంటర్‌ను సందర్శించిన వెస్ట్‌బెర్రీ విద్యార్థులు

భీమవరం ఎడ్యుకేషన్ : వెస్ట్‌బెర్రీ విద్యార్థులు ఈనెల 3న శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్‌ను సందర్శించారని స్కూల్ ప్రిన్సిపాల్ సునీత గుజ్జులా శనివారం తెలిపారు. ఈ యాత్రకు 8, 9, 10 తరగతుల విద్యార్థులు వెళ్ళి శాస్త్రవేత్తలు రూపొందించిన అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి వాటిపైన విజ్ఞానం పెంచేందుకు తీసుకువెళ్లామన్నారు. ఇటువంటి విజ్ఞాన యాత్రల వల్ల విద్యార్థుల మేధాశక్తి పెరిగి రానున్న కాలంలో వారిలో కొందరు శాస్త్రవేత్తలుగా మారే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	రైల్వే ఆంటీ
రామకృష్ణ (కొణితివాడ)	నక్షత్రం

భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి ఆలయం

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, తలనీలాలు, కల్యాణ కట్టల వద్ద భక్తులతో రద్దీగా మారాయి.. శ్రీవారిని శ్రీఘ్రంగా దర్శించుకునేవీలుగా అంతరాలయ దర్శనం నిలుపుదల చేసి లఘుదర్శనం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం కార్యనిర్వణాధికారి వేండ్ర త్రినాథరావు పర్యవేక్షించారు.


భక్తులతో నిండిపోయిన ఆలయం

నేరము-శిక్ష



అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి..

యు.లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ, గోపాలపురం

"పేకాట శిబిరాలను నిర్వహించినా, ప్రోత్సహించినా సెక్షన్ 3,4 ఏపీ గేమింగ్ యాక్ట్ కింద శిక్షార్హులవుతారు. బయట ప్రదేశాల్లో పేకాడితే 9(1) ఆఫ్ గేమింగ్ యాక్ట్ కింద రెండేళ్ల శిక్ష విధిస్తారు. చదువుకున్న వ్యక్తులు ఇలాంటి కేసుల్లో చిక్కుకుంటే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. అదే విధంగా ఒకే వ్యక్తి 2,3 సార్లు ఇలాంటి నేరాల్లో శిక్షలు పడితే రౌడిషీట్ ప్రారంభిస్తామన్నారు. కోడిపందాలు నిర్వహించినా, చూడటానికి వెళ్లినా, కత్తులు కట్టినా పై సెక్షన్లు వర్తిస్తాయి.. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.."

● గోపాలపురం

నత్తనడకన ఎర్రకాల్వ పనులు..


కుడి కాల్వలో ఇసుక మేటలు..

జూన్ నాటికి ఎర్రకాల్వ కుడి కాల్వ సబ్ కెనాల్ పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు ఇస్తామని ఇరిగేషన్ అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. నల్లజర్ల మండలంలో ఎర్రకాల్వ కుడి కాల్వ సబ్ కెనాల్ పనులు నిలిచిపోయాయి. ఒక వైపు పరిహారం పొందిన భూముల్లో రైతులు పంటలు వేసి ఆటంకం కలిగించగా మరో వైపు క్షేత్ర స్థాయిలో ఇరిగేషన్ అధికారులు జాడ కానరాక పనులు ఆగిపోయాయి. ఇరిగేషన్ అధికారులు వస్తేనే పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. పరిహారం పొందినప్పటికీ కొందరు రైతులు పనులకు అడ్డుతగులుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి..

ముందుకు సాగని కుడి కాల్వ ఆధునికీకరణ - రైతులకు అవస్థలు

అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని పదే పదే ఇరిగేషన్ అధికారులకు చెబుతున్న నెల రోజుల నుంచి సమస్య పరిష్కరించేందుకు ఇరిగేషన్ అధికారులు వచ్చిన దాఖలాలు లేవని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా చీపురుగూడెం, తిమ్మన్నపాలెం, అచ్చన్నపాలెంలో నలుగురు రైతుల వల్ల కాల్వ పనులు పెండింగ్‌లో పడ్డాయన్నారు. ఏడాది కాలంగా ఈ ఖరీఫ్‌కే సాగు నీరందించే ప్రణాళికతో పనులు ముమ్మరం చేశారు.. లక్ష్యం నెరవేరలేదు.. కనీసం రబీకైనా సాగు నీరు వస్తుందనే ఆశ రైతుల్లో లేదు.. కాల్వ తవ్వి ఇప్పటికి 12ఏళ్లు అయినా చుక్క నీరు రాలేదు.. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా రైతులు చెబుతున్నారు. కలెక్టర్ సైతం హెచ్చరిస్తున్న క్షేత్ర స్థాయిలో అధికారుల పనితీరులో మాత్రం మార్పురావడం లేదు..

తల్లిపాల విశిష్టతపై అవగాహన

నల్లజర్ల : తల్లిపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని ఎంపీపీ జమ్ముల సతీష్ అన్నారు. శనివారం జగన్నాథపురం, ఘంటావారిగూడెం గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం విధిగా తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన మొదటి గంట నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలన్నారు. తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైనం చంద్రశేఖర్, గుదే వెంకట సుబ్బారావు, కిశోర బాలికల పర్యవేక్షకులు ఎ.నయోమి రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, దేవి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సతీష్

అసభ్య కార్యక్రమాలకు అడ్డా..

అధ్వానంగా తాడిపూడి లిఫ్ట్ పరిసరాలు

దేవరపల్లి : తాడిపూడి లిఫ్ట్ మీద ఉన్న పంపు హౌస్ అసభ్య కార్యక్రమాలకు నెలవుగా మారింది. భూమికి సుమారు 90 అడుగుల కింద ఉన్న పంపు హౌస్ రాత్రి సమయాల్లో పేకాట, విందు, పొందు కార్యక్రమాలు యథేచ్ఛగా జరగడానికి వేదికగా మారింది. రైతుల సేవలో నిమగ్నమవ్వాల్సిన అధికారులు విటుల సేవలో తరిస్తున్నారు. వారితో పాటు వీరు కూడా మద్యం తాగుతూ కనిపిస్తున్నారు.పంపు హౌస్‌ను శుభ్రం చేయకపోవడంతో అక్కడి పరిస్థితి చూడటానికి అధ్వానంగా మారింది. ఇటీవల తాడిపూడి నీటిని విడుదల చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పరిస్థితిని చూసి బిత్తరపోయారు. ఎమ్మెల్యే వచ్చే సమయానికి ట్యాంకు నుంచి లిఫ్టు చేసేందుకు నీరు చుక్క కూడా లేదు సరికదా పరిసరాలు అధ్వానంగా ఉండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ఇక్కడి పరిస్థితి మారలేదు.. మరో వైపు పంటలకు నీరు తాడిపూడి నుంచి అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.


సంస్కృత ఉపాధ్యాయురాలు అపర్ణను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయురాలు బలుసు అపర్ణకు సన్మానం

ద్వారకా తిరుమల : 110 అష్టావధానాలు, మూడు శతావధానాలు రచించడం హర్షణీయమని జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. ద్వారకా తిరుమల వేంకటేశ్వర సంస్కృతం ఉన్నత పాఠశాలలో సంస్కృత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బలుసు అపర్ణ 110 అష్టావధానాలు, మూడు శతావధానాలు రచించడంతో శనివారం సన్మానించారు. శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీరమణి మాట్లాడుతూ 29ఏళ్ల వయస్సులో అష్టావధానాలు, శతావధానాలు రాయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ సెప్టెంబరు 8, 9, 10 తేదీల్లో కర్నూలలో 4వ శతావధానం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణునాథ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


గోపాలకృష్ణను సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు

సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణకు సన్మానం

నల్లజర్ల : తెలుగు రాష్ట్రం నుంచి సివిల్స్ 3వ ర్యాంక్ సాధించిన గోపాలకృష్ణ నేటి యువతకు ఆదర్శమని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. శనివారం దూబచర్లలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్ల పనుల శంకుస్థాపనకు వచ్చిన ఆయన సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ సన్మాన సభకు వచ్చారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు .కృషి పట్టుదల ఉండే ఏ రంగంలోనైనా నైపుణ్యం, అంతిమ విజయం మానదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, జడ్పీటీసీ కొఠారు అనంతలక్ష్మి, వైస్ ఎంపీపీ ఈడే శ్రీను, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూచిపూడి ఉదయ భాస్కర్ ఉన్నారు.


మొక్కల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దూబచర్లలో వనం - మనం

నల్లజర్ల : దూబచర్ల సంఘమిత్ర హైస్కూల్లో ఆటవీ శాఖ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం శనివారం జరిగింది. అనంతరం గ్రామంలో వివిధ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. విద్యార్థులచే మొక్కల ఉపయోగాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, బీట్ అధికారి కోటేశ్వరరావు, అంబటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	8.00	10.00
50 కేజీల బస్తా..		
	400	500

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	గౌతమనంద

అనంతపల్లి :

అన్నపూర్ణ	గౌతమనంద

గజ్జరం రోడ్డు గోతులమయం..

గోపాలపురం : జగన్నాథపురం నుంచి గుడ్డిగూడెం మీదుగా గజ్జరం వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.. మండలంలోని గిరిజనుల గ్రామాలను అనుసంధానం చేసే రహదారి సుమారు 3 దశాబ్దాల కిందట నిర్మించారు. ప్రస్తుతం ఆరోడ్డు గోతులతో అధ్వానంగా మారింది.. కొద్దిపాటి వర్షం పడితే ఆ నీరు గోతుల్లోకి చేరుతోంది. కొన్ని చోట్ల రాళ్లు పైకి లేచి ప్రమాదకరంగా తయారైంది. ఈ రోడ్డుపై ప్రయాణం నరక ప్రాయంగా మారిందని పలువురు వాహనదారులు వాపోతున్నారు.ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, టెండర్ దశలో ఉందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గతంలో ఆయా గ్రామాల ప్రజలకు తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోచనీయం. ఏడాదిగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే సమాధానం చెబుతూ వచ్చారే తప్ప రోడ్డు నిర్మాణ పనులు మాత్రం చేపట్టడంలేదని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు, వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు.


గొయ్యిలో నిలిచిపోయిన వర్షపు నీరు

సీఎం చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం

జంగారెడ్డిగూడెం టౌన్ : సీఎం చంద్రబాబునా యుడుపై వైసీపీ నేత జగన్ వ్యాఖ్యలు బాధాకరమని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కన్నే బాలకృష్ణ అన్నారు. శనివారం మాలమహానాడు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి పారేసిన తప్పు లేదనే మాటలు అతని రౌడీయిజం బయటపడిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు అయినప్పటికీ రౌడీలా ప్రవర్తించడా న్ని ఖండిస్తున్నాము న్నారు. జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

• పారిజాత గిరి శ్రీవారికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం టౌన్ : స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ ఈవో ఎంఎస్ఎస్ సంగమేశ్వర శర్మ మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు బాలభోగ నివేదన, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకుడు నల్లూరి రవికుమారాచార్యులు నిర్వహించారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారన్నారు. భక్తులకు పట్టణానికి చెందిన శ్రీసాయి, శ్రీరామ్, దాసు శ్రీనివాస్, లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిక్కిన సత్యనారాయణ, సభ్యులు పొన్నాడ సత్యనారాయణ, అన్నాప్రగడ వీరరాఘవరావు, ఇళ్ల రామ్మోహనరావు, బోడ వెంకటేశ్వరరావు, తోట రామకృష్ణ, గుళ్లపూడి శ్రీదేవి, అబివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


అలంకరణ వేంకటేశ్వర స్వామి


ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన దీక్షలు

17వ రోజుకు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

జంగారెడ్డిగూడెం టౌన్ : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తెలుగు రాష్ట్రాల్లో నిరసన దీక్షలు 17 వ రోజుకు చేరుకున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్రనేత విస్సంపల్లి సిద్ధుమాదిగ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేస్తున్నప్పటికీ కనీసం మీ సమస్య పరిష్కరిస్తామని రాజకీయ పార్టీగాని, ప్రభుత్వా ధికారులు గాని అనకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాదిగ జాతి పట్ల వివక్షగా మేము భావిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి పెద్దమాదిగ అవుతానని మాదిగల్ని మోసం చేసిన చంద్రబాబు పచ్చిమోసగాడన్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ కూడా పచ్చిమోసగాడని మాదిగ జాతి భావి స్తుందన్నారు. ఇకనైనా మాదిగల వర్గీకరణ పట్ల అన్ని రాజ కీయ పార్టీలు తమ వైఖరి మార్చుకోవాలని, న్యాయమైన మా పోరాటానికి మద్దతు తెలియజేయాలని కోరారు. దీక్షలకు దుర్గారావు, లావణ్య, ఆశీర్వాదం, సాలి రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజేంద్ర, ఎం.ఆట్లస్, కిషోర్, కేశవరావు తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో దిద్దే రాంబాబు, ఎం.వెంకటేశ్వరరావు, నంబూరి బ్రహ్మాజీ, లాగు అ ంకాలయ్య, ఉప్పాటి ప్రసాద్, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, జాలా శ్రీను, విస్సంపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


'పోలియో స్కూల్ ఫండ్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పోలియో నివారణకు రోటరీ కృషి

జంగారెడ్డి గూడెం : పోలియో నివారించేందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని ఆ దిశగా రోటరీ కృషి చేస్తుందని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కాసర లక్ష్మిసరోజారెడ్డి అన్నారు. శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డి గూడెం అధ్యక్ష, కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాజి ఉమా వెంకటేష్ ఆధ్వర్యంలో 'పోలియో స్కూల్ ఫండ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోటరీ వ్యక్తిత్వ వికాస విభాగ చైర్మన్ అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగేళ్లగా పోలియో నిర్మూలనలో ప్రతిభ విద్యార్థులు ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కేఎల్ఎన్ ధనకుమార్, ఎస్ఆర్ఎంటి రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు, ఇర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు, అనాథలకు పింఛన్లు అందిస్తున్న ఆల్‌మేవా సభ్యులు

70 మంది పేదలకు పింఛన్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం టౌన్ : ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్‌మేవా) ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేసినట్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి. ఉమర్ ఆలీ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలిపేట సాయిమాధవి టవర్స్ వద్ద 70 మంది పేదలు, వితంతువులు, వికలాంగులకు, అనాథలకు ఒక్కొక్కరికి రూ.200 చొప్పున మొత్తం రూ.16 వేలు అందజేశామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ఐదుగురికి రూ.300 చొప్పున రూ.1500, ఇతర గ్రామాల నుంచి వచ్చిన 10 మందికి ప్రయాణ ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.50 పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఉమర్ ఆలీ కృతజ్ఞతలు తెలిపారు.

నేరము శిక్ష



ఇసుక అక్రమంగా తరలిస్తే

కఠిన చర్యలు తప్పవు

పార్థసారథి, ఎస్ఐ, కుక్కునూరు

మండలంలో ఇసుకను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశాం. ప్రధానంగా శివారు ప్రాంతాలపై దృష్టి పెట్టాం. ఇప్పటికే మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు పెట్టాం. పట్టుబడిన వ్యక్తులపై 447, 379 సెక్షన్లతో పాటు, మైనింగ్ యాక్టులను కూడా నమోదు చేసి కోర్టుకు పంపించాం. ఇసుక తరలింపుపై ప్రజలు సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలి.

• కుక్కునూరు

ఏలూరు పార్లమెంట్ జైగౌడ యువత ఇన్‌చార్జిగా గిరిబాబు

జంగారెడ్డిగూడెం : ఏలూరు పార్లమెంట్ జైగౌడ యువత ఇన్‌చార్జిగా పడమటి గిరిబాబు, పట్టణ అధ్యక్షుడిగా బైగాని తేజ, మండల అధ్యక్షుడిగా శనగన మహేష్‌ను ఎన్ను కున్నామని సంఘ నాయకుడు వెంకటరమణ తెలిపారు. శని వారం పట్టణంలోని గౌడ శెట్టి బలిజ సంఘ కమ్యూనిటీ హాల్‌లో మండల యూత్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ, తల్లాడి సత్తిపండు మాట్లాడుతూ అప్‌ల్యాండ్ ఏరియాకు ఇన్‌చార్జిగా పడమటి గిరిబాబుకు ఇవ్వడం హర్షణీయమ న్నారు. ఈనెల 13 నుంచి 18 వరకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, గౌతు లచ్చన్న ఉత్సవ పోస్టర్, లోగోలను ఆవిష్కరించారు. పీపీఎన్ చంద్రరావు, నరసాపురం పార్లమెంట్ అధ్యక్షుడు పార్థసారథి, మిడతా వెంకటయ్య, మరీదు వెంకటరావు, పాల్గొన్నారు.

31లోపు బీజేపీ యువ మోర్చా

కమిటీలు ఏర్పాటు చేయాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : బీజేపీ యువ మోర్చా నూతన కమిటీలను ఈనెల 31 లోపు ఏర్పాటు చేయాలని యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోదేపల్లి నాగు అన్నారు. శనివారం చింతలపూడి నియోజకవర్గం ఇన్‌చార్జి జెట్టి రాంబాబు, మోటేపల్లి నాగు కమిటీల పరిశీలనకు వచ్చినట్టు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ ఈ నెలాఖరుకు పూర్తి స్థాయి కమిటీలను నియమించాలని పట్టణ బీజేపీ నాయకులకు తెలిపారు. అనంతరం యువ మోర్చా కార్యకర్తలతో సమావేశమై యువత వల్లే దేశం బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో మల్లాది శ్రీనివాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్తున్న నారాయణను సన్మానిస్తున్న టీచర్లు, తదితరులు

టీచర్ నారాయణకు సన్మానం

జంగారెడ్డిగూడెం టౌన్ : విద్యార్థుల ప్రగతి ఉపాధ్యా యుని ప్రథమ కర్తవ్యమని పేరంపేట ఎంపీటీసీ కేఎల్ఎన్ ధనకుమార్ అన్నారు. శనివారం ఉదయం తిరుమలాపురం ఎంపీపీ మోడల్ పాఠశాల హెచ్ఎం అడ్డాల నిర్మల అధ్యక్షతన ఉపాధ్యాయుడు మురారి నారాయణ బదిలీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ నారా యణ చూపిన ఆదర్శం శాశ్వతంగా మిగిలే ఉంటాయన్నారు. ఆ స్థానంలో పాఠశాలకు బదిలీపై వచ్చిన షేక్ మాస్తాన్ వ లీకి ఆహ్వానం పలికారు. నారాయణను ఉపాధ్యాయ వర్గం ఎస్. సుజాత, కె. శ్రీనివాసరావు, వి. దుర్గామాధవి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముప్వా అభిరామ్, దండోయిన సత్యనారాయణ, మాదాసు సూర్యచంద్రం, కొల్లా ఉమాచంద్రం, మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు..

2013 భూసేకరణ చట్టం ప్రకారం

పునరావాస ప్యాకేజీ అందించాలి

కుక్కునూరులో పోలవరం నిర్వాసితుల ప్రదర్శన
ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా


ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

కుక్కునూరు : పోలవరం నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాస ప్యాకేజీ అందించా లని కుక్కునూరులో నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. శని వారం పోలవరం డివిజన్ కమిటీ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాసితులను ఉద్దేశించి డివిజన్ కార్యాదర్శి ఎ.రవి మాట్లా డుతూ పునరావాస పరిహారం కుటుంబానికి రూ.20 లక్షలు చెల్లించాలని, అందించే పరిహారం చెక్కుల రూపంలో ఇవ్వాలని కోరారు. నిర్వాసిత కుటుంబాల జాబితాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన వారికి పరిహారం అందించాలని సూచించారు. గిరిజనులకు భూమికి భూమి ఇచ్చినచోటే పునరావాస కాలనీలు నిర్మించాలన్నారు. వివాదాల్లో ఉన్న భూములను సేకరించకూడదని, కౌలు ఇప్పించే బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లో భూములు సేకరించి గిరిజనులకు ఇవ్వకూడదని కోరారు. రెడ్డిగూడెం ఇసుక గనులను ఏజెన్సీ చట్టాలకు లోబడి ప్రభుత్వం నిర్ణయించాలని, ఇప్పటివరకు పోలవరం ముంపులో తీసుకున్న భూములను గిరిజనులకు, పేదలు సాగు చేసుకోనివ్వాలని డిమాండ్ చేశారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను పూర్తిగా ముంపు ప్రాంతాలుగా ప్రకటించి పరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో ఇచ్చారు. కార్యక్రమంలో కుక్కునూరు, వేలేరుపాడు సీపీఎం మండల కార్యదర్శులు వై.నాగేందర్‌రావు, మడివి దుర్గయ్య, నాయకులు మేడిపల్లి బాబు, పొట్ల లక్ష్మయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, డి.రమేష్, గుమ్మల నర్సయ్య, తాటిలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054